www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

శ్రీకాకుళం

16

గురువారం 31 ఆగస్టు 2017



నాచుచరామి

సీన్-1: కొంతమంది విద్యార్థులు పుస్తకాలు పట్టుకొని ఓ ఇంట్లోకి ప్రవేశించారు. ఒకరి వెంట ఒకరుగా క్యూ పాటిస్తున్నట్టు అవతలి వైపునకు చేరుకున్నారు. ఆ ఇంట్లోని వారు మర్యాదగా పక్కకు తప్పుకున్నారు.

సీన్-2: మరికొంతమంది విద్యార్థులు పుస్తకాల బరువును మోస్తూనే ఓ చిన్న ఇరుకు సందు నుంచి ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. వారి తీరు చూస్తే దొంగాట ఆడుతున్నట్టుగా అనిపిస్తోంది.

సీన్-3: కట్‌చేస్తే... రెండు వైపుల నుంచి వచ్చిన విద్యార్థులు మరోసారి క్యూ కట్టారు. ఒక్కొక్కరుగా పాఠశాల వరండా మెట్లు ఎక్కుతూ కనిపించారు.

(సంతకవిటి)

...ఇదంతా కొత్తవారికి కాస్త వింతగా ఉంటుంది. కానీ పిల్లలకు దారిచ్చిన ఇంటి వారికి... పరిసరాల్లోని వారికి పాత విషయమే. దీనికి కారణం పాఠశాల చుట్టూ మోకాలి లోతున నిలిచిన మురుగునీరు... అందులో దట్టంగా పేరుకుపోయిన నాచు. ఇదీ సంతకవిటి మండలం ఎం.ఆర్.అగ్రహారం యూపీ పాఠశాల విద్యార్థుల దుస్థితి.



ఎం.ఆర్.అగ్రహారం పాఠశాలను ఆనుకొని ఉన్న మురికికూపం



బురదలోనే.. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

- బడికి వెళ్లాలంటే.. బురదలో నడవాల్సిందే..
- అధ్వానంగా ఎంఆర్ అగ్రహారం యూపీ పాఠశాల రహదారి 8లో
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు తప్పని అవస్థలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

జలం.. పుష్కలం..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)

అల్పపీడనం కారణంగా మూడురోజులుగా కురిసిన వర్షాలతో జిల్లాలో జలాలు పుష్కలమయ్యాయి. అన్ని మండలాలు అధిక వర్షపాతంతో అలరారుతున్నాయి. గతనెల వరకు కేవలం 16 మండలాల్లో సాధారణ వర్షపాతం ఉండగా, తాజా వర్షాలతో అత్యధిక వర్షపాతం స్థాయికి ఏకంగా 27 మండలాలు చేరుకున్నాయి. దీంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కానీ.. జి.సిగడాం, పొందూరు, సంతబొమ్మాళిలో మాత్రం లోటువర్షపాతం ఉండటం కాస్త కలవరపరుస్తోంది. 14లో



జిల్లాలో స్వల్ప భూ ప్రకంపనలు 3లో

చల్లని కబురేదీ?

- కలగా మిగిలిన కోల్డ్‌స్టోరేజ్
- ప్రజాప్రతినిధులకు దళారీల తాయిలాలు
- మత్స్యకారుల సంపదపై వల



సముద్రంలో వేటాడిన మత్స్యసంపదను వెలికితీస్తున్న మత్స్యకారులు

(టెక్కలి)

సువిశాల (193 కిలోమీటర్లు) తీర ప్రాంతం.. 104 మత్స్యకార గ్రామాలు... 45వేల కుటుంబాలు.. సుమారు 2.30 లక్షల మంది మత్స్యకార జనాభా ఉన్నా.. జిల్లాలో తీరప్రాంతంలో ఒక్క కోల్డ్‌స్టోరేజ్ కూడా లేకపోవడం విశేషం. మత్స్యకారులకు కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని పాదయాత్ర సందర్భంగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, అప్పటి, ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు పోలాకి మండలం - మిగతా 14లో



సౌదీలో జిల్లావాసుల అవస్థలు

రాలేక.. పస్తులుండలేక!

- గల్ఫ్‌లో నరకయాతన
- ఉపాధి కోసం వెళ్లి ఉద్దానం వాసుల అవస్థలు

- మధ్య పేజీల్లో..

ఆదిలోనే 'గుడ్లు' తేలేస్తున్నారు

- నాణ్యమైన గుడ్లు సరఫరా చేయని కాంట్రాక్టర్ 7లో

నేనింతే..

- మూడు నెలలుగా గైర్హాజరవుతున్న ఉన్నతాధికారి
- సీఎల్ రాసినా సంతకాలు షరా మామూలే...
- చోద్యం చూస్తున్న పాలకవర్గం
- గాడి తప్పిన 'పలాస' మున్సిపల్ పాలన

(పలాస)

ఆమె ఓ ఉన్నతాధికారి. సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన ఆమె.. నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా.. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మూడు నెలలుగా విధులకు డుమ్మా కొడుతున్నా.. రికార్డుల్లో మాత్రం తన పేరున హాజరు నమోదవుతోంది. ఇదీ పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో అకౌంట్స్ అధికారి - మిగతా 14లో



ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో ప్రత్యేక విభాగం



బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్, సినిమాహాళ్లలో డిస్‌ప్లేలో నెంబర్

ఎరువులు, ధాన్యం కొనుగోలు అవకతవలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

- తూనికలు కొలతల శాఖ జిల్లా పరిశీలకుడు రాజేష్

(శ్రీకాకుళం క్రైం)

గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు చేపట్టి, రైతులు పంటలు విక్రయాలు, కొనుగోళ్లల్లో మోసపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి తూనికలు కొలతల్లో అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నట్టు రాష్ట్ర తూణికలు కొలతలశాఖ జిల్లా పరిశీలకుడు కె.రాజేష్ తెలిపారు. తమ శాఖకు ప్రజలు ఫిర్యాదు చేయాలంటే ప్రత్యేక సెల్ నెంబర్ త్వరలో ఏర్పాటు చేసి, ముఖ్య ప్రాంతాల్లో తెలిసేలా డిస్‌ప్లే చేస్తామన్నారు. నగరంలోని గుజరాతీ పేటలో గల తూనికలు కొలతలుశాఖ కార్యాలయంలో ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు....

ప్రశ్న: వినియోగదారుడు మీకు ఫిర్యాదు చేయలాంటే ఎలా?

అధికారి: త్వరలో వినియోగదారుడు ఫిర్యాదు చేయడానికి ఒక ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తున్నాను. ఆ నెంబర్ బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్, సినిమాహాల్‌లో ప్రజలకు కనపడేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తాం. ఎమ్మార్పీ కంటే ఎక్కువగా దుకాణదారుడు విక్రయిస్తే వెంటనే ఆ నెంబర్ ఫిర్యాదు చేయవచ్చు.

ప్రశ్న: ఎరువులు కొనుగోలు, ధాన్యం విక్రయాల్లో మోసాలను ఎలా అరికడతారు?

అధికారి: రైతుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు, ధాన్యం, ఇతర పంటలను అమ్మకాలు జరిపేటప్పుడు విస్తృతంగా దుకాణాలు, ఎంఎల్‌ఎస్ పాయింట్‌లు, గోదాములు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో ఉండే ఎలక్ట్రానిక్ కాటాలను పరిశీలిస్తున్నాం.

ప్రశ్న: గ్రామీణ ప్రాంతాల్లో మోసాలు ఎలా అరికడతారు?

అధికారి: గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే రైతులు ముఖ్యంగా కొనుగోలు చేసే ఎరువులు, పండించిన పంటలు విక్రయించేటప్పుడు కాటాల్లో మోసాలు జరుతాయి. వాటిని అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. అన్ని దుకాణాల్లోని కాటాలు, వేయింగ్ మిషన్లు తనిఖీ చేస్తున్నాం.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి? ఎన్ని తనిఖీ చేశారు? నమోదు చేసిన కేసులు ?

అధికారి: జిల్లా వ్యాప్తంగా మొత్తం 99 పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. కొలతలు, నాణ్యత విషయంలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. గత ఏడాది నిబంధనలు పాటించని 12 బంక్‌లపై కేసులు నమోదు చేశాం.

ప్రశ్న: ప్రతి రోజూ పెరిగే పెట్రోల్, డీజిల్ ధరలు మార్చే విధానం, పరివేక్షణ ఎలా జరుగుతోంది?

అధికారి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి రోజ పెట్రోల్, డీజిల్ ధరలు మారుతున్నాయి. వాటి ధరలు ఆయా ఫిలింగ్ స్టేషన్ మేనేజర్ లేదా నిర్వాహకుడికి సెల్, మెయిల్ ద్వారా సమాచారం వస్తుంది. అర్థరాత్రి 12 తర్వాత ఇవి మారుతాయి. సిబ్బంది కొరత, ఆ సమయంలో బంక్ మూసి ఉండడం తదితర కారణాల వల్ల ప్రెటింగ్ సంస్థలు ఉదయం 8 గంటలలోగా మార్చే విధంగా ఆదేశాలు ఉన్నాయి.

ప్రశ్న: కొన్ని బంకుల్లో ధరలు పెరిగినపుడు మారుస్తున్నారు. తగ్గినపుడు మాత్రం మార్చడం లేదన్న విమర్శ ఉంది?

అధికారి: పట్టణ ప్రాంతమైనా, గ్రామీణ ప్రాంతామైనా బంకుల్లో ఆ రోజు ధరలు నోటీసు బోర్డులో కచ్చితంగా రాసి ఉంచాలి. వినియోగదారుడిని అనుమానం వస్తే బంక్ వద్ద ఆయా కంపెనీలు సెల్స్ మేనేజర్ ఫోన్ నెంబర్‌కు చేస్తే వారు బంక్‌లో ఉన్న ధర వాస్తవమా కాదా చెబుతారు. ఏమైనా తేడా వచ్చినా, నోటీసు బోర్డులో ధర రాయక పోయినా మాకు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదు చేశారు?

అధికారి: 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 700 కేసులు నమోదు చేశాం. అపరాధ రుసుంగా ఐదు నెలలకు రూ.37 లక్షలు వసూలు చేశాం. గత ఆర్థిక సంవత్సరం (2016-17)లో అపరాధ రుసుం కింద రూ.98లక్షలు వసూలు చేశాం. ఈ ఏడాది కోటి 20లక్షల రుపాయలు దాటి చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం.



శ్రీకాకుళంలో ఉన్న తూనికలు, కొలతల జిల్లా అధికారి కార్యాలయం

ఏదీ.. ఆరోగ్య రక్ష?



● లక్ష్యం చేరుకోని ప్రభుత్వ పథకం

● పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కనిపించని ప్రచారం

● నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం

(సోంపేట)

ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంగా ఉండటమే లక్ష్యంగా ఆరోగ్యరక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ఈ పథకానికి జిల్లాలో స్పందన కరువైంది. ప్రజల్లో దీనిపై పూర్థిస్థాయిలో అవగాహన లేకపోవడం, అధికారుల ప్రచార లోపంతో ఆరోగ్యరక్షలో చేరే వారి సంఖ్య తక్కువగానే ఉంది. ఆరోగ్యరక్షలో చేర్పించే బాధ్యత ఎన్టీఆర్ వైద్యసేవ ఆరోగ్యమిత్రలకు అప్పగించినప్పటికీ ఆశించిన ఫలితం కనబడటం లేదు. వైద్య ఆరోగ్యశాఖాధికారులు స్పందించి ఆరోగ్యరక్షలో అర్హులు చేరే విధంగా కృషి చేయాల్సి ఉంది.

ఇవీ నిబంధనలు..

ఆరోగ్యరక్ష పథకంలో చేరాలంటే దారిద్ర్యరేఖకు ఎగువ ఉంటూ తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. దీంతోపాటు ప్రజాసాధికార సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లన్నీ నమోదై ఉండాలి. ఎన్టీఆర్ వైద్యసేవలో నమోదు కాబడి ఉండకూడదు. ఈ పథకంలో చేరేందుకు ప్రతి ఒక్కరూ ఏడాదికి రూ.1200 ప్రీమియం చెల్లిస్తే హెల్త్‌కార్డు అందజేస్తారు. ఒకవేళ తల్లి దండ్రులు హెల్త్‌కార్డు పొందాక పిల్లలు పుడితే వీరిపేరును ప్రజాసాధికార సర్వేలో నమోదు చేసిన తర్వాత నెలకు రూ.100చొప్పున ప్రీమియం చెల్లిస్తూ సభ్యులుగా చేరవచ్చు. తెల్లకార్డు దారులు కూడా పథకంలో సభ్యులుగా చేరవచ్చని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. తెలుపుకార్డు కలిగిన వారికి ఏడాదికి అందరికీ కలిపి రూ.2.5లక్షల విలువ చేసే వైద్యం చేయించుకోవచ్చు. అదే ఆరోగ్యరక్షలో వ్యక్తి రూ.1200 చెల్లిస్తే ఒక్కొక్కరికీ రెండు లక్షల రూపాయల విలువ చేసే వైద్యం చేయించుకోవచ్చు.

ప్రయోజనం ఇలా..

ఆరోగ్యరక్ష పథకంలో చేరిన వారికి ఎన్టీఆర్ వైద్యసేవలో అనుమతి పొందిన ఆసుపత్రులలో 1,044 వ్యాధులకు ఉచితంగా వైద్యం పొందవచ్చు. ఏడాదికి రూ.రెండు లక్షల వరకు వ్యక్తిగత ఆరోగ్య బీమావర్తిస్తుంది. వైద్యం పొందుతున్న సమయంలో వైద్యుడికి ఎటువంటి డబ్బులూ చెల్లించాల్సిన అవసరం ఉండదు. వ్యాధి నిర్థారణ పరీక్షలు, మందులు, భోజనం, డిశ్చార్జ్ అయ్యే సమయంలో 11 రోజులకు సరిపడా మందులు ఉచితంగా అందజేస్తారు. డిశ్చార్జి అయ్యాక కూడా 138 రకాల వ్యాధులకు ఏడాదిపాటు మందులను ఉచితంగా అందజేస్తారు. ఇతర బీమా పథకాల్లో బీపీ, మధుమేహం లాంటి దీర్ఘకాలిక వ్యాధులు కలిగినవారికి వయసు పైబడిన వారికి ప్రీమియం ఎక్కువ కానీ ఆరోగ్యరక్ష బీమాలో ఎటువంటి అధిక చెల్లింపులు ఉండవు 13 జిల్లాల్లో 410 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందవచ్చు. ఈ ఆసుపత్రుల్లో పొందిన వైద్య చికిత్సలకు సంబంధించి వైద్య బృందం ఆడిట్ చేస్తుంది. సరైన వైద్యం అందిందో లేదో నిర్థారించుకునేందుకు, ఒకవేళ సరైన వైద్యం అందనట్టు రుజువైతే ఆసుపత్రులపై చర్యలు ఉంటాయి. ఈ కారణంతో మంచి వైద్యం అందించేందుకు ఆయా ఆసుపత్రులు కృషి చేస్తాయి.

లక్ష్యం నెరవేరేనా..

ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన ఆరోగ్య రక్ష పథకానికి ప్రచారం పెద్దగా కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు కూడా ప్రచారం చేయటం లేదు. ఈ ప్రక్రియలో వైద్య ఆరోగ్యశాఖ పూర్తిగా విఫలమయ్యిందన్న విమర్శలు వినవస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటి వరకు కేవలం సుమారు 1200 మందిని మాత్రమే ఆరోగ్యరక్షలో సభ్యులుగా చేర్పించారు. ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం పూర్తిస్థాయిలో చేర్పిస్తారో లేదో వేచి చూడాల్సిందే..

ఇంటికి బిల్లు గండం..!

● పీఎంఏవై బిల్లులకు గ్రహణం ● నిరీక్షణలో 817 మంది లబ్ధిదారులు ● ముందుడుగు వేయని 1917 మంది



అర్థంతరంగా నిలిచిపోయిన గృహం

(సంతకవిటి)

గ్రామీణ నిరుపేదలకు నీడ కల్పిస్తాం, దండిగా ఇళ్ల మంజూరు చేస్తాం, పక్కా గూడు కోసం విరివిగా నిధులిస్తాం, మనోనిబ్బరంగా ఇళ్ల నిర్మించుకోండి అంటూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మూటల్లాగే కనిపిస్తున్నాయి. జిల్లాస్థాయిలో కలెక్టర్ గ్రీవెన్స్‌లకు వచ్చే దరఖాస్తులను వడపెట్టి లబ్ధిదారులను గుర్తించి నివేదికలు పంపించాలని ఆదేశాలు ఇచ్చారు. రాజకీయ దళారీలు, జన్మభూమి కమిటీల సభ్యుల బెడద లేకుండా కలెక్టర్‌కే మంజూరు అధికారం కట్టబెట్టారు. అయితే జిల్లాలో అప్పటి కలెక్టర్ లక్ష్మీనృసింహం కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం గృహలబ్ధిదారుల జాబితాలను తయారు చేసి ప్రభుత్వ అనుమతులకు పంపించారు. దీంతో జిల్లాలో 2734 మందికి ప్రధానమంత్రి గ్రామీణ గృహ కల్పన పథకం కింద మంజూరు చేశారు.

జిల్లాలో 2734 గృహాలకు గాను 521 మంది లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలు గృహనిర్మాణ శాఖాధికారులు అందజేశారు. బీబీఎల్ స్థాయిలో 193 మంది, బీఎల్ స్థాయిలో 491 మంది, ఎల్ఎల్ స్థాయిలో 36 మంది, ఆర్ఎల్ స్థాయిలో 82 మంది, ఆర్‌సీ స్థాయిలో 85 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాల ప్రక్రియను పూర్తిచేసి ఆయా దశలకు సంబంధించిన బిల్లుల కోసం నెలల కొద్ది నిరీక్షిస్తున్నారు. 773 మంది ఈ విధంగా ఇబ్బందులుపడుతుండడంతో మిగిలిన 1326 మంది గృహ నిర్మాణాలు ప్రారంభించేందుకే ముందుకు రావడం లేదు. ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.80 వేలు, గృహనిర్మాణ శాఖ ద్వారా రూ.1.20 లక్షలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఎప్పటికి బిల్లులు చేయకపోవడంతో లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ అధికారులు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అప్పులు చేసి వివిధ దశలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసిన లబ్ధిదారులకు వడ్డీలు కూడా తడిసి మోపెడు కావడంతో బిల్లులు వచ్చిన మరుక్షణమే వడ్డీలతో చెల్లించి మిగిలిన ఇంటి నిర్మాణాల ప్రక్రియను నిలిపివేయాల్సిన దుస్థితి నెలకొందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంటికి రూ.2లక్షలు..

ఒక్కొక్క ఇంటికి రూ.2 లక్షల చొప్పున మంజూరు చేస్తూ ఆదేశాలు కూడా జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో గృహనిర్మాణశాఖాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల వద్దకు వెళ్లి తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. దీంతో సంబరపడ్డ లబ్ధిదారులు అధికారులు సూచించిందే తడవుగా గృహాల నిర్మాణానికి సమాయత్తమయ్యారు. ఎంత త్వరగా గృహాలు నిర్మిస్తే అంతే వేగంగా బిల్లులు చెల్లిస్తామని చెప్పిన అధికారులు గృహాలు నిర్మించి నెలలు గడుస్తున్నా తమ బ్యాంకు ఖాతాలలో బిల్లులు పడకపోవడంతో పేద లబ్ధిదారులు దిక్కులు చూస్తున్న పరిస్థితి నెలకొంది. ముందస్తుగా బీఎల్, ఎల్ఎల్ స్థాయి వరకు ఇళ్ల నిర్మించిన లబ్ధిదారులను వడ్డీలకు ఇచ్చిన వారు వెంటపడి వేధిస్తుండడంతో తామెందుకు ఈ ఇళ్ల నిర్మించామాని లబోదిబోమంటున్నారు.







విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఘటన

ఆలస్యంగా వెలుగుచూసిన వైనం

పాతపట్నం: ఊరికి దూరంగా ఒంటరి ఇల్లు. భార్య బంధువుల ఇంటికి వెళ్లగా...భర్త విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. గమనించేవారే లేరు. ఈ నేపథ్యంలో ఆ ఇంటి నుంచి తీవ్ర దుర్గంధం రావడంతో అనుమానం వచ్చిన పశువులకాపరులు కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. వారు వచ్చి చూసే సరికి ఉబ్బి.. కుళ్లిన మృతదేహం వెలుగుచూసింది. ఈ విషాదకర ఘటన పాతపట్నంలోని ఆల్ ఆంధ్రా రోడ్డులో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.



మృతుని గృహం వద్దకు చేరిన కుటుంబీకులు

పాతపట్నం మహేంద్ర డిగ్రీ కాలేజీ సమీపంలోని ఇంట్లో పొట్నూరు రమేష్(43) భార్య లోకేశ్వరితో నివాసముంటున్నాడు. స్థానికంగా ఆటో తిప్పుతూ జీవనం సాగిస్తున్నాడు. కుమారుడు చందు పెద్దపాడు హాస్టల్‌లో ఎనిమిదో తరగతి, కుమార్తె త్రిష దుప్పలపాడులో ఏడో తరగతి చదువుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 12న లోకేశ్వరి కోటబొమ్మాళి మండలం రాలేశ్వరంలోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఊరికి దూరంగా ఉండడంతో సెల్‌ఫోన్ సిగ్నల్స్ అంతంతమాత్రమే. బుధవారం ఇంటి సమీపంలోకి వెళ్లిన పశువులకాపరులకు తీవ్ర దుర్గంధం వచ్చింది. ఇంటి బయట ఆటో ఉండడం.. ఇంటి నుంచి దుర్వాసన వస్తుండడంతో అనుమానం వచ్చి కుటుంబసభ్యులకు సమాచారమందించారు. పాతపట్నంలో నివాసముంటున్న రమేష్ సోదరుడు శంకరరావు వచ్చి చూసేసరికి కుళ్లిన మృతదేహం కనిపించింది. ఆయనిచ్చిన సమాచారం మేరకు భార్య లోకేశ్వరి, కుటుంబసభ్యులు ఇంటి వద్దకు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నాలుగు రోజుల కిందటే మృతిచెంది ఉంటాడని...సమీపంలోని ఇళ్లు లేకపోవడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చేతిలో విద్యుత్ వైర్లు ఉండడంతో విద్యుదాఘాతానికి మృతిచెంది ఉంటారని భావిస్తున్నారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు పాతపట్నం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. హెచ్‌సీ బి.రామకృష్ణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీధుల్లో 'వెలిగిన' పంచాయతీ నిధులు

- మూడేళ్లలో రూ.37లక్షల కాంతులు
- గాలిలో కలిసిన గ్యారెంటీ బల్బులు
- టెక్కలి మేజర్ పంచాయతీలో వీధిదీపాల హాంఫట్

(టెక్కలి)

కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు ఉన్నా వీధిదీపాలు లేవు. మరికొన్నిచోట్ల పంచాయతీ యంత్రాంగం లెక్కల్లో ఉన్న విద్యుత్ స్తంభాలు వాస్తవంగా కనిపించవు. అయినా గడిచిన మూడేళ్లుగా వీధిదీపాల కోసం సుమారు రూ.37 లక్షలు వెచ్చించారంటే వీధి దీపాల పేరిట ఏ స్థాయిలో నిధులు వెచ్చించారో అర్థమవుతుంది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మేజర్ పంచాయతీ టెక్కలిలో పలు వార్డుల్లో ఇటీవల పర్యటించినప్పుడు వీధిదీపాలు లేవని ప్రజలతో పాటు పలువురు వార్డు మెంబర్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాలు మేరకు జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు నేతృత్వంలో నాలుగురోజుల పాటు ప్రత్యేకంగా ఈవో పీఆర్డీలు, కార్యదర్శులు, సిబ్బంది విద్యుత్ స్తంభాలతో పాటు వీధిదీపాలను గుర్తించే పనిలో పడ్డారు. అప్పటికే పంచాయతీ యంత్రాంగం సుమారు 3,500 విద్యుత్ స్తంభాలు ఉన్నట్టు లెక్కలు చెప్పడంతో వాస్తవ తనిఖీలో అసలు విషయం బయటపడింది. సుమారు 1,700 విద్యుత్ స్తంభాలు తేడాను జిల్లా పంచాయతీ యంత్రాంగం గుర్తించింది. చివరకు గ్రామ పంచాయతీ యంత్రాంగానికి సమాచారహక్కు-చట్టం కింద పాతనౌపడాకు చెందిన ఎం.సురేష్ అనే వ్యక్తి పంచాయతీలో ఉన్న విద్యుత్ స్తంభాల సంఖ్య ఎంత, గత మూడేళ్లలో వీధిదీపాలకు ఖర్చుపెట్టిన నిధులు ఎంత వివరాలు కోరితే పంచాయతీ యంత్రాంగం సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి ఇచ్చిన నివేదికను చూస్తే విద్యుత్ దీపాలు కింద ఖర్చుచేసిన నిధులు వివరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాస్తవానికి గ్రామపంచాయతీ వీధిదీపాలకు సంబంధించి ఎల్‌ఈడీ, సోడియం, సీఎఫ్ఎల్, ట్యూబ్ లైట్లు వంటివి మాత్రమే వినియోగిస్తున్నారు. అయితే ఇందులో ఏ తరహా లైటు వినియోగిస్తున్నా ఏడాది వరకు గ్యారెంటీ పరిస్థితులు ఉన్నాయి. ఓవైపు గ్యారెంటీ పరిస్థితులు ఉన్నప్పటికీ మూడేళ్ల కాలంలో రూ.37లక్షలు



టెక్కలి గ్రామపంచాయతీ కార్యాలయం

వరకు వీధిదీపాల బల్బులు కింద వెచ్చించంటూ ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామపంచాయతీ సాధారణ నిధులు మొదలుకొని 13వ ఆర్థిక సంఘం నిధులు, ఎయిట్ ఫర్ కేప్ట్ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు అన్నీ కలిపి 2014-15, 2015-16, 2016-17 సంవత్సరాలకు సంబంధించి రూ.37లక్షలు పట్టణంలో గల 105 వీధుల్లో 1,881 విద్యుత్ స్తంభాలకు వీధిదీపాలు కింద వినియోగించినట్టు దరఖాస్తుదారుడికి వివరాలు అందజేయడంతో నిధులు ఏ తరహాలో వెచ్చించారో ఇట్టే తెలుస్తోంది. విద్యుత్ స్తంభాలు, వీధిదీపాలకు సంబంధించి 'ఆంధ్రజ్యోతి'లో జూలై 24న 'లేనివి ఉన్నట్టు.. అంతా కనికట్టు!' కథనం సైతం ప్రచురించింది. ఏడాది కాలం గడువు ఉండాల్సిన సీఎల్ఎఫ్, ఎల్‌ఈడీ బల్బులు కూడా మాటమాటికి విద్యుత్ స్తంభాలు ఎక్కుతున్నాయంటే వీధిదీపాల వినియోగంలో ఏ స్థాయిలో నిధులు దుర్వినియోగమై ఉంటుందో అధికార యంత్రాంగం దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం ఏమి జరుగుతుందో గమనించకపోవడం వల్ల ఇదంతా జరిగిందని బహిరంగంగా ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

స్వల్పంగా కంపించిన భూమి

పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస మండలం రెంటికోట, మందస మండలాల్లో బుధవారం సాయంత్రం 3.50నిమిషాలకు భూమి స్వల్పంగా కంపించింది. వరుసగా తీవ్ర వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు భూమి కంపించడంతో ఆందోళన చెందారు. ఒక్క సెకనుపాటు భూమి కంపించినట్టు తాము స్పష్టంగా గుర్తించామని స్థానిక ప్రజలు ఆంధ్రజ్యోతికి ఫోన్ ద్వారా తెలిపారు. ఏదో వస్తువు కిందపడిపోయినట్లుగా శబ్దం రావడంతో బయటకు వెళ్లి చూశామని, అయితే అది భూకంప శబ్దంగా గుర్తించామని ప్రజలు చెబుతున్నారు. అదే విధంగా మందసలో స్వల్పంగా భూమి కంపించినట్లు స్థానికులు తెలిపారు.



హరిపురంలో భూమి కంపించడంతో వీధుల్లోకి వచ్చిన ప్రజలు

సోంపేటలో..

మండల కేంద్రంతో పాటు బారువ, గొల్లగండి, ఇసుకలపాలెం తదితర మత్స్యకార గ్రామాల్లో బుధవారం సాయంత్రం భూమి స్వల్పంగా కంపించింది. సుమారు 30 సెకెన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు కంగారు పడ్డారు. ఏడాదిలో రెండుమూడు సార్లు భూకంపాలు రావడంతో మత్స్యకారులు భయాందోళన చెందుతున్నారు. ఆరు మాసాల క్రితం అర్ధరాత్రి 12గంటల సమయంలో భూకంపం సంభవించడంతో వస్తువులు నేలపడ్డాయి. దీంతో నిద్రల్లో ఉన్న వాళ్లు ఆ శబ్దానికి ఒక్కసారిగా లేచి భయంతో బయటకి పరుగులు తీశారు. ఎటువంటి ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

హరిపురంలో..

మందస, హరిపురం పరిసర గ్రామాల్లో బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒక్కసారిగా భూమి నాలుగు సెకెన్లు కాలం కంపించటంతో ప్రజలు బెంబేలెత్తారు. ఇళ్లు, దుకాణాల్లో కిటికీలు, బల్లలపై ఉన్న వస్తువులు, సామగ్రి ఒక్కసారిగా కిందపడ్డంతో భయాందోళనలకు గురయ్యారు. కాళ్లకింద భూమి కంపించినట్టు అనిపించి ఒక్కసారిగా పెద్ద శబ్దం రావటంతో ఉలిక్కిపడ్డ జనం వీధుల్లోకి పరుగులెత్తారు. పరిస్థితి తెలియక మరికొందరు పరిగెత్తే వారిని అనుసరించారు.





అదుపు తప్పిన బస్సు

హరిపురం: కొర్రాయిగేటు-హరిపురం రోడ్డులో మందస రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం ఓ ప్రైవేటు బస్సు గొర్రెల మందను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డుపక్కకు దూసుకుపోయింది. 55మంది ప్రయాణికులతో పలాస నుంచి బరంపురం వెళ్తున్న ఆ బస్సు మరికాస్త ముందుకు వెళ్లి ఉంటే రోడ్డు పక్కనే ఉన్న ఇళ్లపైకి దూసుకెళ్లి పెను ప్రమాదం జరిగేఉండేదని పలువురు చెబుతున్నారు.బస్సు రోడ్డుపక్కనే కూరుకుపోయి ముందుకు వెళ్లకపోవడంతో ప్రమాదం తప్పడం వల్ల ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



రోడ్డుపక్కనే ఒరిగిపోయిన బస్సు

టెట్ అర్హతపొందిన వారినే నియమించండి
మందస మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు

మందస:ప్రైవేటు పాఠశాలల్లో శిక్షణపొందిన ఉపాధ్యాయులను (టెట్) నియమించాలని మండల విద్యాశాఖాధికారి సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మండలరిసోర్స్ కేంద్రంలో బుధవారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అర్హత పొందిన (టెట్) ఉపాధ్యాయుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. కొత్తగా ఉపాధ్యాయులుగా చేరిన వారి వివరాలు ఎస్‌సీజీ ఆధార్‌తో అనుసంధానం చేయాలని చెప్పారు.పాఠశాల మధ్యలో మానివేసిన విద్యార్థుల వివరాలను ఎంఆర్‌సీకి తెలియజేయాలని తెలిపారు. వీరితో పాటు ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాంబాబు ఉన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించండి


రిలేనిరాహారదీక్ష చేస్తున్న వీఆర్‌ఏలు

మందస: వీఆర్‌ఏల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మందస తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వీఆర్‌ఏల నిరసన కొనసాగుతోంది. బుధవారం నిర్వహించిన రిలేదీక్షలో బి.బైరాగి, ఎం.చంద్రయ్య, జె.పున్నయ్యలు పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించే వరకూ దీక్షలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు అభినందన


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సిరిపురం(మందస): మండలంలోని చిననారాయణపురం, అల్లిమెరకల్లో వినాయక చవితి పురస్కరించుకొని నిర్వహించిన గ్రూపు టాలెంట్ టెస్టులో పొత్తంగిసిరిపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రథమ,నాలుగో స్థానాలు కైవసం చేసుకున్నారు. దీంతో ఆ విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు జె.సుందరరావు, సిబ్బంది అభినందించారు.

దేశబట్టి గండి పూడ్చివేత

వజ్రపుకొత్తూరు: గుల్లలపాడులో వర్షాలకు దేశబట్టిచెరువు గండి పడడంతో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. దీంతో తహసీల్దార్ రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు పరిశీలించి బుధవారం గండిని పూడ్చివేయించారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు బగాది రాజారావు, ఏఎస్‌వో కాంతారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

రట్టి(హరిపురం):మందస మండలంలోని రట్టి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు కారి ఈశ్వరరావు బుధవారం విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు లెనిన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ సూర్య, జుత్తు లోకనాథం, సింహాచలం, అందాల శ్రీనివాసరావు, నారాయణరావు, పులారి కూర్మారావు, కె.మోహనరావు, రాంజోగారావు పాల్గొన్నారు.


స్టీల్ ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఈశ్వరరావు

రోడ్డెక్కిన నీరు..ఆగిన రాకపోకలు

- పొంగిపొర్లుతున్న కాలువలు
- శిథిలావస్థలో కల్వర్టులు
- పలాస నియోజకవర్గంలో దుస్థితి


కుంటికోట రోడ్డుపై చేరిన వరద నీరు

హరిపురం:పలాస నియోజకవర్గం పరిధిలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులు జలమయంకావడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. వాగులు వంకలు, కాలువలకు ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో నీటి ప్రవాహం వల్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఉపాధిహామీ పథకం నిధులు రూ.కోట్లు వెచ్చిస్తున్నా నాణ్యతలోపం పుణ్యమాని చిన్న పాటి వర్షాలకే పాడవుతున్నాయని పలువురు వాపోతున్నారు.

ఇదీ రహదారుల దుస్థితి

●మందస మండలంలోని బుడార్సింగి పంచాయతీ పరిధిలోని జెన్నాపురం, సవరతులసిగాం రోడ్లు నీటితో కొట్టుకుపోయి కనీసం నడిచివెళ్లేందుకు వీలులేని దుస్థితి నెలకొంది.● కురడాలు, సవరకృష్ణాపురం రోడ్లు పూర్తిగా గోతులమయమై నీరుచేరడంతో అవస్థలు తప్పడంలేదని పలువురు వాపోతున్నారు. ● గుడ్డికోల గ్రామానికి కనీసం రహదారి సౌకర్యం లేకపోవడంతో బురదమయంగా మారిన పొలాలగట్ల మీదుగా వెళ్లాల్సివస్తోంది.●బుడార్సింగి గ్రామానికి వెళ్లే తారురోడ్డు కల్వర్టు శిథిలావస్థకు చేరడంతోకూలిపోతే కనీసం 35 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది.


దేవుపురం రోడ్డు పై దామోదరసాగర్ వరద ఉధృతి

ఉధృతంగా నీటి ప్రవాహం

● మందస మండలంలోని మహేంద్రతనయ నది పొంగిపొర్లుతుండడంతో చీపి, బెల్లుపటియా వద్ద, సునాముది ప్రవాహంతో జీఆర్‌పురం వద్ద నీటి ప్రవాహం ఉధృతిగా ఉంది. సంకుజోడి నీటిప్రవాహంతో కుంటికోట రోడ్డుపై నీరు పొంగిపొర్లుతోంది.● పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా, గరుడఖండి, చినంచల రహదారుల్లో గెడ్డలు ఉధృతిగాప్రవహిస్తున్నాయి.●వజ్రపుకొత్తూరు మండలంలోని బెండిగెడ్డ, నగరంపల్లి, గల్లీ వద్ద నీటి ప్రవాహం అధికంగాఉండడంతో వాహనాలరాకపోకలకు అవస్థలుతప్పడంలేదని పలువురు వాపోతున్నారు.

వంతెనలు నిర్మిస్తే...


రోడ్లనిర్మాణంలో వాగులు, నదులు, కాలువలు వద్ద పాత కల్వర్టుల స్థానంలో వంతెనలు నిర్మిస్తే ఎటువంటి వరదలు సమయంలో ఇబ్బందులు ఉండవు. పాతవాటిని వదిలేసి రోడ్డు వేస్తుండడంతో చిన్నపాటి వర్షానికే వరద ఉధృతితో ఆయా ప్రాంతాల్లో రోడ్లు నీటి మునిగి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

-దాసరి తాతారావు, గొల్లలపాలెం

నిర్వహణలోపం వల్ల...


కోట్లరూపాయల వ్యయంతో నిర్మించిన రహదారులకు నిర్వహణలోపం వల్ల ప్రారంభంలోనే పాడై కల్వర్టులు శిథిలమై రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. వర్షాలతో నీటి ప్రవాహం అధికమై ఆయాప్రాంతాల్లో భయాందోళనకరపరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రజలకు రహదారి కష్టాలు తీరడంలేదు.

-దాసరి షణ్ముఖరావు, పింపిడియా

చిన్నపాటి వర్షానికే..


చిన్న వర్షం కురిస్తే సునాముది, కళింగదల్, డబార్సింగి కాలువలు, మహేంద్రతనయ నది ప్రవాహం పెరిగి రోడ్లపైనే నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏడాదికి సగంరోజులు నీటి ప్రవాహాలతో గ్రామాలు విడవని దుస్థితి నెలకొంది.

-పి.కూర్మయ్య, సర్పంచ్, చీపి

ముంపు రైతులను ఆదుకుంటాం

అధికారులతో ఎమ్మెల్యే శివాజీ సమీక్ష

వజ్రపుకొత్తూరు: భారీ వర్షాలకు ముంపునకు గురై పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు, ఆర్‌ఎండ్‌బీ జేఈ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి ధనుంజయరావుతో సమీక్షించారు. పంట కుళ్లిపోయిన ఎంత మేర నష్టపోయిందో రికార్డు చేయాలని ఆదేశించారు. మిగిలిన వరిపైరుకు తెగుళ్లు ఆశించే అవకాశం ఉండడంతో ఉచితంగా మందులు పంపిణీకి కలెక్టర్‌తో మాట్లాడతానన్నారు. నగరంపల్లి, బెండి, సీతాపురం బొడ్డపాడు, వజ్రపుకొత్తూరు, చినవంక, కిడిసింగి పంచాయతీలో వరద ముంపునకు తీవ్రంగా నష్టపోవడంతో పరిహారంకోసం కలెక్టర్‌తో చర్చిస్తానన్నారు.

పంటపొలాల పరిశీలన

బెండి, నగరంపల్లిలో ముంపునకు గురైన పంటపొలాలను శివాజీ పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఏటా వర్షాల వల్ల పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.రోడ్లపై వర్షం ఉన్న నీరు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను శివాజీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ వసంతరావు, టీడీపీ మండలాధ్యక్షుడు గోవిందుపాపారావు, ఎంపీటీసీ సభ్యుడు ఇరోతుహేమంతరాజు, జిల్లా కార్యదర్శి రెయ్యి నాగార్జున, టీడీపీ నాయకులు మరడ ధుర్యోధనరెడ్డి, బగాది రాజారావు, కొర్రాయి గోపి, రెయ్యిపాడు సర్పంచ్ సైని భాస్కరరావు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న శివాజీ

పంట నష్టపరిహారం అందించండి

వజ్రపుకొత్తూరు:ముంపునకు గురైన పొలాల్లో పంటనష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సీదిరి అప్పలరాజు బుధవారం తహశీల్దార్ ఎస్.రమణయ్యకు బెండి, సీతాపురం, నగరంపల్లి రైతులతో కలిసి వినితిపత్రం అందజేశారు. ఆయన వెంట వైసీపీ మండలాధ్యక్షుడు మరడ భాస్కరరెడ్డి, నాయకులు దువ్వాడ మధుకేశ్వరరావు, నర్తు ప్రేమ్‌కుమార్, తమ్మినాన ఢిల్లీరావు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోండి

ఇటీవల కురిసిన వర్షాలకు పంటపొలాలు ముంపునకు గురై నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘ జిల్లా నాయకులు బమ్మిడి శ్రీరాములు, బమ్మిడి ఆనందరావు కోరారు. బుధవారం బెండి, నగరంపల్లి, సీతాపురంబొడ్డపాడు పంటపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయం అందించాలని డిమాండ్ చేశారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అప్పలరాజు

జంటపట్టణాల్లో సినిమాలు

హరిశంకర్--అర్జున్‌రెడ్డి
రవిశంకర్--ఫిదా
భాస్కరరామ-జయజానకి నాయక
శ్రీవెంకటేశ్వర-నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ-వివేకం
మందసలో...
మహేంద్ర-నేనే రాజు నేనే మంత్రి

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

హైస్కూల్‌రోడ్డు(పలాస): స్థానిక హైస్కూల్ రోడ్డులో కూరగాయల వ్యాపారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివుని రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు..ఈ సందర్భంగా లడ్డు వేలంపాట నిర్వహించారు. కాగా ఎంపీడీవో కార్యాలయం రోడ్డులో గరుడగణపతికి భక్తులు విశేష పూజలు జరిపారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వీఆర్‌ఏలు

రూ.18 వేల జీతం ఇవ్వండి

శాసనం(పలాస): వీఆర్‌ఏలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని ఆ సంఘ అధ్యక్షుడు జి.పాపారావు, కార్యదర్శి చంద్రమోహన్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం తమ సమస్యల పరిష్కారానికి వీఆర్‌ఏలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్‌ఏలను క్లాస్-4 ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్‌చేశారు. అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని, పనిఒత్తిడి తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సింహాచలం, లక్ష్మణరావు, తిరుపతిరావు, రమణమ్మ, ఎస్.చెల్లమ్మ, పాపమ్మ, రూపమ్మ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

సువర్ణాపురం(హరిపురం):మందసమండలంలోని సువర్ణాపురంలో కొంచాడ నరసింహమూర్తి మృతిచెందడంతో ఆయన కుమారుడు మురళి,కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గౌతు శివాజీ బుధవారం పరామర్శించారు.ఆయనతోపాటు గ్రామంలో ఇటీవల మృతిచెందిన పార్టీ కార్యకర్తలుతామాడ శాంతమ్మ, పుర్జానవల్లమ్మ కుటుంబాలను పరామర్శించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, సారదూర్వాసులు, భీమారావు, చిరంజీవులు, బమ్మిడి కర్రయ్య, మామిడి తాతారావు, జుత్తు అమ్మినాయుడు, బొడ్డు తిరుపతిరావు, కోనారి తులసీరావు, దామోదరం పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యం పెంచుకోండి

పలాస: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అర్హత ఉంటే సరిపోదని, వృత్తివిద్యా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని వ్యక్తిగత నైపుణ్యాల అభివృద్ధి సంస్థ రాష్ట్ర ప్రతినిధులు గోవిందరావు, శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం స్థానిక అక్షర డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులు ఆధ్వర్యంలో బుధవారం వ్యక్తిగత నైపుణ్యాలపై విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల చైర్మన్ కె.మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ ఎం.శిరీష, హెచ్‌ఆర్ తులసీరావు, అధ్యాపక సిబ్బంది నైపుణ్య ట్రైనర్ మహలక్ష్మి పాల్గొన్నారు.

ఉద్దానంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించండి

● కిడ్నీ బాధితుల సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో నేటి నుంచి చైతన్యయాత్ర

పలాస: కిడ్నీ రోగాలు రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రభుత్వం తక్షణమే స్పందించి హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని ఉద్దానం కిడ్నీ బాధితుల సంఘీభావ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం పలాసలో ఆ కమిటీ అధ్యక్షుడు అన్నెపు జ్ఞానానందం, ప్రధాన కార్యదర్శి వంకల మాధవరావు తదితరులు విలేఖరులతో మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యంపై ప్రజలను చైతన్యం కల్పించేందుకు కిడ్నీ బాధిత గ్రామా ల్లో పర్యటిస్తామని చెప్పారు. గురువారం పలాస మండలం గొల్లమాకన్నపల్లి నుంచి చైతన్యయాత్ర ప్రారంభిస్తున్నామని తెలిపారు.సోంపేటలో కిడ్నీ పరిశోధన కేంద్రం, బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుచేయాలని, సెప్టెంబర్ మూడో తేదీన సోంపేటలో కళాసి భవన్‌లో జరిగే సదస్సులో భవిష్యత్‌కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. 15 సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన ఈ కమిటీకి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పత్తిరి దానేసు, ఉపాధ్యక్షుడు కె.ధర్మారావు, జె.వీరాస్వామి, కె.పురుషోత్తం, ఎం.వినోద్, దాసరి శ్రీరాములు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉద్దానం కిడ్నీ బాధితుల సంఘీభావ కమిటీ నాయకులు

నిరుపయోగ భూముల్లో పండ్ల తోటలు

డీఆర్‌డీఏ పీడీ కిశోర్

సాయికాలనీ(పలాస): డివిజన్‌లో నిరుపయోగంగా ఉన్న భూముల్లో పండ్ల తోటలు వేసి ఆదాయం కల్పించే మార్గాలు పరిశీలిస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ జీసీ.కిశోర్ తెలిపారు. బుధవారం పలాస సాయికాలనీ శ్రీనిధి భవనంలో పలాస, వజ్రపుకొత్తూరు, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం మండలాల వెలుగు సిబ్బందితో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1500 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచుతున్నామని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి మహిళల ఆర్థిక పురోగాభివృద్ధికి దోహదపడే విధంగా ఆదాయం పెంపునకు 2.12 లక్షల గుంతలు తవ్వామని చెప్పారు. పశుగ్రాస పథకానికి 1650 ఎకరాలు గుర్తించామని తెలిపారు. అనంతరం మండలాల వారీగా సాధించిన ప్రగతిపై ఆరాతీశారు. సమావేశంలో డీపీఎంలు రవి, రమణ, సీతారామయ్య, చిరంజీవి, ఏపీవో జాంబవతి పాల్గొన్నారు.



సిబ్బందిని ప్రశ్నిస్తున్న పీడీ కిశోర్

చంద్రన్నబాటలతోనే గ్రామాభివృద్ధి

బేతాళపురం(హరిపురం): చంద్రన్న బాటలతో గ్రామాభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ జుత్తు ఊర్వశి తెలిపారు. మందస మండలంలోని కర్రివానిగుడ్డిలో బుధవారం రూ.ఆరులక్షలతో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఈశ్వరరావు, కోరిబెల్లి మోహనరావు, అప్పలస్వామి, వాసు పాల్గొన్నారు.



ఆమ్ ఆద్మీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీనామా

పలాస:ఆమ్‌ఆద్మీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.సంతోష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో అంతర్గత కలహాల వల్ల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

యుద్ధప్రాతిపదికన గండ్లకు మరమ్మతులు: ఏఈ

హరిపురం:మందస మండలంలో భారీ వర్షాలకు కాలువలు, పలు నీటివనరులకు పడిన గండ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించనున్నట్లు జలవనరుల శాఖ ఏఈ మనోజ్ తెలిపారు. బుధవారం మండలంలోని సునామది సిస్తం, మహేంద్రతనయ, దామోదరసాగర్, కళింగదళ్ తదితర ఆయకట్టు ప్రాంతాల్లో కాలువల గండ్ల పరిశీలించారు. సంకుజోడి, డబార్సింగి తదితర కాలువల్లో ఇప్పటికీ పంటపొలాలు నీటమునిగి ఉండడంతో మరోసారి పరిశీలించనున్నట్లు చెప్పారు. ఆయనతోపాటు ఇరిగేషన్ సిబ్బంది, నీటిసంఘం అధ్యక్షులు రట్టి లింగరాజు, శ్రీనివాసరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై అధికారుల అంచనా

సీతాపురం(పూండి): వజ్రపుకొత్తూరు మండలంలో సీతాపురం, పెద్దబొడ్డపాడు గ్రామాల్లో ఇటీవల కురిసినవర్షాలకు వరద ముంపు బారిన పంటల నష్టాన్ని అంచనా వేసేందుకు బుధవారం వీఆర్‌వోలు ఇందిర, లక్ష్మణరావు పరిశీలించారు. ముంపు వల్ల రైతులకు ఏ మేరకు నష్టం వాటిల్లిందో అడిగి తెలుసుకున్నారు. నష్టం వివరాలు కలెక్టర్‌కు అందజేయనున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో పెదబొడ్డపాడు సర్పంచ్ ఉప్పాడ ఆనంద్, మాజీ సర్పంచ్ తమ్మినేని డిల్లీరావు, ఎంపీటీసీమాజీ సభ్యుడు అప్పారావు, గోపాలరావు, రామయ్య, లచ్చయ్య, తులసీదాస్ పాల్గొన్నారు.



ముంపునకు గురైన పంటపొలాలు పరిశీలిస్తున్న అధికారులు



ఒడిశా

నేడు స్థానిక స్వపరిపాలన దినోత్సవం

పర్లాకిమిడి: పట్టణంలో స్థానిక స్వపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ జంక్షన్‌లో వాహనాలు నిలిపే ప్రాంగణాన్ని చైర్మన్ లలిత ప్రారంభించనున్నారు. దీంతో పాటు వివిధ కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు పురపాలక కార్యాలయంలో పతాకాన్ని ఎగరవేయనున్నారు.



చైనా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

పర్లాకిమిడిలో చైనా దిష్టిబొమ్మ దహనం

పర్లాకిమిడి:పర్లాకిమిడిలో బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వహింద్‌పరిషత్ కార్యకర్తలతో సహా పలు సంఘాలు, విద్యార్థులు చైనాకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కెట్ కూడలి వద్ద చైనా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా జగన్నాథాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో గోపాలరావు,శ్యామ్‌పాణిగ్రాహి మాట్లాడుతూ చైనా వస్తువులను నిషేధిస్తే ఆర్థికంగా దెబ్బతీయవచ్చని తెలిపారు.

3న ఒంకోపూజ

పర్లాకిమిడి:పర్లాకిమిడి రాజుల ముఖ్య దైవం లక్ష్మీదేవి విగ్రహాన్ని రాజకోట నుంచి బయటకు తీసుకొచ్చి రామస్వామి ఆలయంలో బుధవారం భక్తుల సందర్శనార్థం ఉంచారు.తిరిగి 15 రోజుల అనంతరం తిరిగి కోటలోకి తీసుకువెళ్తామని నిర్వాహకులు తెలిపారు. రాజవంశీయులకు ముఖ్యమైన ఒంకో పూజను సెప్టెంబరు మూడో తేదీన ఒంకో వీధిలో కళ్యాణిగజపతి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు.



సందర్శనార్థం ఉంచిన లక్ష్మీదేవి విగ్రహం



రాయగడ డీఆర్‌డీఏ సమావేశం మందిరంలో అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర గిరిజనశాఖ మంత్రి జుయల్ ఓరం

వరద బాధితులకు అండగా ఉంటాం

కేంద్రమంత్రి జూయల్‌ఓరం

రాయగడ:వరద బాధితులకు అండగా ఉండి వారిని అన్నివిధాల ఆదుకుంటామని కేంద్ర గిరిజన సంక్షేమశాఖమంత్రి జూయల్‌ఓరం స్పష్టంచేశారు. బుధవారం రాయగడలోని డీఆర్‌డీఏ సమావేశభవనంలో జిల్లా పాలనాధికారి పూనంగుహతాపస్‌కుమార్ అధ్యక్షతన అధికారులతో వరద బాధితుల గురించి సమీక్షించారు. వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు అన్ని విధాలా ఆదుకోవాలని, బీపీఎల్ పరిధిలో లేకున్నా ఆహారపదార్థాలు అందజేయాలని తెలిపారు.నదీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్నవారు వేరేచోటుకు వెళ్తామంటే వారికి సురక్షితప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

వరద బాధిత ప్రాంతాల్లో పర్యటన

రాయగడజిల్లాను గతనెలలో అతలాకుతలం చేసిన వరద బాధిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. కె.సింగుపురం సమితిలో 156 మంది వరదబాధితులకు ఒక్కొక్కరికి రూ.లక్షాతొమ్మిదివేలు చొప్పున అందజేశారు. పలువురు ఇళ్లకోసం విన్నవించడంతో అధికారులనుఆదేశించారు.అనంతరం జిల్లాలో ఆశ్రమపాఠశాలల్లో వసతులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అందుకు తగిన నిధులను మంజూరుచేస్తున్నా రాష్ట్రప్రభుత్వం, ఆయాశాఖల అధికారులు సమగ్రంగా ఖర్చుచేయకపోవడంతో వెనక్కి వెళ్లిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రాయగడ శాసన సభ్యులు లాల్‌బిహారి హమిరిక పాల్గొన్నారు.

దవిడిగాం రహదారి బురదమయం

పర్లాకిమిడి:కాశీనగర్ సమితి సీతాపూర్ పంచాయతీ దవిడిగాంలో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి బురదమయమైంది. చినుకుపడితే రహదారి అధ్వానంగా మారుతుండడంతో అవస్థలుపడుతుండడం వల్ల అధికారులకు ఫిర్యాదుచేసినా స్పందించడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కా రోడ్డు వేయాలని వారంతా కోరుతున్నారు.



బురదమయమైన దవిడిగాం రహదారి

అజ్జరాం ఆక్రమణదారులకు నోటీసులు

బందలు పరిశీలించిన అధికారులు

అజ్జరాం(ఎచ్చెర్ల): మండలంలోని అజ్జరాం రెవెన్యూ గ్రామం పరిధిలో బందలను ఆక్రమించి నీలగిరి, జీడితోటలు వేసిన రైతులకు నోటీసులు జారీ చేయనున్నారు. ఇటీవల గ్రీవెన్స్‌లో ఆక్రమణలు గురైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. ఆ రెవెన్యూ గ్రామం పరిధిలో నాలుగు బందల్లో సుమారు ఐదెకరాల వరకు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. 23 మంది ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ఆక్ర మణలు రెవెన్యూ అధికారులు తొలగించనున్నారు. రికార్డుల్లో బందలని ఉన్నా, వాస్తవానికి ఆ ప్రాంతంలో నీలగిరి, జీడి మొక్కలతో ఆ ప్రాంతమంతా కనిపిస్తోందని అధికారులు తెలిపారు. సాగునీటి చెరువుల్లో కొంతమేర ఆక్రమణ గురైనట్లు రెవెన్యూ సిబ్బంది గుర్తించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎస్.రవి, రెవెన్యూ పరిశీలకుడు కె.వైకుంఠరావు, వీఆర్వో అసిరినాయుడు, సర్పంచ్ బోర శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో

సజావుగా వైద్యసిబ్బంది నియామక కౌన్సెలింగ్

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి: కలెక్టరేట్‌లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలో పలు పీహెచ్‌సీలు, ఐటీడీఏ పరిధిలో వైద్యసిబ్బంది నియామకానికి కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం సజావుగా నిర్వహించారు.రావాడ, సైరిగాం, మండవకురిటి, బాతువ, బూరాడ పీహెచ్‌సీల్లో స్టాఫ్‌నర్సులు, ఐదుగురు ఫార్మాసిస్టులు, నలుగురు ల్యాబ్‌టెక్నీషియన్లు, ఇద్దరి వైద్యాధికారుల పోస్టులకు జేసీ-2 రజనీకాంతారావు పర్యవేక్షణలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సనపల తిరుపతిరావు కౌన్సెలింగ్ జరిపారు.అనంతరం నియామక ఉత్తర్వులను జేసీ-2 అభ్యర్థులకు అందజేశారు. అలాగే ఐటీడీఏ పరిధి 37 ఏఎన్ఎంలు, తొమ్మిది మంది ఫార్మాసిస్టులు, 16 స్టాఫ్‌నర్సులు, నలుగురు వైద్యాధికారి పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు

జాతీయరహదారి అభివృద్ధికి రూ.17కోట్లు

శ్రీకాకుళం సిటీ:జిల్లాలోని జాతీయరహదారి (ఎన్‌హెచ్-16) అభివృద్ధికి ప్రభుత్వం రూ.17కోట్లు కేటాయించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సుమిత్రా ద్వారా జీవో 317 విడుదలచేశారు. జిల్లాలోని పైడయ్యవలస వయా అదపాక (లావేరు మండలం) మీదుగా ఉన్న రహదారి అభివృద్ధికి ఈ నిధులు వెచ్చించనున్నారు.

వైటీసీలో గిరిజన యువతకు శిక్షణ

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం వైటీసీలో గిరిజనయువతకు ఉచితంగా ఐటీడీఏ, టాటా స్ట్రైవ్ సంయుక్తంగా శిక్షణ నిర్వహించనున్నాయని టాటా స్ట్రైవ్‌రీజినల్ మేనేజర్ పి.మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణలో చేరేందుకు అభ్యర్థులు శుక్రవారం శ్రీకాకుళం వైటీసీలోసర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో పాటు హాజరుకావాలని తెలిపారు.వివరాలకు 8500094807, 9848484822 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

● మూడు నెలల ఆటోమొబైల్ టెక్నీషియన్ కోర్సుకు, నాలుగు నెలల అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుకు పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు.● 45 రోజుల ఆటోసేల్స్ కోర్సులో శిక్షణకు అభ్యర్థులు డిగ్రీ పాస్/ఫెయిలైన వారు అర్హులు, శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనసౌకర్యం కల్పించనున్నారు. 18 నిండి 28 సంవత్సరాల్లోపు ఉండే వారు అర్హులు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

టెక్కలిటౌన్: పాతపట్నం మండలంలోని లాబర దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. పాతపట్నం నుంచి మొజ్జాడ మల్లేశ్వరరావు, అనుపోజు అయ్యబాబు ద్విచక్రవాహనంపై టెక్కలి వైపు వస్తుండగా, టెక్కలి నుంచి పాతపట్నం వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. దీంతో గాయపడిన మల్లేశ్వరరావు, అయ్యబాబులను 108 ద్వారా టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శంకర్‌ప్రసాద్ ప్రథమ చికిత్స నిర్వహించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఒకరి ఆత్మహత్యాయత్నం

సంతబొమ్మాళి మండలంలోని పాలతలగాం గ్రామానికి చెందిన కుంచి తవుడు బుధవారం చీమలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.అపస్మారక స్థితిలో ఉన్న తవుడును బంధువులు 108 వాహనం ద్వారా టెక్కలి ఏరియా ఆసుప త్రికి తరలించారు. వైద్యుడు శంకర్‌ప్రసాద్ ప్రథమ చికిత్స నిర్వహించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

● ఫీజులు చెల్లించడంలేదని.... రాజాంలో ఓ ప్రైవేటు కళాశాల నిర్వాకం

వరండాలోనే విద్యార్థులు

రాజాంరూరల్:రాజాంలోని ఓ ప్రైవేటు కళాశాల విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించడంలేదని తరగతులకు రానివ్వకుండా వరండాలోనే కూర్చొబెట్టిన దుస్థితి నెలకొంది. 15 రోజులుగా ఫీజులు చెల్లించాలని ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్నా చెల్లించలేదని యాజమాన్య వర్గాలు చెబుతున్నాయి. వీరిలో విద్యార్థినులు కూడా ఉండడంతో వారంతా అవస్థలకు గురయ్యారు. విలేఖరులు, ఎలక్ట్రానిక్‌మీడియా ప్రతినిధులు అక్కడికి వెళ్లేసరికి విద్యార్థులను తరగతుల్లోకి పంపించడం విశేషం.



కళాశాల వరండాలో కూర్చొన్న విద్యార్థులు

ఆదిలోనే.. గుడ్లు తేలేస్తున్నారు..

● నాణ్యమైన గుడ్లు సరఫరా చేయని కాంట్రాక్టర్
● కుళ్లినవి, పురుగులున్నవి అందిస్తున్న వైనం
● విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం ● పట్టించుకోని అధికారులు
● ఆదిలోనే ప్రభుత్వ లక్ష్యానికి గండి ● జిల్లా అంతటా ఇదే పరిస్థితి

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఆదిలోనే గండిపడిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్న భోజన పథకం కోసం గుడ్లు అందించే విష యంలో సంబంధిత కాంట్రాక్టర్ కనుగుడ్లు తేలేస్తున్నారు. కుళ్లినవి, పురుగులు ఉన్నవి పాఠశాలలకు సరఫరా చేసి చేతులు దులువు కొంటున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. జిల్లా అంతా ఇదే పరిస్థితి ఉన్నా ఎక్కడా పర్యవేక్షించిన పాపానపోలేదు.


రాజాంలోని అంతకాపల్లి పాఠశాలకు సరఫరా చేసిన కుళ్లిన గుడ్లు

(రాజాంరూరల్)

జిల్లాలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం స్వయంగా గుడ్లు సరఫరా చేసే కార్యక్రమాన్ని ఆగస్టు మొదటివారం నుంచి ప్రారంభించింది. నాణ్య మైన గుడ్లను పంపిణీ చేసే బాధ్యతను జిల్లాలోని మారుతీ ఆగ్రో ఏజెన్సీకి అప్ప గించింది. గుడ్లు పక్కదారి పట్టకుండా ఉండేం దుకు వాటిపై ప్రత్యేక ముద్ర సైతం వేయాలని ఆదేశించింది. దీనికోసం కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపం.. కాంట్రాక్టర్‌ల అవినీతి కారణంగా ప్రభుత్వ లక్ష్యం ఆదిలోనే నీరుగారు తోంది. గుడ్లు సరఫరా విషయంలో ఎక్కడా నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. కుళ్లిన గుడ్లు అందిస్తుండడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. కొన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్న గుడ్లలో నులి పురుగులు కూడా ఉంటున్నాయి. చేసేది లేక వీటినే విద్యార్థులకు వండి పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీ ప్రీస్కూళ్లకు కూడా ఇలాంటి గుడ్లనే అందిస్తున్నా కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. కొన్ని సందర్భాలలో అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్న గుడ్లు సరఫరా చేస్తున్నారు. కుళ్లిన గుడ్లు విషయాన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల, జిల్లా విద్యాశాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది.


పంపిణీ చేసిన గుడ్లలో తెల్లని పురుగులు ఉన్న దృశ్యం(ఇన్‌సెట్లో)

ఫిర్యాదులు అందాయి



కుళ్లిన గుడ్లు సరఫరా అవుతున్న విషయం వాస్తవమే. ఈ విషయంపై పలు పాఠశాలల నుంచి ఫిర్యాదులు కూడా వచ్చాయి. నాణ్యమైన గుడ్లు సరఫరా చేయాలని కాంట్రాక్టర్‌కు ఖచ్చితమైన ఆదేశాలు జారీచేశాం. మొదటి నెలలోనే ఈ పరిస్థితి ఏర్పడడం చాలా బాధాకరం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లాం.

- ఆబోతుల ప్రభాకరావు,
జిల్లా విద్యాశాఖ అధికారి , శ్రీకాకుళం

మద్యంతోనే మహిళలపై దాడులు

ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి

(శ్రీకాకుళం సిటీ)

మహిళలపై కొనసాగుతున్న దాడుల్లో మద్యం ప్రధాన భూమిక పోషిస్తుందని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి ఆరోపించారు. జిల్లా మహిళాసంఘం (ఐద్వా) మొదటికార్యదర్శిగా పనిచేసిన వి.లక్ష్మి వర్ధంతి సభను బుధవారం శ్రీకాకుళం ఎన్జీవోహోంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభావతి హాజరై మాట్లాడారు. మహిళలు వంటింటికి పరిమితం కావాలని డేరాబాబా వంటి దొంగబాబాలు చెప్పడం సరికాదని, కుటుంబంలో స్త్రీ బయట పనిచేయకుండా ఇళ్లగడిచే పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. సమాజంలో స్త్రీలపై


మాట్లాడుతున్న ప్రభావతి

అనేక దాడులు జరుగుతున్నాయని, వాటికి కారణం మద్యం ప్రభావమేనని, మద్యాన్ని తరిమికొట్టాలని మహిళలకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మహిళా వ్యతిరేక ప్రభుత్వాలుగా ఉన్నాయని, మహిళల సమస్య, నిత్యావసర ధరల సమస్య, అసంఘటిత కార్మికులకు కనీసవేతనాల లేమి, తీవ్రమైన పని, భద్రతలేని జీవితం వంటి అనేక సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశమంతా ఒకేపన్ను విధానంపేరిట జీఎస్టీని అమలుచేసి పేదలపై సైతం పన్నులభారం మోపుతున్నారన్నారు. రేషన్ డిపోలద్వారా సరఫరాచేస్తున్న పంచదార, కిరోసిన్ కోటా నిలుపుదల చేవారని, వంటగ్యాస్ ధర ఎప్పటికప్పుడు పెంపుదల చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లాఅధ్యక్షురాలు కె.నాగమణి, ఐద్వా జిల్లాకన్వీనర్ బి.లక్ష్మి, నాయకులు కె.పుణ్యవతి, జానకి, ఎం.లలిత, ఎం.భాగ్యలక్ష్మి, సూరీడు, భారతి, సీఐటీయూ నాయకులు ఎం.తిరుపతిరావు, టి.తిరుపతిరావు, మహిళలు పాల్గొన్నారు.

ప్రైవేట్ మోజులో పడొద్దు

● ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య
● డీఈవో ప్రభాకరరావు

సిరిపురం(సంతకవిటి): కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల మోజులో పడవద్దని జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు తెలిపారు. బుధవారం సిరిపురం ఉన్నత పాఠశాల స్థలదాత స్వర్గీయ కర్రి రామ్మూర్తినాయుడు విగ్రహావిష్కరణలో డీఈవో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. పాఠశాల నిర్మాణం కోసం 1961లో 3.51 ఎకరాల భూమిని ఉచితంగా అందించిన రామ్మూర్తినాయుడు చిరస్మరణీయుడని డీఈవో కొనియాడారు. ఆయన పేరిట కుటుంబ సభ్యులు స్మారక అవార్డులను విద్యార్థులకు ప్రకటించాలనుకుంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తెస్తానని ఆయన చెప్పారు. టీడీపీ సీనియర్ నేత కొల్ల అప్పలనాయుడు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంపై ఆధారపడకుండా గ్రామ ప్రజలు, పెద్దలు కమిటీగా ఏర్పడి అనేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. రక్షణ గోడతో పాటు, పదోతరగతి కేంద్రం మంజూరుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రామ్మూర్తి కుమారులు కామేశ్వరరావు, రామకృష్ణంనాయుడు, శ్రీరామ్మూర్తి, సర్పంచ్ మొయ్యి అరుణకుమారి, ఎంపీటీసీ సభ్యుడు మీసాల తిరుపతిరావు, పాండ్రంకి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఎం.కామినాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు డోల తిరుపతిరావు, వైసీపీ నేత సిరిపురపు జగన్మోహనరావు, సీఐ మీసాల అప్పలనాయుడు, హెచ్‌ఎం మన్మథరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రామ్మూర్తినాయుడు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో ప్రభాకరరావు

చంద్రన్న బీమా పేరుమార్పు

● ప్రధానమంత్రి చంద్రన్న బీమాగా ప్రభుత్వ ఉత్తర్వులు
● రూ.19.16కోట్లు చెల్లించాం ● జిల్లా మేనేజర్ సీతారామయ్య

పలాస: చంద్రన్న బీమాను ప్రధానమంత్రి చంద్రన్న బీమాగా మార్పు చేసినట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జి.సీతారామయ్య తెలిపారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో చంద్రన్న బీమా మిత్రలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పల్స్‌సర్వేలో నమోదు కానివారిని సైతం గుర్తించి చంద్రన్న బీమా వర్తింపజేస్తామన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికీ బీమా సదుపాయం కల్పిస్తామ న్నారు.


బీమామిత్రలకు సూచనలిస్తున్న చంద్రన్నబీమా జిల్లా మేనేజర్ సీతారామయ్య

12.59 లక్షల మందికి బీమా..

జిల్లాలో 12,59,532 మంది చంద్రన్నబీమా నమోదు చేయించుకున్నట్టు ప్రాజెక్టు మేనేజర్ సీతారామయ్య తెలిపారు. ఈ ఏడాది 4,169 క్లయిమ్‌లు వచ్చాయన్నారు. అందులో 3,709 సహజమరణాలు, 451 ప్రమాద మరణాలు, 15 అంగవైకల్యం ఉన్నాయని పేర్కొన్నారు. వీరిలో ఇన్సూరెన్స్ సహజ మరణాలకు 3,295మందికి రూ.9.88 కోట్లు, ప్రమాదాల్లో మరణించిన182మందికి రూ.9.10కోట్లు అంగవైకల్యం చెందిన ఐదుగురికి రూ.3,62,500 అందించామన్నారు. మొత్తం చంద్రన్న బీమా కింద రూ.19,16,62,500లు చెల్లించినట్టు ఆయన స్పష్టం చేశారు. కొత్తగా నమోదు చేయడంతో పాటు రెన్యూవల్ చేసిన వారికి బాండ్లు ఇచ్చిన తరువాతనే నగదు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

పర్యాటక దినోత్సవ పోటీల దరఖాస్తు గడువు పెంపు

ఎచ్చెర్ల: ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని సెప్టెంబరు 7న నిర్వహించనున్న పోటీలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంచినట్టు జిల్లా కోఆర్డినేటర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి.కామరాజు తెలిపారు. డిగ్రీ, పీజీ స్థాయి విద్యార్థులకు చిత్రలేఖనం , క్విజ్, వ్యాసరచన తదితర పోటీలను నిర్వహించనున్నట్టు చెప్పారు. దీనికి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ వచ్చే సెప్టెంబరు 4 వరకు గడువు పెంచినట్టు ఆయన తెలిపారు. 7న ప్రభుత్వ డిగ్రీ కళాశాల (శ్రీకాకుళం)లో ఈ పోటీలు నిర్వహిస్తామని, దరఖాస్తులను నేరుగా బీఆర్‌ఏయూకి అందించవచ్చని, లేదా వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయవచ్చన్నారు. విజేతలకు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా 27న అమరావతిలో సీఎం చంద్ర బాబు నాయుడు బహుమతులు అందజేస్తారని ఆయన తెలిపారు.

విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకు..

● స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ● 15 కళాశాలల ఎంపిక

రాజాంరూరల్: ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల్లోని కమ్యూనికేషన్ స్కిల్స్‌ను వెలికితీసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారు. దీనికోసం జిల్లాలో 15 కళాశాలలను ఎంపిక చేశారు. ఇందులో రాజాం పట్టణంలోని జీఎన్‌ఆర్ కళాశాల, జీసీఎస్‌ఆర్ కళాశాలు ఉన్నాయి. సుమారు రూ.8 లక్షలు విలువ చేసే 30 ల్యాప్‌టాప్‌లు, 50 ట్యాబ్‌లు, సోలార్ విద్యుత్, రెండు ఎల్‌సీడీ టీవీలు, ఒక ప్రొజెక్టర్‌ను ఒక్కొక్క కళాశాలకు మంజూరు చేశారు. మరో 13 కళాశాలలకు ఇవే సదుపాయాలను కల్పించనున్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ ఇస్తున్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతుంది. డిగ్రీ పూర్తిచేసిన తరువాత ఏమిచేయాలో తెలియని పరిస్థితిలో ఈశిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు చెబుతున్నారు. మంచి నైపుణ్యత ఉన్న శిక్షకులను నియమించాలని కోరుతున్నారు.



జలసిరి ప్రాజెక్టుకు రూ.116.51 కోట్ల రుణం

నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి ఎండీ వాసుదేవన్

(శ్రీకాకుళం సిటీ)

రాష్ట్రంలో ఎన్టీఆర్ జలసిరి ప్రాజెక్టుకు నాబార్డు రూ. 116.51 కోట్ల రుణాన్ని మంజూరుచేసిందని శ్రీకాకుళం నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి ఎండీ వాసుదేవన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాబార్డు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్ - 23) కింద జలసిరి రెండో దశకు ఈ నిధులు మంజూరుచేసిందని చెప్పారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలో 12 జిల్లాల్లో 18,117 బోరులు తవ్వకం చేపడతారని చెప్పారు. ఈ బోరుల నుంచి నీటిని పంప్‌చేయడానికి సౌరవిద్యుత్ పంప్‌సెట్లను అమర్చుతారన్నారు. తద్వారా నిరంతర సాగునీటి సరఫరా లభిస్తుందని ప్రస్తుతం ఉన్న పంటల విస్తీర్ణం 150 నుంచి 200 శాతంవరకు పెరిగే అవకాశం ఉంటుందని అంచనా వేయడం జరిగిందన్నారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయానికి దాదాపు 27వేల హెక్టార్లభూమి సాగులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో 2,663 బోరుబావులను సౌరవిద్యుత్ పంపులతో సహా ఏర్పాటు చేసేందుకుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం అంచనా వ్యయం రూ. 23.35 కోట్లు కాగా ఆర్ఐడీఎఫ్ కింద రూ.17.13 కోట్లు రుణంగా అందుతుందని వివరించారు.



బురదమయంగా ఎంఆర్ అగ్రహారం యూపీ పాఠశాల రహదారి

నమ్మండి ఇది పాఠశాల దారే!

- బడికి వెళ్లాలంటే.. బురదలో నడవాల్సిందే..
- అధ్వానంగా ఎంఆర్ అగ్రహారం యూపీ పాఠశాల రహదారి
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు తప్పని అవస్థలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎంఆర్అగ్రహారం(సంతకవిటి): లావేరు మండలం చినమురపాక ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న పరిస్థితి మరువకముందే ఇప్పుడు మరో సర్కారీ స్కూల్ దయనీయ స్థితి వెలుగులోకి వచ్చింది. సంతకవిటి మండలం ఎంఆర్ అగ్రహారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ మురికి కూపంలా మారినా.. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల్లో స్పందన లేదు. ఏటా వర్షాకాలంలో ఈ సమస్య ఉత్పన్నమవుతున్నా.. ఎవరూ చొరవ చూపకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



మురికి కూపంలో నుంచి నడిచి వెళ్తున్న విద్యార్థులు

గోళ్లవలస పంచాయతీ పరిధి.. ఎంఆర్ అగ్రహారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల రహదారి అధ్వానంగా మారింది. ఈ రోడ్డు బురదమయంగా మారడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పాడుతున్నారు. ప్రధాన రహదారి నుంచి పాఠశాలకు, దళిత వాడకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రోడ్డు మొత్తం మురికికూపంగా మారింది. వర్షపు నీటితో పాటు గ్రామస్థుల వాడుక నీరు కూడా ఈ రోడ్డుపైనే నిల్వ ఉండిపోతోంది. దీంతో గోళ్లవలస, ఎంఆర్ అగ్రహారం, ఎస్ఆర్ అగ్రహారం



గ్రామాల విద్యార్థులు రోజూ బురదలోనే నడిచి.. పాఠశాలకు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. మొత్తంగా పాఠశాల ఆవరణలో నెలకొన్న మురికి కూపంతో పరిసర ప్రాంతవాసులు, విద్యార్థులు నిత్యం రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి తగు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



పాఠశాలకు వెళ్లే రహదారి మార్గం సక్రమంగా లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. బురదలో నడిచే రోజూ పాఠశాలకు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలి.

- కె.రాజేశ్వరరావు, ఆరోతరగతి విద్యార్థి

ఏటా ఇదే పరిస్థితి



ఏటా వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లాలంటే భయమేస్తోంది. లింకు రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో స్కూల్‌కు వెళ్లి రాలేకపోతున్నాం. బురదలో నడుచుకుంటూ రోజు వెళ్తుండడంతో అనారోగ్యం పాలవుతున్నాం.

- వి.కిరణ్, ఐదోతరగతి విద్యార్థి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



పాఠశాలకు వచ్చే రహదారి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లాం. విద్యార్థులతోపాటు తాము కూడా నరకయాతన అనుభవిస్తున్నాం. తక్షణమే స్కూల్ రహదారిని బాగు చేయాల్సి ఉంది.

- హైమావతి, హెచ్ఎం, ఎంఆర్ అగ్రహారం

రాలేక.. పస్తులు ఉండలేక!

- గల్ఫ్‌లో నరకయాతన
- విదేశాల్లో ఉద్యోగాలంటూ కుచ్చుటోపీ
- ఉపాధి కోసం వెళ్లి ఉద్దానం వాసుల అవస్థలు
- చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులు
- ప్రభుత్వం చొరవతో స్వదేశానికి బాధితులు



ఆకలిబాధతో గల్ఫ్‌లో ఉద్దానం వాసులు (ఫైల్)

గల్ఫ్ పెట్రో కంపెనీలో ఏడేళ్లుగా పనిచేస్తున్నాను అయితే గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. ఇదే విషయమై కంపెనీ యాజమన్యాన్ని అడగడంతో బయటకు వెళ్లిపోండని ఆదేశించింది. దీంతో మేమంతా వీధిన పడ్డాం. వారం రోజులుగా తిండి లేక రోడ్డుపై తిరుగాడాం. మా బాధలు చూసి భారత దేశానికి చెందిన హోటల్ యజమాని 10రోజుల పాటు భోజన సౌకర్యం కల్పించారు. ఆయన ద్వారా ట్విట్టర్ సహాయంతో ఇండియన్ ఎంబీసీకి, కేంద్ర రాష్ట్ర మంత్రులకు ఫిర్యాదు చేశాం. దీంతో కంపెనీ యాజమాన్యం ఫ్లైట్ టికెట్‌కు సరిపడా డబ్బులు ఇచ్చి బలవంతంగా పంపించేసింది. ఇచ్ఛాపురం మండలానికి 15మంది గల్ఫ్‌లో పనిచేస్తున్నాం గల్ఫ్ పెట్రో కంపెనీలో మా కొఠారి గ్రామానికి చెందిన గోపాలు, తిరుపతి, ఢిల్లేరావుతో పాటు నేను కూడా పనిచేస్తున్నాం. మిగతా ముగ్గురికి ఫ్లైట్ టికెట్లు ఆలస్యం అవటం వల్ల నాతో పాటు రాలేకపోయారు. కొద్ది రోజుల్లో చేరుకుంటారు.

- సీరపు వాసుదేవ్, కొఠారి, ఇచ్ఛాపురం గల్ఫ్ ఒమన్ నుంచి వచ్చిన బాధితుడు

ఇచ్ఛాపురం/ ఇచ్ఛాపురం రూరల్: సిక్కోలు జిల్లా.. వలసల ప్రాంతంగా పేరొందిన విషయం తెలిసిందే. ఇక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండడంతో ఏటా ఎంతోమంది పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. అయితే ఇదే సమయంలో విదేశాల్లో ఉద్యోగం పేరుతో గ్రామీణులకు కుచ్చు టోపీ పెడుతున్నారు కొంతమంది కేటుగాళ్లు. ముఖ్యంగా ఉద్దానం వాసులు గల్ఫ్ లాంటి దేశాల్లో అష్టకష్టాలు పడుతున్నారు. ఉన్న ఊరును, కుటుంబాన్ని వదిలి దేశం కాని దేశంలో తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారు. స్వదేశానికి రాలేక నరకయాతన అనుభవిస్తున్నారు.

సౌదీలో మరో 24మంది

ఒమన్, కువైట్, మస్కట్ వంటి అరబ్ దేశాల్లో సుమారు 100మందికి పైగా ఉద్దానం వాసులు ఉన్నారు. అయితే ఇచ్ఛాపురం మండలంతో పాటు ఒడిశా గ్రామాలకు చెందిన 24మంది సౌదీలోని పలు చోట్ల పనిచేస్తున్నారు. వెల్డర్, తాపీ మేస్త్రీలు, ఫిట్టర్స్ , ఫైబర్‌కేటర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి తీసుకెళ్లి అక్కడ సిమెంట్ బస్తాలు మోయడం, కంపెనీలో ఫ్లోరింగ్ శుభ్రపరచడం, టాయిలెట్స్ కడిగించటం లాంటి పనులు చేయిస్తున్నారని భాదితలు తెలిపారు. తేలుకుంచి, డొంకూరు, దర్మపురం, ఈదుపురం, సన్యాసిపుట్టుగ తదితర గ్రామాల యువకులు ఈ విధంగా ఇబ్బందులుపడుతున్నారు.

అష్టకష్టాలు..

విదేశాల్లో ఉద్యోగం అనే మోజులో పడి ఇచ్ఛాపురం మండలంతో పాటు పక్కన ఉన్న ఒడిశా ప్రాంతాలకు చెందిన వందలాది యువకులు మోసపోతున్నారు. ఇచ్ఛాపురం మండలం విషయానికొస్తే.. ఇన్నేసుపేట, కొఠారి, కమలాయిపుట్టుగ, లొద్దపుట్టి గ్రామాలకు చెందిన వారు రూ.60 వేల చొప్పున డబ్బులు చెల్లించి గల్ఫ్‌లోని ఒమన్‌లో గల ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ ఎల్ఎల్‌సీయ కంపెనీకి వెళ్లారు. వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తుండడంతో వచ్చిన జీతం ఇంటికి పంపుతూ నాలుగు రాళ్లు వెనకేసుకున్నారు. అయితే కొద్ది నెలలుగా వారందరికీ జీతాలు ఇవ్వకపోగా.. తిండి కూడా సక్రమంగా పెట్టకపోవడంతో వారికి అసలు కష్టాలు మొదలయ్యాయి. సొంత ఊళ్లకు వెళదామనుకున్నా.. అక్కడ నుంచి కదలలేని పరిస్థితి. దీంతో గత 6నెలలుగా ఆరు బయటనే జీవనం కొనసాగించారు. ఎండకు ఎండి.. చలికి వణుకుతూ.. అవస్థలు పడ్డారు. చాలీచాలని ఆహారంతో పస్తులతో కాలం గడిపారు. అయితే చివరకు భారత అధికారుల చొరవతో ఇటీవల 18 మంది స్వగ్రామానికి వచ్చారు.

ఏటా వంద మందికి పైగా గల్ఫ్‌కు..

ఏటా వివిధ గ్రామాల నుంచి నెలకు 100మందికి పైగా గల్ఫ్ దేశాలకు తరలివెళ్తున్నారు. అయితే వారంతా గల్ఫ్‌లో సిమెంట్ పనులు, ఆర్క్ గ్యాస్ వెల్డింగ్, భవన నిర్మాణ రంగంలో ఎక్కువగా పనిచేస్తున్నారు. వీరికి నెలకు రూ.20నుంచి రూ.30వేల వరకు వేతనం ఇస్తుంటారు. రెండేళ్లకొకసారి స్వదేశానికి వచ్చి కొంత కాలం ఉండి తిరిగి వెళ్తుంటారు. ఈ క్రమంలో సంబంధిత కంపెనీలు ఒత్తిళ్లు, చీవాట్లు సహజమని బాధితులు చెబుతున్నారు. ఒత్తిళ్ల అధికం కావడం వల్లే పలువురు ఆత్మహత్యలకు కూడా పాల్పడుంటారని యువకులు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

ఇక్కడ అప్పులు.... అక్కడ తిప్పలు.....

చదివిన చదువులు ఎందుకు పనికిరాకపోవడంతో ఈ ప్రాంతవాసులు అప్పులు చేసి మరి గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారు. కేవలం ట్రావలింగ్ వీసాలు తీసుకొని నెలలు, సంవత్సరాల తరబడి పనులు చేస్తూ తిప్పలు పడుతున్నారు. ప్రభుత్వం పరంగా ఎటువంటి సహకారం లేకపోవడంతో కంపెనీలు, బ్రోకర్లు ఇచ్చే ప్రతిఫలాల పైనే ఆధారపడాల్సిన దుస్థితి. ఈ ప్రాంతంలో చాలా మంది గల్ఫ్ బ్రోకర్ల మాయలో పడి పొలాలు, బంగారాలు అమ్ముకున్న సందర్భాలు కూడా లేకపోలేదు. ఇలాంటి భాదితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. గల్ఫ్‌లో వేతనాలు రూ.20వేల నుంచి ప్రారంభమవుతాయి ఆపైనా ఎంతైనా సంపాదించుకోవచ్చు. అయితే అక్కడ భద్రత మాత్రం గాలిలో దీపమే. ఈ వ్యవహారంపై ప్రభుత్వమే నేరుగా స్పందించి గల్ఫ్ బాధితులను కాపాడాల్సి ఉందని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

కష్టాలు తప్పలేదు



నా భర్తకు విదేశాల్లో పదేళ్ల పనిచేసిన అనుభవం ఉంది. ఎప్పుడూ ఇలాంటి సమస్య ఎదురు కాలేదు. అధిక జీతం ఇస్తామని చెప్పి.. దాదాపు రూ.90వేల వరకు కట్టించుకున్నారు. అయినా గల్ఫ్‌లో కష్టాలు తప్పలేదు.

- బచ్చు పార్వతి,(బాధితుని నరేంద్ర భార్య) కమలాయిపుట్టుగ

కుమిలి కుమిలి ఏడ్చేదాన్ని..



గత నాలుగు నెలలుగా గల్ఫ్‌లో మా కుమారుడి పడుతున్న బాధలు ఫోన్లో విని కుమిలి కుమిలి ఏడ్చేదాన్ని. మళ్లీ నా కొడుకును చూస్తాననే ఆశ లేకపోయింది. రూ.లక్షలు పోయినా నా కుమారుడు తిరిగి ఇంటికి చేరుకోవడం సంతోషంగా ఉంది.

- బచ్చు వరహాలమ్మ(బాధితుని తల్లి)



గల్ఫ్ బాధితులు

జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లి పడరాని పాట్లు పడ్డాం. చేతులో చిల్లి గవ్వలేక నెలల తరబడి పస్తులతో గడిపాం. అక్కడ పోలీసులుకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఏమి చేయాలో తోచక రోడ్లపై తిరుగుతూ చెట్ల కింద సేద తీరేవారం. చివరికి ఆ దేశంలో బారతదేశానికి చెందిన ఒక హోటల్ యజమాని ఇచ్చిన సలహాతో భారత ప్రభుత్వ అధికారులతో సంప్రదించాం. అధికారులు చొరవ చూపడంలో ఆలస్యం అయినా.. స్వదేశానికి రాగలిగాం. ఏజెంట్ల చెప్పిన మాయ మాటలు విని విదేశాలకు వెళ్లి మోసపోయాం. ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళ్తున్న వారు అక్కడ కంపెనీ ల కోసం పూర్తిగా తెలుసుకోవడం ఉత్తమం. అంతేగాకుంగా అనుభవ ధ్రువపత్రాలు, పాస్‌పోర్ట్ కంపెనీ మంజూరు చేసిన వీసా మొత్తం ఒక సెట్‌గా తయారు చేసి సంబంధిత జిల్లా అధికారులుకు అందజేస్తే.. కొంత వరకు ప్రయోజనం కలుగుతుంది.

- గురునాథ్, నరేంద్ర, (గల్ఫ్ బాధితులు) కమలాయిపుట్టుగ, ఇచ్ఛాపురం మండలం



వరదనీరు తగ్గుముఖం

- తేరుకుంటున్న పంటపొలాలు
- కుదుటపడుతున్న అన్నదాత

(శ్రీకాకుళం సిటీ/ పాలకొండ టౌన్/ సీతంపేట) తుఫాను ప్రభావంతో నాలుగురోజులుగా కురిసిన ఎడతెరిపిలేని వర్షాలు బుధవారం నాటికి తగ్గుముఖం పట్టాయి. దీంతో వరదనీటితో జలమయమైన పంటపొలాలు తేరుకున్నాయి. జిల్లావ్యాప్తంగా దాదాపు 25 వేల హెక్టార్లలో వరిపంట నీటమునిగింది. దీంతో రైతులతోపాటు వ్యవసాయయంత్రాంగంలో ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితుల్లో తుఫాను ప్రభావం తగ్గి వర్షాలు కురవకపోవడంతో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక వాగులు, వంకలు, గెడ్డలు, సాగునీటి కాలువలు, చెరువులు నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో రైతులకు సాగునీటి సమస్య దాదాపుగా పరిష్కారమైంది. ఖరీఫ్ సేద్యం ఊపందుకోనుంది. పంటనష్టం వాటిల్లే అవకాశాలు దాదాపుగా లేనట్టేనని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

పాలకొండ డివిజన్‌లోని పాలకొండ, వీరఘట్టం, రేగిడి, సీతంపేట, కొత్తూరు, భామిని తదితర మండలాల్లో సుమారు ఐదువేల ఎకరాలకు పంటనష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు తెలుస్తుంది. పంట ప్రారంభదశలోనే పాడవడంతో 50 శాతం రాయితీతో విత్తనాలు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తుంది. తంపర భూముల్లో ఉన్న పంటలకు కూడా అధిక శాతం నష్టం వాటిల్లింది. ఈ ప్రభావం పాలకొండ మండలంలో గొట్టమంగళాపురం, చిన్నమంగళాపురం, తుమరాడ, పాలకొండ, గోపాలపురం, వీపీరాజుపేట గ్రామాలపై పడింది.







వరదనీరు పోతున్న దృశ్యం, కొత్తకోటలో వరిపొలాల్లో ఇసుకమేటలు

వరిపొలాల్లో ఇసుక మేటలు

సీతంపేట మండలంలో సుమారు 50 ఎకరాల్లో ఇసుకమేటలు వేశాయి. టిటుకుపాయి పంచాయతీలో మానాపురం, కొత్తకోట గిరిజన గ్రామాల్లో కొండవాగు లు పొంగిపొర్లడంతో వరినాట్లపై తీవ్ర ప్రభావం పడింది. కిల్లాడ కొండల దిగువన ఉన్న సుమారు ఐదు ఎకరాల మేర వరిపొలాల్లో ఇసుక మేటలు వేశాయి. పొల్ల, శంబాం పంచాయతీ ల్లో పలు గిరిజన గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ

ఆర్ట్స్ కోర్సులకు ఒంటిపూట క్లాసులు

- అంబేద్కర్ యూనివర్సిటీలో రేపటి నుంచి అమలు

ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి ఒంటి పూట తరగతులు నిర్వహించనున్నారు. ల్యాబ్ వర్క్‌లేని ఆర్ట్స్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు మాత్రమే సింగిల్ సెక్షన్‌లు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఎంఏ, ఎంకాం, ఎంబీఏ, ఎల్ఎల్‌బీ చదువుతున్న వారు ఇటీవల ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావును కలిశారు. రెండో పూట పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు వీలుగా ఒంటి పూట తరగతులు నిర్వహించాలని కోరారు. దీనిపై ఇన్‌చార్జి వీసీ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు జరుగుతున్నాయి. ఒంటిపూట తరగతుల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.20 గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నారు. అయితే ఈ కోర్సులు బోధించే సిబ్బంది మాత్రం మధ్యాహ్నం 1.30 గంటల వరకు క్యాంపస్‌లో ఉండాలి. ఫిజికల్ డైరెక్టర్ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్యాంపస్‌లో విధులు నిర్వహించాలి. మారిన టైంటేబుల్ ప్రకారం ఎంఏ, ఎంకాం, ఎంబీఏ, ఎల్ఎల్‌బీ, ఎంఎస్సీ గణితం చదువుతున్న విద్యార్థులు, ఆయా కోర్సులు బోధిస్తున్న సిబ్బంది ఉదయం 8 గంటలకే క్యాంపస్‌కు రావల్సి ఉంటుంది.

ఒకటో తేదీ నుంచే...



అంబేద్కర్ వర్సిటీలో ఆర్ట్స్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి మారిన టైంటేబుల్ అమల్లోకి వస్తుంది. సైన్స్ కోర్సులు అభ్యసిస్తున్న వారికి మాత్రం ఇప్పుడున్న పద్ధతిలోనే (ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు) తరగతులు నిర్వహిస్తారు.

- ప్రొఫెసర్ పి.చిరంజీవులు, ప్రిన్సిపాల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ

వర్సిటీలో ఇంక్యుబేషన్ సెంటర్!



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో రూ.10 కోట్లతో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటుకు నీతి అయోగ్ సంస్థకు ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో అందుబాటులో వనరులు, ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చన్న అంశాలతో ప్రాజెక్ట్‌ను రూపొందించి ప్రతిపాదించారు. అయితే వాహనం, స్థలం, భవనం తదితర వాటిని సంబంధిత విద్యా సంస్థ సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఇంక్యుబేషన్ సెంటర్‌ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అందించే రూ. 10 కోట్లతో కంప్యూటర్స్, ప్రింటర్స్, యూపీఎస్, ఫర్నీచర్ తదితర వాటిని సమకూర్చుకోవాలి. కేంద్రం నిర్వహణకు సీఈవో, మేనేజర్, సహాయక సిబ్బంది పోస్టులను నియమించి, వీరికి జీతాలను ఈ మొత్తం నుంచే చెల్లించాలి. 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంక్యు బేషన్ సెంటర్లను ఏర్పా టు చేయాలి. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఆలోచ నలను ఆచరణలో పెట్టేందుకు దీనిని ఉపయోగిస్తారు. మిషనరీ, ముడిసరుకును ఇంక్యుబేషన్‌లో సమకూర్చి ఆలోచనలను అమల్లో పెడతారు.

నూతన ఆలోచనల ఆవిష్కరణ దిశగా..

నూతన ఆలోచనలకు పదునుపెడితే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ మేరకు విద్యా సంస్థల్లో అటల్ ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటుచేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే యూనివర్సిటీలో ఇన్నోవేషన్స్ సెంటర్‌లు నడుస్తున్నాయి. ఇన్నోవేషన్స్‌ను ఆచరణలో పెట్టేది ఇంక్యుబేషన్ సెంటర్‌లు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నీతి అయోగ్ ఆర్గనైజేషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటుచేసేందుకు ప్రాజెక్ట్‌ను రూపొందించి పంపించారు. ఈ సెంటర్ల ద్వారా ఆలోచనలను ఆచరణలో పెట్టి ఆ ఫలితాలను సమాజ శ్రేయస్సుకు వినియోగించనున్నారు.

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?

1. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. **చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. **పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. **ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?**
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. **ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?**
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. **భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. **ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?**
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. **తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?**
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. **అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?**
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. **రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?**
ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా



11. **జాతీయ క్రీడా దినోత్సవం?**
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. **ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?**
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. **101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?**
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. **ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?**
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. **ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. **దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?**
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. **ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?**
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. **‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?**
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. **ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?**
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. **దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?**
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. **రైల్వే బోర్డు నూతన చైర్మన్?**
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్మృతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. **ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?**
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. **తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?**
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. **కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?**
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. **ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?**
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. **ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?**
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. **ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. **జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?**
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. **లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?**
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. **భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?**
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. **ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?**
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. **స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?**
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ



33. **ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?**
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. **2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?**
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. **నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?**
ఎ) మోచి నది బి) తముర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. **షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?**
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. **2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?**
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. **బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?**
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. **‘జాగ్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?**
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. **2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపొడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

		15) సి	23) బి	31) ఎ	39) ఎ
		16) డి	24) సి	32) సి	40) ఎ
1) బి	8) బి	17) సి	25) డి	33) ఎ	41) డి
2) బి	9) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
3) సి	10) ఎ	19) సి	27) డి	35) ఎ	43) సి
4) ఎ	11) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
5) డి	12) సి	21) ఎ	29) బి	37) డి	45) సి
6) సి	13) ఎ	22) సి	30) సి	38) ఎ	
7) సి	14) బి				

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఏ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బిఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

భూ సమస్యలను వెంటనే పరిష్కరించండి

ఇచ్ఛాపురం: రైతులకు సంబంధించిన భూ సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూప రిపాలనా ప్రధాన కమిషనర్ అనిల్‌చంద్రపుణేఠా అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సాధికార సర్వే చేయించుకోలేని వారికి తహసీల్దార్ కార్యాలయంలో వి వరాలు నమోదు చేయాలన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రెవెన్యూ సిబ్బంది

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

సోంపేట: సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజ యవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌కు అధిక సంఖ్యలో ఉపాధ్యా యులు, ఉద్యోగులు తరలిరావాలని యూటీఎఫ్ ప్రతినిధులు తెలుకుల అచ్యుత్, లండ బాబురావు ఒక ప్రకటనలో కోరారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే పలుదఫాలు ఉద్యమం చేపట్టామన్నారు. మిలియన్ మార్చ్‌లో యూటీఎఫ్ కీలక పాత్రపోషిస్తుందని వారు తెలిపారు.


మాట్లాడుతున్న యూటీఎఫ్ ప్రతినిధులు

నేడు సోంపేట మండల సర్వసభ్య సమావేశం

సోంపేట : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.

చేనుకు వేపపిండి శ్రేయస్కరం


దిమ్మిడిజోలలో పొలంపిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు

దిమ్మిడిజోల(నందిగాం): వరి పంటలో వేపపిండి వినియోగిస్తే శ్రేయస్కరమని ఎంపీఈవోలు రాజేష్, హారతి, కవిత అన్నారు. బుధవారం వారు మండలంలోని దిమ్మిడిజోల, సవరరాంపురం, సవరనీలాపురం గ్రామాల్లో పొలంపిలుస్తోంది నిర్వహించి మాట్లాడారు. 25 కిలోల వేపపిండి బస్తాను రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. దీన్ని పంటలో ఏ దశలో వేసినా ప్రయోజనమేనని చెప్పారు. వేపపిండితో చేనుకు సేంద్రియ పదార్థం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో గాలికుంటు వ్యాధి దూరం


పశువులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

లక్ష్మింపురం(సంతబొమ్మాళి): వ్యాక్సిన్‌తో గాలికుంటు వ్యాధిని పశువులకు దూరం చేయవచ్చునని సంతబొమ్మాళి పశువైద్యాధికారి లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన లక్ష్మింపురంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. గాలికుంటు వ్యాధి ఎంతో ప్రమాదమని, దీన్ని నివారించేందుకే ఏటా వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతు తమ పశువులకు ఈ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా 147 పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ వేశారు.

'ఇంకుడు గుంతల తవ్వకాల్లో కిష్టుపురం ఆదర్శం'

కిష్టుపురం(కోటబొమ్మాళి): ఇంకుడు గుంతల తవ్వకాల్లో కిష్టుపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జి.హరిప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కిష్టుపురంలో ఇంకుడు గుంతలను పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఇంటా వినియోగించే నీరు వృథగా పోకుండా ఇంకుడు గుంతలోనే పడేలా నిర్మించుకోవడంలో కిష్టుపురం ప్రథమ స్థానంలో ఉందన్నారు.

చినుకుపడితే చిత్తడే

● సోంపేటలో అధ్వానంగా రహదారులు ● ప్రయాణికుల అవస్థలు



గోతులతో నిండిపోయిన గాంధీ మండపం రోడ్డు , ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి వద్ద ..

ఆంధ్రజ్యోతి ఫోకస్

సోంపేట : సోంపేట మేజర్ పంచాయతీలో చినుకు పడితే చాలు రోడ్లపై ప్రయాణం నరకంగా మారుతుంది. పట్టణంలోని అన్ని రహదారుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ముఖ్యంగా మెయిన్‌రోడ్డులో పూర్తిగా గోతులు ఏర్పడ్డాయి. వర్షానికి నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురౌతున్నారు. ఎక్కువగా రద్దీగా ఉండే గాంధీ మండపం, ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రోడ్లపై నీరు నిలిచిపోతోంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి బయటకు రాని పరిస్థితి నెలకొంది. మెయిన్ రోడ్డుకు నిధులు మంజూరైనా పనులు జరగడం లేదు. ఇప్పటికైనా రహదారులను బాగుచేసి కాలువలు నిర్మించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.


గాంధీనగర్ రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ఘనంగా గణనాథుని నిమజ్జనం

కవిటి రూరల్: మండలంలోని కె.కొజ్జిరియా, రాజపురం, ఇద్దివానిపాలెం గ్రామాల్లో బుధవారం గణనాథుని నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలను వీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. యువకులు నృత్యాలు చేస్తూ సముద్రంలో నిమజ్జనం చేశారు.

కంచిలి : మండలంలోని కర్తలి, జాడుపూడి, డోలగోవిందపురం గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూ వేలం వేశారు. జాడుపూడిలో రూ.38,200లకు అదేగ్రామానికి చెందిన బోగేష్‌రెడ్డి దక్కించుకున్నారు. డీజీపురంలో గుమ్మిడి పార్వతి రూ. 15వేలకు లడ్డూ పాడారు. అనంతరం గణనాథులను గ్రామంలో ఊరేగించి సమీప చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కొల్లూరు సర్పంచ్ పైలా సూర్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సబ్యుడు దేవదాసు రెడ్డి, డి.నాగరాజు, రమేష్, దేవీ చినబాబురెడ్డి, వివేకానంద యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.


జగతిలో లడ్డూ వేలం..

రూ.27వేలు పలికిన గణపతి లడ్డూ

కవిటి: జగతి శమళ్లవీధిలో బుధవారం గణపతి లడ్డూ వేలం నిర్వ హించారు. గుడియా అన్నపూర్ణ భగీరథి దంపతులు రూ.27వేలకు ఈ లడ్డూను దక్కించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. అనంతరం వినాయక నిమజ్జనోత్సవం నిర్వహించారు. యువకులు, మహిళలు ఆనందంగా నృత్యాలు చేస్తూ గణనాథుడ్ని ఊరేగించారు.



కె.కొత్తూరు, కర్తలి గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఎం.సురేష్ 83398-87881
ఎంపీడీవో
పి.రామకృష్ణ 8790007929
వ్యవసాయ అధికారి
బి.నరసింహమూర్తి 8886612652
మండల విద్యాశాఖాధికారి
ఎం.మురళీకృష్ణ 9441729951
మున్సిపల్ కమిషనర్
పి.రవిబాబు 9849905782
ఏఈ (హౌసింగ్)
కె.రాజగోపాల్ 7093930228
మండల ఇంజనీరింగ్ అధికారి
ఆర్. దొళాయ్ 9553520599
ఏఈ (రూరల్ వాటర్ సప్లై)
ఎ.మురళీకిషోర్ 7702113335
పశువైద్యాధికారి
టి.శిరీష 8790996646
వెలుగు ఏపీఎం
ఎస్.ప్రసాద్ 8008803897
ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో
ప్రమీలా 8790007651
ఆర్అండ్‌బీ జేఈ
రవికాంత్ 9440459129
ఐసీడీఎస్ పీవో
డి.నాగమణి 9618104943
ఐసీడీఎస్ సూపర్‌వైజర్
బి.మంగమ్మ 9980425792
ఐసీడీఎస్ సూపర్‌వైజర్
ఎం.రూపావతి 9441249767

ఇచ్ఛాపురం

వైద్య సమాచారం

● సోంపేట మండలం బట్టిగళ్లూరు పీహెచ్‌సీ పరిధిలోని మండపల్లి, టి.శాసనం, అనంతపురం గ్రామాల్లో గురువారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు వైద్యాధికారులు తెలిపారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 31న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు సెప్టెంబరు 1న, రూరల్‌ప్రాంత వినియోగదారులకు సెప్టెంబరు 2న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని అరకభద్ర,శాసనాం, టి.బరంపురం, జగన్నాథపురం, లొద్దపుట్టి, అయ్యవారిపేట, మశాఖపురం గ్రామాల్లో గురువారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. జై జానకీ నాయక
శివ...... వీఐపీ-2

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్..... లై

జీతాల సమస్య పరిష్కరించరూ!

సోంపేట : ఇస్కలపాలెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల జీతాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఖజానా అధికారి జి.నిర్మలకు పీఆర్‌టీయూ నాయకులు బుధవారం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు ఎం.సోమేశు, రమేష్ పాణిగ్రాహీ, బెహరా వేణుగోపాలరావు, ఏదూరు సురేష్, తదితరులు ఉన్నారు.





ఇచ్ఛాపురంలో సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తున్న వీఆర్‌ఏలు

ఐదో రోజుకు చేరిన వీఆర్‌ఏల దీక్ష

ఇచ్ఛాపురం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గ్రామ రెవెన్యూ సహాయకులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. నాలుగో తరగతి ఉద్యోగులు గుర్తించాలని, వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని, 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘ అధ్యక్షుడు సింహాద్రి పాల్గొన్నారు.

సోంపేట : డిమాండ్ల సాధన కోసం వీఆర్‌ఏలు చేస్తున్న దీక్షలు బుధవారానికి ఐదో రోజుకు చేరాయి. ఈ దీక్షలో ఎస్.వెంకటరావు, కె.ఢిల్లీరావు, ఆర్.కామేష్, కె.బాలరాజు, జి.మోహనరావు, ఎస్.నీలమ్మ, ఆర్.డిల్లమ్మ కూర్చున్నారు. వీరికి పలువురు మద్దతు తెలిపారు.

వరుస క్రమంలో వరినాట్లు వేయండి



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు

పలాసపురం(సోంపేట): వరుస పద్ధతిలో వరినాట్లు వేసుకుంటే చీడపీడలు ఆశించవని వ్యవసాయ అధికారి పి.శ్రీదేవి అన్నారు. బుధవారం పలాసపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరుస క్రమంలో నాట్లు వేయడం ద్వారా ఒక చదరపు మీటరుకు ఎక్కువ మొలకలు వస్తాయని, గాలి వెలుతురు మొక్క మొదలు వరకు తగిలి మంచి దిగుబడి వస్తుందని ఆమె చెప్పారు. పొలంలో జిగురు ఎరలను వేసుకుంటే రసం పీల్చే పురుగులను నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈవో సాయికుమార్, సీఆర్‌పీ లక్ష్మణరావు, సీఏ కుమారి, రైతులు బెందాళం బాబూరావు, బెందాళం అశోక్, సంక గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మోడల్ స్కూల్‌కు బస్సు సౌకర్యం

ఇచ్ఛాపురం: ఎట్టకేలకు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు అధికారులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన పలాస ఆర్టీసీ అధికారులు బస్సు ఏర్పాటు చేశారు. బుధవారం పాతబస్టాండ్‌లో మాజీ ఎంపీపీ బెందాళం ప్రకాష్ ఈ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, ఏఎంసీ చైర్మన్ సాడి సహదేవ్‌రెడ్డి, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ గుజ్జు జగన్నాథరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చాట్ల తులసీదాస్‌రెడ్డి, సూపర్‌బజార్ చైర్మన్ కొండా శంకర్‌రెడ్డి, నందికి జాని, కోటి, టి.శ్రీనివాససాహు, బల్లా రామారావు, డి.కామేష్, ప్రిన్సిపాల్ రాజశేఖర్ పాల్గొన్నారు.



బస్సు ప్రారంభిస్తున్న బెందాళం ప్రకాష్

పని బారెడు.. జీతం మూరెడు

- చాలీచాలని వేతనాలతో సీఆర్‌పీల సతమతం
- కష్టమవుతున్న కుటుంబ పోషణ
- పని భారంతో మానసిక ఒత్తిడి
- అమలు కాని సుప్రీం ఉత్తర్వులు



అమ్మఒడి-ప్రభుత్వ బడి ర్యాలీ చేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు(ఫైల్)

ఇచ్ఛాపురం రూరల్ : విద్యా వ్యవస్థలో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించే సీఆర్‌పీల జీవనం దుర్భరంగా మారుతోంది. వీరికిచ్చే గౌరవేతనంలో మూడేళ్లుగా ఎలాంటి మార్పులేదు.దీనికితోడు ప్రతినెలా కాకుండా రెండు, మూడు నెలకొకసారి జీతాలు వస్తుండంతో కుటుంబ పోషణ సరిగా గడవక మానసికంగా కుంగిపోతున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న సీఆర్‌పీలు(క్లస్టర్ రిసోర్స్ పర్సన్) జీవితం దయనీయంగా మారింది.

అరకొర వేతనాలు

నియోజకవర్గంలో 28మంది సీఆర్‌పీలు స్వరశిక్షా అభియాన్ కింద విద్యావ్యవస్థలో పనిచేస్తున్నారు. వీరితో పాటు ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు నలుగురు, డేటా ఆపరేటరు నలుగురు పనిచేస్తున్నారు. వీరంతా కాంట్రాక్టు ప్రాతిపదికన నియమితులయ్యారు.



బడిబయట పిల్లలను గుర్తిస్తున్న సీఆర్‌పీలు

సీఆర్‌పీలకు నెలకు రూ.8,500, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లకు రూ.12వేలు, డేటాఎంట్రీ ఆపరేటర్లకు రూ.10 వేలు వేతనం అందిస్తున్నారు. అందులోనే ఫోన్, నెట్ బిల్లుతో పాటు టీఏలు కూడా వినియోగించుకోవాల్సి వస్తుంది. 2016 అక్టోబరులో స మాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనిభారంతో ఒత్తిడి

విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, ప్రగతి నివేదికలు తయారు చేయడం, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఆ ఉపాధ్యాయుడు సెలవుపెడితే అక్కడ విధులు నిర్వహించడం వీరి కర్తవ్యం. దీనికితోడు ఈ ఏడాది వేసవిలో మనఊరు మన బడి కార్యక్రమం ద్వారా బడిబయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించారు. ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ఏర్పాట్లు కూడా వీరే చేయడం గమనార్హం. పదో తరగతి ఉత్తీర్ణతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ర్యాలీలు నిర్వహిస్తుంటారు. తాజాగా ఒకటో తరగతి చైల్డ్ ఇన్ఫో డేటా ఎంట్రీ బాధ్యత కూడా వీరికే అప్పగించారు. ఇలా ప్రభుత్వం అన్ని రకాల విధులకు వినియోగంచుకోవడంతో వీరిపై పనిభారం పెరిగి తీవ్ర మానసిక వత్తిడికి గురవుతున్నారు.

చాలీచాలని జీతాలతో పని చేస్తున్నాం



మా సీఆర్‌పీలంతా చాలీచాలని జీతాలతో పనిచేస్తూ కాలం వెళ్లదీస్తున్నాం. దీనికితోడు పని కూడా ఎక్కువగా ఉంటుంది. కుటుంబ పోషణకు మాకు వచ్చే జీతాలు చాలడం లేదు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి వేతనాలు పెంచాలి.

-ఆర్‌దేవరాజు, సీఆర్‌పీ ఇచ్ఛాపురం.

సమాన వేతనం అమలు చేయాలి



కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ప్రభుత్వ పనులకు అన్నివిధాలుగా సహకరిస్తున్నా మమల్ని పట్టించుకోవడం లేదు. విద్యాఅభివృద్ధికి మావంతు కృషి చేస్తున్నాం. అధికారులు గుర్తించి వేతనాలు పెంచాలి.

-కె.సోమేశ్వరరావు సీఆర్‌పీ ఇచ్ఛాపురం.

'మోదీ, అమిత్‌షా జోడీకి తిరుగులేదు'

టెక్కలి: బీజేపీ పట్ల రోజురోజుకి ప్రజలు ఆకర్షితులవుతున్నారని, ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా జోడీకి తిరుగులేదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బడే రెడ్డిబాబు అన్నారు. బుధవారం ఆయన రావివలసలో మాట్లాడారు. ప్రపంచ దేశాలతో భారత దేశం అభివృద్ధి చెందుతుందంటే అది మోదీ ప్రత్యేకతన్నారు హనుమంతు ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రజల భవిష్యత్‌కు ప్రణాళిక ఉండేలా మోదీ, అమిత్‌షా నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నడుపూరి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మణిబాబు, జీరు రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట'

పెద్దసాన(టెక్కలి): ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వే స్తోందని సర్పంచ్‌లు కోత చారుమతి, బడే జగదీష్ అన్నారు. బుధ వారం వారు టెక్కలి మండలంలో పెద్దసాన, రావివలస పాఠశాల ల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న సౌక ర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దసాన ప్రధానోపాధ్యాయుడు డి.ఎ.స్టాలిన్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ చమళ్ల వనజాక్షి, పంచాయతీ కార్యదర్శి గనియా విష్ణు, రావివలస జడ్పీ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.గణపతిరావు, మా ధురి, విద్యా కమిటీ చైర్మన్ రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్న దృశ్యం

రైతాంగ సమస్యలపై దశలవారీ పోరాటం

నందిగాం: రైతాంగ సమస్యలతో పాటు ఇతర అంశాల పై దశలవారీ పోరాటాలు చే స్తామని వైసీపీ మండల కన్వీనర్ బొమ్మాళి లక్ష్మీనారాయణ చెప్పారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడు తూ మూడోవిడత రుణ ఉపశమన పత్రాలు అందించినప్పటికీ ఇంతవరకు రుణమాఫీ జ రగలేదని, 2014 హుద్‌హుద్ పరిహారం, 2015 పంట పరిహా రం ఇప్పటికీ పలువురు రైతుల కు అందలేదన్నారు. ఈ అంశాలపై పోరాటానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. 2016లో క రువు మండలంగా ప్రకటించారని, అయితే పంట పరిహారానికి సంబంధించి జాబితాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని అన్నారు. ఆయన వెంట యర్ర చక్రవర్తి, ఎన్.శ్రీరామ్మూ ర్తి, జె.జయరాం ఉన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
ఉమామహేశ్వరరావు	9440971644
ఈవోపీఆర్‌డీ	
డి.సుదర్శనరావు	9490655182
ఎంఈవో	
ధనుంజయ మజ్జి	9849860156
ఏఈ (హౌసింగ్)	
కె.కృష్ణారావు	7093930229
ఏఈ (విద్యుత్‌శాఖ)	
వీర్రాజు	9440812439
ఏవో (వ్యవసాయం)	
పి.నవీన్	8096696702
హెచ్‌వో (ఉద్యానవనశాఖ)	
శంకర్‌దాస్	7995086808
పశు వైద్యాధికారి	
వి.రమణ	7680830777
ఏఈఈ (ఆర్‌అండ్‌బీ)	
బి.రవికాంత్	9440459129
ఏపీవో (ఎన్‌ఆర్‌జీఎస్)	
కె.భాస్కరరావు	8790007186
ఏపీఎం (వెలుగు)	
ఎం.చక్రపాణి	8008803898
జేఈ (పంచాయతీరాజ్)	
కె.కృష్ణారావు	9400365869

- కవిటి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జలం... పుష్కలం



- జిల్లాలో మెరుగుపడిన వర్షపాతం
- 27 మండలాలు సాధారణం నుంచి అదనపు స్థితికి
- అన్నదాతల్లో వెల్లివిరుస్తున్న సంతోషం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)

జిల్లాలో కరువుతీరా కురిసిన వానలతో అన్ని మండలాలు అధిక వర్షపాతంతో అలరారుతున్నాయి. తీవ్ర ఎండలు, వర్షాభావం కారణంగా జూన్ నెలలో 19 మండలాలు తీవ్ర లోటు వర్షపాతంలో సతమతమయ్యాయి. కొత్తూరు, హిరమండలం, వంగర, వీరఘట్టం, సీతంపేట, సంతకవిటి, ఎల్.ఎన్‌పేట, నరసన్నపేట, గార, ఆమదాలవలస, రణస్థలం, ఎచ్చెర్ల, పొందూరు, కంచిలి, సోంపేట, నందిగాం, వజ్రపుకొత్తూరు, జలుమూరు, సంతబొమ్మాళి మండలాలు లోటు వర్షపాతం ఉండేది. సాధారణ వర్షపాతం కంటే తక్కువగా మైనస్‌స్థాయిలోకి వెళ్లిపోయాయి. పాతపట్నం, పోలాకి, శ్రీకాకుళం, బూర్జ, మందస, కోటబొమ్మాళి మండలాల్లో మాత్రమే అత్యధిక వర్షపాతం నమోదైంది. కొరత మండలాల్లో వర్షపాతం మైనస్ 1.6% నుంచి పొందూరులో అధికంగా మైనస్ 55.9%గా నమోదైంది. తీవ్ర వర్షపాతం సమస్యతో అన్నదాతల్లో కూడా ఆందోళన మొదలైంది. జులైలో కాస్త వర్షాలు కురిసి.. అందరిలో ఆశలు పెంచాయి. కొత్తూరు, హిరమండలం, సారవకోట, పాలకొండ ఇలా 16 మండలాలు అతికష్టంపై సాధారణ స్థితికి చేరుకున్నాయి. పాతపట్నం, మెళియాపుట్టి, వంగర, సంతకవిటి, పోలాకి, ఎల్ఎన్‌పేట, శ్రీకాకుళం, నరసన్నపేట, గార, బూర్జ, పలాస, మందస, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం, నందిగాం, టెక్కలి, వజ్రపుకొత్తూరు మండలాలు సాధారణం నుంచి అత్యధిక వర్షపాతం నమోదయ్యాయి. పోలాకి మండలంలో అత్యధికంగా 102.6 శాతం వరకు అదనపు వర్షపాతం నమోదైంది. ఇదే దశలో జిల్లావ్యాప్తంగా వరినాట్లు ప్రారంభమయ్యాయి. కాని నాట్లు పడ్డ తర్వాత వర్షాలు చాలావరకు ముఖం చాటేశాయి. దీంతో ఎండలు పెరిగి, వానలు రాక అన్నదాతల్లో ఆందోళన పెరిగింది. వేసిన పంటలు నష్టపోతాయేమోనన్న భయం వెన్నాడింది. అటు ఆగస్టులో మొదటి మూడు వారాలు పెద్దగా వర్షాలు లేకపోవడంతో పలు మండలాల్లో వర్షపాతం ఎక్కడిదక్కడే అన్నట్లు ఉంది. కానీ ఇటీవల వరుసగా కురిసిన భారీ వర్షాలతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. జిల్లాలో 38 మండలాలకుగాను 8 మండలాలు సాధారణ వర్షపాతం స్థితిలో ఉండిపోగా మిగిలిన మండలాల్లో అత్యధిక వర్షపా తం నమోదైంది. కావలసినదానికంటే అదనపు వర్షపా తం రికార్డైంది. తాజా వర్షాలతో అత్యధికంగా పలాస మండలంలో అదనపు వర్షపాతం స్థాయి 119 శాతం పెరిగింది. పాలకొండ డివిజన్‌లో భామిని, రాజాం, సీతంపేట, సంతకవిటి మండలాల్లో ఇంకా సాధారణ వర్షపాతమే ఉంది. శ్రీకాకుళం డివిజన్‌లో ఆమదాల వలస, లావేరు, రణస్థలం, ఎచ్చెర్ల సాధారణ వర్షపాతం స్థాయిలో ఉన్నాయి. జి.సిగడాం, పొందూరు మండలాలు మైనస్ 21.7 శాతంలో లోటు వర్షపాతంతో సతమతమవుతున్నాయి. టెక్కలి డివిజన్‌లో సంతబొమ్మాళి మినహా 11 మండలాలన్నీ అదనపు వర్షపాతం స్థితికి చేరుకోవడం విశేషం.

నేనింతే

(మొదటి పేజీ తరువాయి)

తీరు. ఒక ఉద్యోగికి సీఎల్ (సాధారణ సెలవులు) కావాలంటే తొమ్మిది రోజులకు మించి పెట్టకూడదు. అంతకుమించి పెడితే మెడికల్ లీవ్ గానీ, ఆర్జిత సెలవు గానీ పెట్టుకోవాలి. కాని ఈ ఉన్నతాధికారి మాత్రం మూడు నెలలుగా విధులకు గైర్హాజరై, నెలకోసారి వచ్చి సంతకాలు పెడుతున్నా పట్టించుకునే నాథుడు లేడు. ఆ అధికారిపై కోపంతో హాజరుపట్టీపై సీఎల్ అని రాసినా దానిపైనే సంతకాలు చేస్తూ నేనింతేనంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. మిగిలిన ఉద్యోగుల వ్యవహారంలో ఒక రోజు సెలవు అడిగినా ఇవ్వని ఉన్నతాధికారులు ఆ ఉద్యోగిపై ఎందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాల్సి ఉంది.

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో అసలే ఉద్యోగులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ఒప్పంద కార్మికులపైనే ఆధారపడి పరిపాలన సాగుతోంది. ఈ సమయంలో ఆ ఉన్నతాధికారి అనధికారికంగా సెలవులు పెడుతుండడంతో పాలన పూర్తిగా కుంటుపడింది. ముఖ్యమైన బిల్లులన్నీ రోజులు, వారాలు, నెలల తరబడి జాప్యమవుతున్నాయి. గుత్తేదారులు పనులకు వెనుకంజ వేస్తున్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందరశివాజీ, మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు మధ్య వైరుధ్యాల కారణంగా ఇద్దరూ మున్సిపాలిటీ సిబ్బంది వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారుల నుంచి సిబ్బంది వరకూ ఎవరికి వారే యమునా తీరే అనే చందంలో పని చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గత రెండు పాలక వర్గాల సమయంలో ఉద్యోగులు ఎంతో సఖ్యతగా పని చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగి ఒక్కో కుంపటి పెడుతూ వారి నాయకుల ఆజ్ఞలతోనే పని చేస్తుండడంతో పాటు కింద స్థాయి సిబ్బంది పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో పర్మినెంట్ ఉద్యోగులంతా కార్యాలయానికి రాగానే హాజరుపట్టిలో సంతకాలు చేసి విధులకు హాజరుకావాలి. మిగిలిన కార్యాలయాల్లో మాదిరి ఇక్కడ బయోమెట్రిక్ విధానం లేకపోవడంతో పుస్తకాల్లోనే సంతకాలు చేయాలి. ఇదే అదనుగా ఈ అధికారి సమయపాలన పాటించకపోవడం, నెలల తరబడి విధులకు హాజరుకాకపోవడం జరుగుతోంది. ఆ అధికారిని ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరు తప్పు చేయడం లేదు చెప్పండంటూ ఎదురు ప్రశ్నిస్తుండడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికైనా పాలకవర్గం, ఉన్నతాధికారులు స్పందించి అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



జూలైలో సీఎల్ స్థానంలో సంతకాలు పెట్టిన దృశ్యం

మెమో ఇచ్చాం : కమిషనర్

విధులకు గైర్హాజరవుతున్న అకౌంట్స్ అధికారికి మెమో ఇచ్చామని మున్సిపల్ కమిషనర్ పి.జగన్మోహనరావు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. సెలవుకు సంబంధించి మెయిల్‌లో లేఖ అందిస్తానని చెప్పగా తాను తిరస్కరించానన్నారు. స్వయంగా వచ్చి సెలవు లేఖ ఇస్తేనే అంగీకరిస్తామని చెప్పామని వివరించారు.

'చల్లని' కబురేదీ?

(మొదటి పేజీ తరువాయి)

గుప్పోడుపేట మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తూ ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. ఆ తరువాత ముఖ్యమంత్రులుగా వచ్చిన కె.రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలు సైతం జిల్లాలో కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటుకు ఇచ్చిన హామీలు మత్స్యకారులకు ఆశల పల్లకిగానే మిగిలాయి. ప్రభుత్వం ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని ప్రతిపాదనలు చేసినా, ఇంతవరకూ మోక్షం లేదు. తీరప్రాంతంలో కోల్డ్‌స్టోరేజ్ సౌకర్యం లేకపోవడంతో ఇచ్ఛాపురం మండలం డొంకూరు నుంచి రణస్థలం మండలం దోనిపేట వరకు మత్స్యకారులు వేటాడిన చేపలు దళారీల పాలవుతున్నాయి. అయితే దీని వెనుక చాలా పెద్ద కథే ఉందన్నది నగ్నసత్యం. విశాఖ జిల్లాలో కోల్డ్‌స్టోరేజ్‌లు ఉండటంతో అక్కడి వ్యాపారులు.. జిల్లాలోని తీరప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులను మచ్చిక చేసుకొని వారికి తాయిలాలు అందిస్తూ వీటి నిర్మాణాలు ఊసెత్తకుండా చేయిస్తున్నారు. తీరప్రాంతంలో ప్రజాప్రతినిధులు పర్యటించినప్పుడల్లా కోల్డ్‌స్టోరేజ్ హామీని తరచూ బయటకు తీసి మళ్లీ విస్మరిస్తున్నారు. దీంతో మత్స్యకారుల ఆశలు.. అలలు మాదిరి తీరంలో కలిసిపోతున్నాయి.

దళారుల దోపిడీ :

మత్స్యకారులు దళారుల దోపిడీకి గురై ఆర్థికంగా నష్టపోతున్నారు. టూనా(తుంబడాలు), కొయ్యంగి (బొంతలు), వంజరం, కోనేం, చందవ, పండుగొప్పు, రొయ్యలు తదితర విలువైన మత్స్యసంపద లభ్యమవుతోంది. దీంతో పాటు చిదుములు, కవ్వల్లు(కలవలు), కారలు, గులివిందలు, కానాగర్తలు వంటి మత్స్యసంపద చిక్కినప్పుడు మత్స్యకారులు అంతులేని ఆనందం పొందినా.. అది నిల్వ వుంచుకునే పరిస్థితి లేక కుమిలిపోతున్నారు. తీరంలో విలువైన మత్స్యసంపదను నిత్యం వేలాది టన్నులుగా విశాఖకు దళారులు తరలించుకుపోతున్నారు. ఇందుకుగాను వారు ఏటా మత్స్యకారుల కుటుంబాలకు అడ్వాన్స్ రూపంలో చెల్లించి.. మత్స్యసంపదను తమకే విక్రయించాలని షరతు విధించి దోచుకుపోతున్నారు. జపాన్, సింగపూర్, మలేషియా వంటి తీరప్రాంతాల్లో కూడా లభ్యం కాని టూనా చేప వంటి విలువైన మత్స్యసంపదను జిల్లాలో కేజీ రూ.80లు చొప్పున కొనుగోలు చేసి.. రూ.800 నుంచి రూ.1,200 వరకు విక్రయిస్తున్నారు. జిల్లాలో ఇంత పెద్దఎత్తున మత్స్యసంపద దోపిడీ జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. కేవలం రూ.పది కోట్ల వ్యయంలోపే నిర్మించి.. అంతకంటే వేలరెట్లు ఫలితాన్ని మత్స్యకారులకు అందించే అద్భుతమైన కోల్డ్‌స్టోరేజ్‌ల నిర్మాణాన్ని ప్రజాప్రతినిధులు వెనక్కినెట్టడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యవసాయానికి యాంత్రీకరణ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రజాప్రతినిధులు మత్స్యసంపద నిల్వకు దృష్టిసారించకపోవడంపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి.. కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని మత్స్యకారులు కోరుతున్నారు.

తీపికబురు

- రెండు కేజీబీవీల్లో ఇంటర్‌కు అనుమతి
- ఈ ఏడాదినుంచే తరగతులు ప్రారంభం

(శ్రీకాకుళం సిటీ)

బాలికావిద్యను ప్రోత్సహించే క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాలో రెండు కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో ఈ విద్యాసంవత్సరం నుంచే ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 27 కేజీబీవీల్లో ఇంటర్ తరగతులు ప్రారంభించేందుకు నిర్ణయించగా అందులో 2 శ్రీకాకుళం జిల్లాలోనివి కావడం విశేషం. టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి, ఎచ్చెర్ల నియోజకవర్గం జి.సిగడాం మండలాల్లో ఉన్న కేజీబీవీల్లో ఇం టర్ తరగతులు ఈ ఏడాది నుంచి నిర్వహించనున్నారు. ఈ నిర్ణయాన్ని బుధవారం రాష్ట్ర విద్య, మానవవనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తీసుకున్నారు.



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500 (పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు
చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సౌరాష్ట్రం 4. మురుపు

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రాసాష్ట్రం ▸ ....
4. రుపుమ ▸ ....

రైతును రారాజును చేస్తాం

●అదే ప్రభుత్వ సంకల్పం

● ఎంపీ రామ్మోహన్‌నాయుడు

● ఘనంగా సంకల్ప్ సే సిద్ధి

శ్రీకాకుళం రూరల్ : రైతును రారాజును చేయాలనేదే ప్రభుత్వ సంకల్పమని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సంకల్ప్‌సేసిద్ధి (సంకల్పంతోనే సాకారం) కార్యక్రమం నైరా వ్యవసాయ కళాశాలలో బుధవారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ..తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంకల్పంతోనే సాకారం కరపత్రాన్ని, ఉద్యాన పంటల చార్టును ఆవిష్కరించారు. రైతులకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన వ్యవసాయ అనుబంధ శాఖల ప్రదర్శనను తిలకించారు. అనంతరం మాట్లాడుతూ నవ భారతం చూడాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పం అన్నారు. రైతు ఆనందంగా ఉంటేనే సమాజం ఆనందంగా ఉంటుందన్నారు. రైతు లేకపోతే తిండి లేదన్నారు. మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జై జవాన్- జైకిసాన్ అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పొలాల్లో ఉండే ప్రతి రైతుకు చేరువ కావాలని పిలుపునిచ్చారు. 2022 నాటికి రైతు ఆదాయం రెట్టింపు కావాలనే ఉద్యమాన్ని ప్రధాని చేపట్టారని తెలిపారు.



ప్రమాణం చేస్తున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు తదితరులు

రైతులకు 99 పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంలో భాగంగా బీమా, సాగునీరు, విత్తనాలు, రుణాలు వంటి 21 పథకా లు ఇప్పటికే అమలు చేస్తున్నారని చెప్పారు. సాంకేతికతను వినియోగించుకోవాలని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన ప ద్ధతులను అనుసరించాలన్నారు. గ్రామాల్లో చె రువులు, రిజర్వాయర్లు తదితర సాగునీటి వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చా రు. అనంతరం వ్యవసాయ కళాశాల ఏడీ డా. ఆర్ అంకయ్య, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వి.రామారావు, పశు సంవర్ధకశాఖ ఎం.వెంకటేశ్వర్లు, ఆత్మ పీడీ ప్రమీల, మ త్స్యశాఖ డీడీ కృష్ణమూర్తి, మార్కెటింగ్ ఏడీ శ్యామకుమార్, ఉద్యాన శాఖ ఏడీ ఎంఎ రహీమ్ తదితరులు ఆయా శాఖల ద్వారా అందిస్తున్న పథకాలు, రాయితీలను వివరించారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డా.ఎ.ఉపేంద్రరావు, డా.చిట్టిబాబు వరి పంటలకు సోకే తెగుళ్లు, నివారణ చర్యలు గురించి వివరించారు.

కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల బోర్డు సభ్యులు సీహెచ్ గణపతిరావు, ఎంపీపీ జి.జగన్నాథరావు, ఆమదాలవలస మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, సంకల్పసిద్ధి పర్యవేక్షకులు డా.డి.చిన్నంనాయుడు, నైరా, అలికాం సర్పంచ్‌లు కర్రి కృష్ణమోహన్, ఆర్.అప్పలస్వామి, శాస్త్రజ్ఞులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జీవో 64 పై సీఎంతో చర్చిస్తా

ఏజీ బీఎస్సీ విద్యార్థులకు

ఎంపీ రామ్మోహన్ భరోసా

నైరా (శ్రీకాకుళం రూరల్) : వ్యవసాయ అనుబంధ శాఖల్లో ఉద్యోగాలకు ప్రైవేటు, ఇతర రాష్ట్రాల్లో చదివిన అభ్యర్థులకు అవకాశంపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో64పై సీఎంతో చర్చిస్తానని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. జీవో 64ను రద్దు చేయాలని, జీవో 16ను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ నిరసన దీక్ష చేపడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. ఈ జీవోపై విద్యార్థులు, యూనివర్శిటీ పాలకమండలి, రాష్ట్ర ముఖ్యమంత్రి తదితరులంతా కూర్చుని చర్చించేవిధంగా ప్రయత్నిస్తామన్నారు. విద్యార్థులకు న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

● ఏపీ ఏవోల సంఘీభావం..

జీవో 64ను రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ విద్యార్థులు చేపడుతున్న నిరసన దీక్షకు ఏపీ వ్యవసాయ అధికారుల సంఘం సంఘీభావం తెలిపింది. అవసరమైతే పోరాటానికి సహకరిస్తామని తెలిపారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ రాము

పీఈటీల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్సీ గాదె

(శ్రీకాకుళం సిటీ)

ప్రభుత్వ బడుల్లో వ్యాయామ విద్య కీలకమైందని, వ్యాయామ విద్యను బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు సూచించారు. జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ గాదె మాట్లాడుతూ వ్యాయామోపాధ్యాయులు విద్యార్థులను ఒక్క విజిల్‌తో క్రమశిక్షణగా ఉంచగలిగిన సమర్థులని కొనియాడారు వీరి దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించిన వ్యాయామోపాధ్యాయులు ఉన్నప్పటికీ, జాతీయస్థాయిలో రాణించే క్రీడాకారుల సంఖ్య తక్కువగానే ఉందన్నారు. దీనిపై పీఈటీలు దృష్టి సారించాలని సూచించారు.



మాట్లాడుతున్న గాదె శ్రీనివాసులునాయుడు

ఇష్టపూర్వకంగా క్రీడల్లో పాల్గొంటేనే రాణించే అవకాశముంటుందన్నారు. వెయ్యి మందిలో పది మంది మాత్రమే రాణించడం మంచిపరిణామం కాదని, క్రీడలను వృత్తిగా ఎంచుకున్న పీఈటీలు విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. శారీరక దారుఢ్యానికి సంబంధించిన సలహాలు, సూచనలు అందించాలన్నారు. వారంలో ఒక రోజు ఆరోగ్య విద్యకు, మరోరోజు క్రీడావిద్యకు కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్, పీఈటీల సంఘప్రతినిధులు ఎంవీ రమణ, గురుగుబిల్లి రాజశేఖర్, పోలినాయుడు, ఎస్వీ రమణ, సాంబమూర్తి, రాజారావు, ఎంఎస్ శేఖర్, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

దీప చక్రం



టెక్కలి రైల్వేస్టేషన్ రోడ్డులోని వినాయక మండపం వద్ద బుధవారం ఘనంగా దీపారాధన నిర్వహించారు. చక్ర ఆకృతిలో చేపట్టిన దీపారాధనలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో తంగుడు విష్ణుమూర్తి, చంద్రశేఖర్ పట్నాయక్, మృత్యుంజయ, ఇంద్రసేనరావు, మణి, పెంటయ్య పాల్గొన్నారు.

-టెక్కలి టౌన్

రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే కఠినచర్యలు

పోలీసులకు ఎస్పీ హెచ్చరిక

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగిందని, వీటి నివారణపై అలసత్వం వహిస్తే పోలీసులపైనే కఠినచర్యలు తీసుకుంటానని ఎస్పీ త్రివిక్రమ వర్మ హెచ్చరించారు. బుధవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెలలో కోటబొమ్మాళి, కవిటి, ఎచ్చెర్ల, జేఆర్ పురం, శ్రీకాకుళం రూరల్, రాజాం ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవించాయన్నారు. ఇందుకు కారణాలను తనకు నివేదించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించిన కొంతమందిపై ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సైబర్ నేరాలకు అధిక మంది బలవుతున్నారని తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులపై తక్షణమే విచారణ పూర్తిచేయాలని, రికవరీపై పూర్తిగా దృష్టి సారించాలని ఎస్పీ స్పష్టంచేశారు.

800 కేసులు రాజీ చేయాలి ..

ఈ సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తి శ్యామలాదేవి మాట్లాడుతూ సెప్టెంబరు 9న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌లో కనీసం 800 కేసుల వరకు రాజీ కుదర్చాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రైవేట్ వాహనాలు నిలుపుదల చేస్తున్నారని ఆర్టీసీ డిపో మేనేజర్లు అరుణ కుమారి, ఢిల్లీశ్వరరావు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.

విశ్రాంత హోంగార్డుకు రూ. 2.3లక్షల వితరణ ..

విశ్రాంత హోంగార్డు పి.మహేంద్రబాబుకు జిల్లాలోని హోంగార్డుల తమ ఒకరోజు వేతనం రూ.2.3లక్షలను వితరణ ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆయనకు ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ షేక్‌షరీనాబేగం, పీపీ మల్లిబాబు, డీఎస్పీలు భార్గవరావునాయుడు, వివేకానంద, చంద్రబాబు, వేణుగోపాలరావు, కృష్ణమూర్తి, సైబర్‌క్రైం సీఐ సత్యనారాయణ, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ త్రివిక్రమవర్మ, పాల్గొన్న అధికారులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు

'అన్ని మతాల్లోనూ డేరా బాబాలున్నారు'

టెక్కలి: అన్ని మతాల్లోనూ డేరా బాబాలున్నారని మేధావుల ఫోరం టెక్కలి శాఖ అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాబాల జిమ్మిక్కులు, లీలలను, మహిమలను ప్రజలు నమ్ముతున్నంత కాలం ఈ ఆధునిక బాబాలు పుట్టుకొస్తుంటారని తెలిపారు. తమను దైవాంశ సంభూతులుగా నమ్మించి అసాంఘిక కోరికలు తీర్చుకుంటున్నారని, వారి పాపాలు పండిన రోజున జైలుపాలు అవుతున్నారని అన్నారు. మూఢాచారాలు నమ్మినంత కాలం బాబాలు పుట్టుకొస్తారన్నారు. మేధావులు మేల్కొని మూఢనమ్మకాల నుంచి ప్రజల్ని కాపాడి మానవ జీవన వ్యవస్థకు మూలాధారం జన్యువలని ప్రబోధించాలని కోరారు.

1,600 హెక్టార్లలో నీట మునిగిన వరి


టెక్కలి: ముంపునకు గురైన పంట పొలాలు


సంతబొమ్మాళి: రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్


నందిగాం: పాలవలసలో నీట మునిగిన పొలాలు

● నివేదిక సిద్ధం చేసిన అధికారులు

టెక్కలి: అల్పపీడన ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో వ్యవసాయ శాఖ టెక్కలి సబ్‌డివిజన్ పరిధిలో 1,600 హెక్టార్లలో వరి పంట ముంపునకు గురయ్యింది. సోమ, మంగళవారాల్లో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడంతో గెడ్డలు, వాగులు పొంగిపొర్లడంతో అనేక ప్రాంతాల్లో పొలాలు నీట మునిగాయి. సంతబొమ్మాళి మండలం పరిధి కోటపాడు, కాశీపురం, బృందావనం, కస్పానౌపడ, మేఘవరం, మరువాడల్లో సుమారు 600 హెక్టార్లు, నందిగాం మండలంలోని హర్షబాడ, నందిగాం, ఆనందపురం, మాదిగాపురం, పోలవరం, బెజ్జిపల్లి, లక్ష్మింపురంలో 130, పాతపట్నం మండలంలోని సీది, బూరగాంతో పాటు కుమ్మగెడ్డ వరద తీవ్రంగా రావడంతో 800, టెక్కలి మండలంలోని సింగుమహంతిపేట, జెండాపేట, నర్సింగపల్లి తదితర ప్రాంతాల్లో 70 హెక్టార్లు ముంపునకు గురయ్యాయి. ఈ మేరకు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు రోణంకి రవిప్రకాష్ కలెక్టర్‌తో పాటు వ్యవసాయ శాఖ జేడీకి సమాచారం అందించారు. ఎక్కడైతే ఉడిచిన పంట పూర్తిగా పోతుందో ఆ ప్రాంతంలో శతశాతం సబ్సిడీతో విత్తనాలు రైతులకు అందించాలని కలెక్టర్ ఆదేశించడంతో మరోసారి క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు వివరాలు సేకరించే పనిలో పడ్డారు. బుధవారం ఎండ ప్రభావం కనిపించడంతో పలుచోట్ల రైతులకు ఊపిరి వచ్చినట్లయ్యింది. పొలాల నుంచి నీరు తగ్గితే తప్ప ఏమేరకు నష్టం జరిగిందో రైతులు లెక్క చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ముంపునకు గురైన ప్రాంతాల్లో అధికార, రాజకీయ నాయకులు పర్యటిస్తూ రైతులను ఆదుకుంటామని భరోసా కల్పిస్తున్న వేళ నీట మునిగిన పంట పొలాల రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన తహసీల్దార్

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ, మర్రిపాడు ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను తహసీల్దార్ బి.రామారావు బుధవారం పరిశీలించారు. మొత్తం వరి పంట పొలాలు వరద నీటిలో చిక్కుకున్నాయని, వేలాది రూపాయలు నష్టపోతున్నామని రైతులు ఆయనకు తెలిపారు. తంపరకు ఆనుకొని అక్రమ రొయ్యల సాగు వలనే ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముంపు పరిస్థితిని కలెక్టర్‌కు నివేదిస్తామని, అక్రమ రొయ్యల చెరువులు తొలగిస్తామని తహసీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు.

నీటిలోనే పంట పొలాలు

పాలవలస(నందిగాం): భారీ వర్షాలకు నరేంద్రపురం పంచాయతీ పరిధి పాలవలసలోని పంటపొలాలు నీటిలోనే ఉన్నాయి. పొలాల గట్లు కొట్టుకుపోవడంతో రైతులు కలవరపడుతున్నారు. బెజ్జిపల్లి వెళ్లే మార్గంలోని సండెమ్మగెడ్డ నీటి ప్రవాహం ఇంకా తగ్గకపోవడంతో గ్రామస్థులకు అవస్థలు తప్పడం లేదు. దీంతో వారంతా వ్యయప్రయాసలకు ఓర్చి చుట్టూతిరిగి నందిగాం చేరుకోవాల్సి వస్తోంది. ఉయ్యాలపేట, గొల్లూరు, మాదిగాపురం, ఆనందపురం తదితర గ్రామాల్లో పొలాల్లో ఇంకా నీరు ఉంది.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం


బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

లింగాలవలస(టెక్కలిటౌన్): టెక్కలి మండలంలోని లింగాలవలస ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఉమ, కళావతి, అప్పారావును బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయిని ఎం.అనూరాధ ఆధ్వర్యంలో బదిలీ ఉపాధ్యాయులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నారాయణరావు, భాస్కరరావు, రోణంకి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చేనుకు వేపపిండి శ్రేయస్కరం



దిమ్మిడిజోలలో పొలంపిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు

దిమ్మిడిజోల(నందిగాం): వరి పంటలో వేపపిండి వినియోగిస్తే శ్రేయస్కరమని ఎంపీఈవోలు రాజేష్, హారతి, కవిత అన్నారు. బుధవారం వారు మండలంలోని దిమ్మిడిజోల, సవరరాంపురం, సవరనీలాపురం గ్రామాల్లో పొలంపిలుస్తోంది నిర్వహించి మాట్లాడారు. 25 కిలోల వేపపిండి బస్తాను రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. దీన్ని పంటలో ఏ దశలో వేసినా ప్రయోజనమేనని చెప్పారు. వేపపిండితో చేనుకు సేంద్రియ పదార్థం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో గాలికుంటు వ్యాధి దూరం


పశువులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

లక్ష్మింపురం(సంతబొమ్మాళి): వ్యాక్సిన్‌తో గాలికుంటు వ్యాధిని పశువులకు దూరం చేయవచ్చునని సంతబొమ్మాళి పశువైద్యాధికారి లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన లక్ష్మింపురంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు. గాలికుంటు వ్యాధి ఎంతో ప్రమాదమని, దీన్ని నివారించేందుకే ఏటా వ్యాక్సిన్ వేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రైతు తమ పశువులకు ఈ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా 147 పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్ వేశారు.

'ఇంకుడు గుంతల తవ్వకాల్లో కిష్టుపురం ఆదర్శం'

కిష్టుపురం(కోటబొమ్మాళి): ఇంకుడు గుంతల తవ్వకాల్లో కిష్టుపురం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో జి.హరిప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన కిష్టుపురంలో ఇంకుడు గుంతలను పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఇంటా వినియోగించే నీరు వృథగా పోకుండా ఇంకుడు గుంతలోనే పడేలా నిర్మించుకోవడంలో కిష్టుపురం ప్రథమ స్థానంలో ఉందన్నారు. దీని వలన భావితరాలకు నీటి సమస్య ఉండబోదని చెప్పారు. అన్ని గ్రామాల్లోనూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేయాలన్నారు.

'పాఠశాలల్లో సరస్వతీదేవి విగ్రహాలు నెలకొల్పాలి'


సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దొర

జర్జంగి(కోటబొమ్మాళి): అన్ని పాఠశాలల్లోనూ సరస్వతీదేవి విగ్రహాలు నెలకొల్పాలని విశ్రాంత ఏసీటీవో హెచ్.ఎల్.ఎన్.దొర అన్నారు. గ్రామానికి చెందిన అన్నెపు గిరిధరరావు, జగదీశ్వరరావు, మోహనరావు వారి తండ్రి అన్నెపు నర్సింహులు జ్ఞాపకార్థం జర్జంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి పాలరాతి విగ్రహాన్ని దొర ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలోకి విద్యార్థి వచ్చిన వెంటనే నమస్కరించాల్సింది సరస్వతీదేవినేనని అన్నారు. అందువల్ల ఆమె విగ్రహాలను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన ఈ పాఠశాల నుంచి బదిలీ అయిన ఎస్.రవికుమార్, ఎ.జగదీశ్వరరావు, పి.వెంకటరమణ, బి.చిరంజీవి, ఉద్యోగ విరమణ చేసిన కుసుమూరి రామారావును సన్మానించారు. పాఠశాలలో తరగతికి ఇద్దరు చొప్పున ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను, ఉపాధ్యాయులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.చంపారాణి, సర్పంచ్ అన్నెపు తులసీబాయి, మాజీ సర్పంచ్ అన్నెపు రామారావు, విగ్రహదాత గిరిధరరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ సేవలు నిల్

● మంత్రి దత్తత గ్రామంలోనూ అదే పరిస్థితి


బీఎస్ఎన్ఎల్ సెల్ సేవలకు దూరంగా బన్నువాడ

బన్నువాడ(టెక్కలి): ఒకపక్క ప్రైవేట్ సెల్ సంస్థలు రోజురోజుకీ దూసుకుపోతుంటే ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ సెల్ సేవలు మాత్రం నీరశించిపోతున్నాయి. మండలంలో పలు గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు లేక వినియోగదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. దీంతో ప్రైవేట్ సెల్ సేవలపైనే ఆధారపడాల్సి వస్తోంది. టెక్కలికి ఏరియల్ వ్యూలో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు కూడా బీఎస్ఎన్ఎల్ సెల్ సేవలు అందుబాటులో లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జియో, ఎయిర్‌టెల్, ఐడియా, వొడా తదితర ప్రైవేట్ సంస్థలు 4జీ సేవలు అందిస్తుంటే బీఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ అందుబాటులో లేకపోవడం చూస్తుంటే నిర్లక్ష్యం ఎలా ఉందో తెలుస్తోంది. రెండువేలు జనాభా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ సేవలు అందిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ స్థాయిలో సేవలు ఉండడం లేదు. మంత్రి అచ్చెన్నాయుడు దత్తత తీసుకున్న మండలంలో బన్నువాడ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సేవలు పూర్తిగా అందుబాటులో లేవు. ఇక రాధావల్లభాపురం, పోలవరం వంటి గ్రామాలకు సైతం బీఎస్ఎన్ఎల్ సెల్ సిగ్నల్స్ అందుబాటులో లేని పరిస్థితి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నిరాశకు గురవుతున్నారు. పార్లమెంట్ సభ్యుడు రామ్మోహన్‌నాయుడు చొరవతీసుకుని మండలంలో బీఎస్ఎన్ఎల్ సెల్ సేవలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని మండలంలో పలు గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థిని మృతి కేసులో నిందితుడి అరెస్ట్

పాతపట్నం: మండల పరిధి పెద్దలోగిడి ఎస్టీ కాలనీకి చెందిన విద్యార్థిని అగదాల పార్వతి మృతి కేసులో నిందితుడు బాలి రాజారావు ఎలియాస్ బుజ్జిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం.హరికృష్ణ తెలిపారు. గంగువాడ గ్రామానికి చెందిన నిందితుడిని శ్రీకాకుళం జిల్లా కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు.

యువతి ఆచూకీ లభ్యం

పాతపట్నం: మండల పరిధి సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన మిస్సింగ్ కేసులో యువతి తంప కళ్యాణి ఆచూకీ తెలిసినట్లు ఎస్ఐ ఎం.హరికృష్ణ తెలిపారు. గత ఏడాది నవంబరులో మిస్సింగ్ కేసు నమోదుకాగా బుధవారం తన స్నేహితుడిని వివాహం చేసుకొని వచ్చిందని, కుటుంబ సభ్యులకు అప్పగించామని చెప్పారు.

వనితా కార్డులపై ప్రచారం

బోరుభద్ర(సంతబొమ్మాళి): ఆర్టీసీ ప్రవేశపెట్టిన వనితా కార్డులపై ప్రజలకు అవగాహన కల్పించామని టెక్కలి డిప్యూటీ ట్రాఫిక్ సూపరింటెండెంట్ నాగయ్య తెలిపారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: వివేకం
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: జయ జానకి నాయక
అనుపమ	: వివేకం

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

వంగర: ఉపాధి హామీ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా పనిచేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎన్టీవీ ప్రసాదరావు అన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఫీల్డ్ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని సూచించారు. నాటిన మొక్కల రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారిని భాగస్వాములు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈసీ, టీఏలతో పాటు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో ప్రయోజనం


పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈవో

వంగర: ఫిజియోథెరపీతో శారీరకంగా ఎదుగుదల కనిపిస్తుందని ఎంఈవో వై.దుర్గారావు అన్నారు. స్థానిక ఎమ్మార్సీలో బుధవారం ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్యుడు శ్రీనివాసరావు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులకు మనోధైర్యం కలిగించాలని కోరారు. చిట్టిచేతులు, చిన్నారి రాతలు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు పాటిస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఐఈడీ ఉపాధ్యాయులు లక్ష్మంనాయుడు, సంగోజి తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో మరుగుదొడ్ల వివరాల సేకరణ

వీరఘట్టం: అన్ని గ్రామాల్లో రెండు రోజుల్లో మరుగుదొడ్ల వివరాలు సేకరించే కార్యక్రమం పూర్తి చేస్తామని ఎంపీడీవో ఎం.చంటిబాబు అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ఇంతవరకు 68 శాతం సర్వే జరిగిందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని కార్యదర్శులను ఆదేశించామని, తాగునీటి సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలకు సిద్ధంకండి


మాట్లాడుతున్న కృష్ణమూర్తి

వీరఘట్టం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, వాటిపై పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.కృష్ణమూర్తి కోరారు. స్థానిక గాంధీ పార్క్‌లో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ధరల నియంత్రణకు చర్యలు చేపట్టడం లేదన్నారు. గుజరాత్‌లో ప్రజలు వద్దన్న వినాశకర అణు విద్యుత్ ప్లాంట్‌ను కొవ్వాడలో పెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారని, దీనిని వ్యతిరేకించాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి వై.గేయమూర్తి, గిరిజన సంఘం నాయకులు వి.నాగరాజు పాల్గొన్నారు.

సిబ్బందీ లేరు.. ల్యాబ్‌లూ లేవు!

● కళాశాల ఏర్పడి ఆరేళ్లు ● రెగ్యులర్ లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ లేక ఇక్కట్లు ● ఇదీ జూనియర్ కళాశాలల తీరు!


రాజాం బాలికల జూనియర్ కళాశాల

రాజాంరూరల్: ఆరేళ్ల కిందట జిల్లాలో నాలుగు జూనియర్ కళాశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. అయితే నేటికీ రెగ్యులర్ సిబ్బందిని నియమించక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజాం, ఎచ్చెర్ల మండలం కొయ్యాం, ఎల్ఎన్‌పేట, జి.సిగడాం మండలాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసింది. ఈ కళాశాలల్లో ప్రిన్సిపాల్‌తో పాటు 11 మంది లెక్చరర్లు, యూడీసీ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాల్సి ఉన్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసు కోకపోవడంతో కాంట్రాక్ట్ సిబ్బందితోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలు కళాశాలల్లో ప్రిన్సిపాల్‌గా వ్యవహస్తున్నవారే రికార్డులు తయారు చేయాల్సిన దుస్థితి.. రాజాంలో బాలికల కళాశాల ఏర్పాటు చేశారు. అప్పటి మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ కృషి మేరకు కళాశాల మంజూరైంది. అయితే రెగ్యులర్ సిబ్బంది లేకపోవడంతో ప్రిన్సిపాల్ పి.రాజేశ్వరి అన్ని విధులు నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలలో ప్రస్తుతం 420 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ప్రతి ఏటా 80 నుంచి 85 శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకుంటున్నా రెగ్యులర్ లెక్చరర్లను నియమించకపోవడంతో ఇబ్బంది తప్పడం లేదు.

సైన్స్ ల్యాబ్‌లు లేక అవస్థలు..

కళాశాలల్లో సైన్సు ప్రాక్టికల్స్‌కు అవకాశం లేకపోవడంతో ఇతర కళాశాలలకు వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతి ఏటా బాలికల కళాశాల విద్యార్థినులు ప్రాక్టికల్స్ చేయాల్సి వస్తోంది. ప్రాక్టికల్స్‌కు సంబంధించి ల్యాబ్ గదులు నిర్మించినా అవసరమైన పరికరాలు మంజూరు చేయకపోవడంతో ఇబ్బందిగానే ఉందని ప్రిన్సిపాళ్లు చెబుతున్నారు. ప్రతి ఏడాది బయట కళాశాలలకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లెక్చరర్లు, సిబ్బంది నియామకంతో పాటు ల్యాబ్‌లను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక కళాశాల విద్యార్థినులు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

కొత్తగా మంజూరైన కళాశాలలకు రెగ్యులర్ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. కళాశాలలు ఏర్పాటైన నాటి నుంచి భర్తీ కాని విషయం వాస్తవమే.. కాంట్రాక్ట్ లెక్చరర్లు, నా న్‌టీచింగ్ కాంట్రాక్ట్ సిబ్బందితోనే కళాశాలల నిర్వహణ జరుగుతోంది. సైన్సు ల్యాబ్‌ల మంజూరుకు చర్యలు తీసుకుంటాం.

-సత్యనారాయణ, ఇన్‌చార్జి డీవీఈవో, శ్రీకాకుళం

రెగ్యులర్ సిబ్బంది లేక ఇబ్బంది



రెగ్యులర్ సిబ్బందిని నియమించకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాంట్రాక్ట్ లెక్చరర్లు, నాన్‌టీచింగ్ స్టాఫ్ ఆరేళ్ల నుంచి పనిచేస్తున్నారు. ఉన్నంతలో విద్యార్థినులకు మెరుగైన విద్యను అందించి మంచి ఫలితాలు సాధనకు కృషి చేస్తున్నాం.

-పి.రాజేశ్వరి, బాలికల కళాశాల ప్రిన్సిపాల్

260 మందికి వైద్య పరీక్షలు

శంభాం (సీతంపేట): కుసిమి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శంభాం గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 260 మంది రోగులకు శ్రీకాకుళం గొల్వి ఆసుపత్రి వైద్యాధికారులు గౌతమి, మదనిక, జెమ్స్ ఆసుపత్రి నుంచి చందన, కుసిమి పీహెచ్‌సీ వైద్యాధికారి గణపతిరావు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రకాశరావు, మేనేజర్ శ్రీను, వైద్యమిత్ర కె.రాజశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించండి

వీరఘట్టం: చౌకధరల డిపో డీలర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తహసీల్దార్ ఎంవీరమణ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయ ఆవరణలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. మీ ఇంటికి-మీ రేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల 5లోగా దివ్యాంగులైన కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. తూనికలు, కొల తల విషయంలో ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో సీఎస్‌డీటీ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపైనే పశువులు..


ప్రధాన రహదారిపై సంచరిస్తున్న పశువులు



చిత్రాల్లో చూస్తున్నారుగా.. రాజాం పట్టణంలో ప్రధాన మార్గాలలో పశువుల సంచారం ఎక్కువగా ఉంటోందన డానికి ప్రత్యక్ష ఉదాహరణ.. పశువులు రోడ్లపైనే నివాసం ఏర్పాటు చేసుకుంటున్నా యి.. రాత్రనక, పగలనక రోడ్లపైనే సంచరిస్తున్నప్పటికీ నగర పంచా యతీ అధికారులు పట్టించుకోవడం లేదు.. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండడమే కాకుండా రోడ్లన్నీ పశు వ్యర్థాలతో నిండిపోతున్నాయి.. దీంతో బాటసారులు ఒక్కోసారి జారిపడి గాయపడిన సందర్భాలూ లేకపోలేదు.. సంబంధిత యజమానులు పశువులను రోడ్లపైనే విడిచిపెట్టకుం డా అధికారు లు చర్యలు చేపట్టాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు..

-రాజాం రూరల్

శునకాలు సైతం..!


సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద కుక్కల గుంపు

పట్టణంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి... చిన్న వీధుల నుంచి ప్రధాన మార్గాల్లో సైతం గుంపులుగా తయారై సంచరిస్తూ బాటసారులను, వాహన చోదకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.. కార్యా లయాలు, ఏటీఎంలు, వీధులు ఎక్కడపడితే అక్కడే తిష్టవేసి ప్రజలపై ఒక్కోసారి దాడి చేసి గాయపరుస్తున్నాయి.. దీంతో ఎప్పుడు ఎవరు గాయాల పాలవుతారో తెలియని పరిస్థితి నెలకొంటోంది.. కుక్కలను నియంత్రించేందుకు నగర పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

- రాజాం అర్బన్

సకాలంలో ఎవెన్యూ ప్లాంటేషన్ పనులు


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ రమణమ్మ

సీతంపేట: వెలుగు ఆధ్వర్యంలో చేపడుతున్న ఎవెన్యూ ప్లాంటేషన్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఉపాధి హామీ ఏపీడీ గార రమణమ్మ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వెలుగు ఏపీఎంలు, కోఆర్డినేటర్‌లు ఏపీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం కురుస్తు న్న వర్షాల కారణంగా మొక్కలు నాటే కార్యక్రమం చురుకుగా చేపట్టా లన్నారు. వచ్చే నెల 15లోగా మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయా లన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ముమ్మరం చేయాలని సూచించారు. 6,301 మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యం కాగా 4,906 నిర్మించేందుకు అంచనాలు తయారు చేశామన్నారు. 2,500 మరుగుదొడ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 503 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించార న్నారు. మండలంలో 600 ఎకరాల్లో హార్టికల్చర్ పనులు చేపట్టేందుకు క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. 78 ఎకరాల్లో ప్లాంటేషన్ పనులు పూర్తి చేసినట్టు చెప్పారు. ఈసమావేశంలో ఎంపీడీవో రాధాకృష్ణన్, వెలుగు డీపీఎం నారాయణరావు, ఏపీఎం ఉషశ్రీ, ప్రసాదరావు, ఏపీవోలు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ మాజీ అధ్యక్షుడి మృతిపై సంతాపం

శ్రీకాకుళం సిటీ: గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు నటుకుల వెంకటసుబ్బారావు ఆకస్మిక మృతిపై జిల్లా గ్రంథాలయసంస్థ ఉద్యోగుల సంఘం సంతాపం ప్రకటించింది. ఆయన 1981 నుంచి 86 వరకూ ఆధ్యక్షుడుగా పనిచేసి సంస్థ అభివృద్ధికి ఎంతగానే కృషిచేయారని కొనియాడారు. ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ రమణమూర్తి, రాష్ట్ర సంఘం ప్రతినిధి జి.గోవిందరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఉగ్రసేను, రాష్ట్ర కార్యదర్శి కాళ్ల రాజు, ఇతర ఉద్యోగులు వెంకటసుబ్బారావు కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు.


అడుగుకో గోతి దర్శనమిస్తున్న దృశ్యం

ఇలా ఉంటే..!

బలగ నుంచి చాపురం పంచాయతీ సిద్ధిపేట రహదారిలో వరం కాలనీ వద్ద రహదారులు పూర్తిగా పాడయ్యాయి. వర్షాలు లేనప్పుడు గోతులుగా, వర్షాలు పడినప్పుడు చెరువుల మాదిరిగా తయారై వాహనదారులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారు.

-శ్రీకాకుళం సిటీ


చెరువును తలపిస్తున్న దృశ్యం

నగరంలో రిజర్వ్ స్థలాలను పరిరక్షించండి

నగరపాలక సంస్థ కమిషనర్ శోభను కోరిన బీజేపీ నేతలు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరాన్ని పూర్తిస్థాయిలో బహిరంగ మలమూత్రవిసర్జన రహిత నగరంగా, సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు నగరపాలక సంస్థ కమిషనర్ పీఏ శోభను కోరారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు పూడి తిరుపతిరావు, నగర పార్టీ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వరరావు తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. నగరానికి తాగునీరు సరఫరాచేస్తున్న శాంతినగర్‌కాలనీ సమీపంలో ఉన్న ఊటబావులవద్ద ప్రతిరోజు వందలాదిమంది నాగావళినదిలో మలవిసర్జనచేసి కలుషితం చేస్తున్నారని... అక్కడ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలని కోరారు. ఆక్రమణలను గురౌతున్న కార్పొరేషన్ రిజర్వ్‌స్థలాలను పరిరక్షించాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్ళ కు తలొగ్గకుండా వెంటనే ఆక్రమణలు తొలగించాలన్నారు. పీఎన్‌కాలనీలో రహదారులపై అక్రమంగా బ డ్డీలు ఉన్నా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కమిషనర్ స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బీజేపీ నేతలు రెడ్డి భాగ్యలక్ష్మి, దుప్పల రవీంద్రబాబు, అట్టాడ రవిబాబ్జి, సంపతిరావు రమణమూర్తి తదితరులు ఉన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

కళాశాల వసతిగృహాన్ని ప్రారంభించండి

● ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్

● కలెక్టరేట్ ఎదుట నిరసన

శ్రీకాకుళం సిటీ: నగరంలో వెనుకబడిన తరగతుల (బీసీ) కళాశాల వసతిగృహాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కనకారావు మాట్లాడుతూ కళాశాలలు తెరిచి సుమారు 80 రోజులు కావస్తున్నా నేటికీ కళాశాల వసతిగృహాన్ని తెరవకపోవడం అన్యాయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు 50 నుంచి 100 కిలోమీటర్ల దూరం నుంచి చదువు కోసం నగరానికి వస్తున్నారని.... రోజుకు బస్‌చార్జీలు రూ. 100 నుంచి 200 వరకు ఖర్చవుతున్నాయని వివరించారు. ఇదే విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కాలయాపన చేస్తున్నారే తప్ప చర్యలు లేవని మండిపడ్డారు. అధికారులు వెంటనే స్పందించి హాస్టల్‌ను ప్రారంభించాలని..లేకుంటే ఆందోళన ఉధృతంచేస్తామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు టి.రాజశేఖర్, నాయకులు ధర్మారావు, అప్పన్న, రమేష్, అరవింద్, జి.వెంకటేష్. బి.నారాయణరావు, ఎన్‌రాజు పాల్గొన్నారు.

కాకినాడలో టీడీపీ విజయం తథ్యం

శ్రీకాకుళం సిటీ: కాకినాడలో నంద్యాల తరహాలో టీడీపీ చారిత్రాత్మక విజయం సాధించబోతోందని నగర టీడీపీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోలింగ్ సరళిని బట్టి ఇప్పటికే కాకినాడ కార్పొరేషన్‌లో టీడీపీ విజయం ఖరారైందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీచేసిన అభివృద్ధి, చంద్రబాబు అందిస్తున్న సమర్థపాలనే గెలిపించిందన్నారు. వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా, కుట్రలు పన్నినా టీడీపీని అడ్డుకునే స్థాయిలో లేదన్నారు. టీడీపీ అభివృద్ధి ముందు వైసీపీ నిలబడలేదన్నారు. నంద్యాల ఫలితాన్ని గుణపాఠంగా తీసుకొని ప్రతిపక్ష పాత్ర ఇకనుంచైనా సమర్థవంతంగా పోషించాలని సూచించారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి చంద్రబాబు బాటలోనే పయనిస్తూ అవినీతి లేని అభివృద్ధి దిశగా పయనిస్తున్నారన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.

ఘనంగా కేఆర్ స్టేడియం గణనాథుడి నిమజ్జనం

● హాజరైన క్రీడాకారులు, కోచ్‌లు

శ్రీకాకుళం సిటీ: నగరంలో కోడిరామ్మూర్తి స్టేడియం నిర్మాణం పూర్తికావాలని ఆకాంక్షిస్తూ స్టేడియంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమం బుధవారం రాత్రి అంగరంగవైభవంగా జరిగింది. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ నేతృత్వంలోని క్రీడాకారులు, కోచ్‌లు, ఇతర క్రీడా సంబంధిత వ్యక్తులు గతేడాది నుంచి స్టేడియంలో విగ్రహం ఏర్పాటుచేసి వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్టేడియం ఆధునీకరణ పనులు ఎటువంటి విఘ్నాలులేకుండా పూర్తికావాలని గణేషుని పూజిస్తూ మంచి ఆశయంతో చేపట్టిన ఈ ఉత్సవాల్లో పెద్దఎత్తున క్రీడాకారులు భాగస్వాములయ్యారు. బలగ సమీపంలో మిర్తిబట్టిలో నిమజ్జన కార్యక్రమం పూర్తిచేశారు.


స్టేడియంలో క్రీడాకారుల సందడి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నేత్రదానంపై విద్యార్థులకు అవగాహన

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో...

శ్రీకాకుళం సిటీ: రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రెల్లివీధి రవీంద్రభారతి పాఠశాలలో 32వ నేత్రదాన పక్షోత్సవాల అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు జూనియర్ రెడ్‌క్రాస్ నమోదుకార్యక్రమం చేపట్టారు. చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, గ్లోబల్ వార్మింగ్, వాననీటి సంరక్షణ, పచ్చదనం-పరిశుభ్రత, ఆరోగ్యంపై రెడ్‌క్రాస్ అధ్యక్ష, కార్యదర్శులు పి.జగన్మోహనరావు, బి.మల్లేశ్వరరావు అవగహన కల్పించారు. నేత్ర వ్యాధులపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నేత్రదానం మహోన్నతమైనదన్నారు. తాము చనిపోయినా మరో ఇద్దరికి చూపు కల్పించవచ్చన్నారు. నేత్రదానం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అపోహలను తొలగించే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. రవీంద్రభారతి స్కూల్ డీన్ ఎస్.నాగరాజు, ప్రిన్సిపాల్ కె.ఉత్తమకుమార్, డీఐ ఎస్.రమేష్, రెడ్‌క్రాస్ సిబ్బంది సీహెచ్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార ఘటనపై విచారణ చేపట్టండి

కలెక్టరేట్: కర్నూలు జిల్లాలో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడి చంపిన సంఘటనపై న్యాయ విచారణ చేయాలని చిరుదివ్వె చైతన్య ఫౌండేషన్, యువ భారత్ ఇంటర్నేషనల్ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డి.హరిక్రిష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు లేఖ రాశారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు వ్యవహరిస్తున్న తీరుతో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపార సంస్థలుగా మారడం వల్లే ఈ పరిస్థితి దాపురిస్తోందని ఆరోపించారు. ఉన్నత విద్యతో పిల్లల భవిష్యత్ బాగుపడుతుందనుకున్న తల్లిదండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్నారని దుయ్యబట్టారు. విద్యాసంస్థల నిలువు దోపిడిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూలు ఘటనపై రిటైర్డు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

సీపీఎస్‌తో ఉద్యోగులకు నష్టం

ఎన్జీవో నేత పురుషోత్తంనాయుడు

శ్రీకాకుళం సిటీ: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని ఎన్జీవో సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు, జిల్లా జేఏసీ అధ్యక్షుడు హనుమంతు సాయిరాం పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళంలో విలేఖర్లతో మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిలియన్ మార్చ్‌లో జిల్లాలో ప్రతిఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2004 తరువాత ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరినవారికి సీపీఎస్ అమలుచేస్తున్నారని...ఈ ఉద్యోగులకు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారికి ఆర్థిక భరోసా లేదని, డెత్, రిటైర్‌మెంట్ గ్రాడ్యుటీ వర్తింపజేయడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణ సంస్కరణల్లో భాగంగా సీపీఎస్ విధానాన్ని తీసుకువచ్చి ఉద్యోగులను అభద్రతకు గురిచేయడం సరికాదన్నారు. ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ వ్యతిరేకమైన సామాజిక భద్రతలేని సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని తిరిగి అమలుచేసేవిధంగా అందరూ ఉద్యమించాలన్నారు. ఎన్జీవో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు కూడా ఉన్నారు.

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్ - కమిషనర్ -	9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్ -	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి -	9849906972
జి.వేంకటేశ్వరరావు - ఇంజనీర్ -	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్ -	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి -	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి -	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్ -	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	9849908966

ఆంధ్రజ్యోతి 5 టెక్కలి
గురువారం 31 ఆగస్టు 2017
। టెక్కలి । కోటబొమ్మాళి । సంతబొమ్మాళి । నందిగాం

'మోదీ, అమిత్‌షా జోడీకి తిరుగులేదు'

టెక్కలి: బీజేపీ పట్ల రోజురోజుకి ప్రజలు ఆకర్షితులవుతున్నారని, ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా జోడీకి తిరుగులేదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బడే రెడ్డిబాబు అన్నారు. బుధవారం ఆయన రావివలసలో మాట్లాడారు. ప్రపంచ దేశాలతో భారతదేశం అభివృద్ధి చెందుతుందంటే అది మోదీ ప్రత్యేకతన్నారు హనుమంతు ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రజల భవిష్యత్‌కు ప్రణాళిక ఉండేలా మోదీ, అమిత్‌షా నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నడుపూరి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మణిబాబు, జీరు రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ మహరాజ్‌కీ జై...

టెక్కలిటౌన్: వినాయక పంచరాత్రులు ముగియడంతో పట్టణంలో పలు కూడళ్లలో ఏర్పాటుచేసిన విగ్రహాలను బుధవారం నిమజ్జనం చేశారు. ఆయా మండపాల నిర్వాహకులు భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. సినీగీతాలకు నృత్యాలు చేస్తూ పట్టణంలో సందడి చేశారు. గోపీనాథపురం, పాతబస్టాండ్, కచేరివీధి, గొల్లవీధి, చిన్నబజారు, రెడ్డికవీధి, ఇందిరాగాంధీ కూడలిలో ఉన్న వినాయక విగ్రహాలకు నిమజ్జనం చేశారు.

నందిగాంలో...

నందిగాం: మండల కేంద్రం నందిగాంతో పాటు స్వామిపేట గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. నందిగాం బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన భారీ మట్టి వినాయకుడ్ని గ్రామ వీధుల్లో మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక పూడిచెల్లెమ్మ కోనేరులో నిమజ్జనం చేశారు. స్వామిపేటలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామి చెరువులో నిమజ్జనం చేశారు.



టెక్కలి: నిమజ్జనానికి వినాయక విగ్రహాన్ని తీసుకువెళుతున్న భక్తులు



సంతబొమ్మాళి: ఆకట్టుకున్న వేషధారణ

బోరుభద్రలో...

బోరుభద్ర(సంతబొమ్మాళి): బోరుభద్రలో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వైశ్యవీధి, ఎస్సీ వీధి, దమ్మలవీధి, రజకవీధి, బీసీ హాస్టల్ వీధితోపాటు విశాఖ డెయిరీ ఏర్పాటుచేసిన విగ్రహాలను మేళతాళాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పగటివేషాలతో సందడి చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంతబొమ్మాళి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

'బాధ్యతగా పనిచేస్తే గౌరవం పెరుగుతుంది'



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

రావివలస(టెక్కలి): విద్యార్థులకు బాధ్యతతో చదువు చెప్పే ఉపాధ్యాయులు గౌరవం లభిస్తుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు అన్నారు. బుధవారం ఆయన రావివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సన్మాన సభలో మాట్లాడారు. సంతబొమ్మాళి జడ్పీటీసీ సభ్యురాలు లమ్మత లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి మెలకువలు నేర్పే ఉపాధ్యాయులు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు యు.శ్రీహరి, శేషగిరి, ఆర్.రమేష్‌కుమార్, టి.భాస్కరరావును దుశ్శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడే జగదీష్, ఎంపీటీసీ సభ్యుడు నర్సు కృష్ణారావు, హెచ్ఎం మాధురి, స్కూల్ కమిటీ చైర్మన్ వి.మన్మధరావు, హార్కోస్ కంపెనీ మేనేజర్ నాయుడు, ఉపాధ్యాయులు పద్మనాభరావు, నారాయణమూర్తి, అలివేణి, భాస్కరరావు, మోహిని, కమలకుమారి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముళ్ల చెట్లు తొలగింపు

అంజనాపురం(టెక్కలి): టెక్కలి పంచాయతీ పరిధి అంజనాపురం, సవరగోపాలపురం రహదారిలో తుప్పలను పంచాయతీ యంత్రాంగం బుధవారం తొలగించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలకు రహదారి సౌకర్యం మెరుగుపడింది. నిత్యం వందలాదిమంది గిరిజనులు ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రోడ్డుకు ఇరువైపులా తుమ్మచెట్లు పెరిగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు కలిగేవి. దీంతో పంచాయతీ యంత్రాంగం జేసీబీతో ముళ్ల చెట్లు తొలగించింది.



ముళ్లచెట్లు తొలగిస్తున్న దృశ్యం

'విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట'



పెద్దసానలో విద్యార్థులకు స్టీల్‌ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పెద్దసాన(టెక్కలి): ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తోందని సర్పంచ్‌లు కోత చారుమతి, బడే జగదీష్ అన్నారు. బుధవారం వారు టెక్కలి మండలంలో పెద్దసాన, రావివలస పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దసాన ప్రధానోపాధ్యాయుడు డి.ఎ.స్టాలిన్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ చమళ్ల వనజాక్షి, పంచాయతీ కార్యదర్శి గనియా విష్ణు, రావివలస జడ్పీ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.గణపతిరావు, మాధురి, విద్యా కమిటీ చైర్మన్ రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలపేటను సందర్శించిన అధికారులు

ఉయ్యాలపేట(నందిగాం): నందిగాం మండలంలోని లోతట్టు ప్రాంతమైన ఉయ్యాలపేటను బుధవారం రెవెన్యూ అధికారులు సందర్శించారు. సీతానగరం సమీపంలోని సండెమ్మగెడ్డ దిగువన రొయ్యల చెరువుల కారణంగా కాలువల చిన్నబోయి పంట నీటి పాలయ్యిందని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంతబొమ్మాళి తహసీల్దార్ బి.రామారావు, నందిగాం ఉపతహసీల్దార్ వి.లక్ష్మీనారాయణ, వంశధార ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మళ్ల బాలకృష్ణ పరిస్థితిని సమీక్షించారు. గెడ్డ నీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో ఆ నీరు ఉయ్యాలపేట వెళ్లే రహదారిని ముంచెత్తడంతో రాకపోకలకు అంతరాయం కలిగిందని గ్రామస్తులు తెలిపారు. సమస్యను టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. సందర్భంలో ఆర్ఐ కామేశ్వరరావు, వీఆర్వో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది రానీయొద్దు'



బోరు మెకానిక్‌లకు టూల్ కిట్లు అందిస్తున్న దృశ్యం

టెక్కలి: గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత బోరు మెకానిక్‌లపై ఉందని ఎంపీడీవో వై.రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం ఆయన బోరు మెకానిక్‌లకు టూల్‌కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. బోరు పాడైనట్లు ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట పురుషోత్తం, పోలవరం, పరశురాంపురం సర్పంచ్‌లు గురువెల్లి బాలకృష్ణ, వాకాడ రామారావు, బోరు మెకానిక్‌లు రామారావు, తవిటయ్య, ప్రవీణ్‌తో పాటు చిలకన్న, మాధవరావు, కెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై దశలవారీ పోరాటం

నందిగాం: రైతాంగ సమస్యలతో పాటు ఇతర అంశాలపై దశలవారీ పోరాటాలు చేస్తామని వైసీపీ మండల కన్వీనర్ బొమ్మాళి లక్ష్మీనారాయణ చెప్పారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మూడోవిడత రుణ ఉపశమన పత్రాలు అందించినప్పటికీ ఇంతవరకు రుణమాఫీ జరగలేదని, 2014 హుద్‌హుద్ పరిహారం, 2015 పంట పరిహారం ఇప్పటికీ పలువురు రైతులకు అందలేదన్నారు. ఈ అంశాలపై పోరాటానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. 2016లో కరువు మండలంగా ప్రకటించారని, అయితే పంట పరిహారానికి సంబంధించి జాబితాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని అన్నారు. ఆయన వెంట యర్ర చక్రవర్తి, ఎన్.శ్రీరామ్మూర్తి, జె.జయరాం ఉన్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఇదే..

రాజాంరూరల్: రాజాం రోటరీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు ఎం.శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా శేషగిరిరావు, ఉపాధ్యక్షుడిగా డి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా బీవీ అచ్యుతరావు, సహాయ కార్యదర్శిగా గట్టి పాపారావు, కోశాధికారిగా ఎన్.మోహనరావు, గౌరవ సభ్యుడిగా జి.నవీన్‌కుమార్‌లను ఎన్నుకున్నారన్నారు. నూతన కార్యవర్గంతో గురువారం ప్రమాణ స్వీకారం చేయిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి అసిస్టెంట్ గవర్నర్ మక్క అప్పలనాయుడు, ప్రస్తుత రోటరీ అధ్యక్షుడు ఎం.సురేష్‌కుమార్ హాజరవుతారని పేర్కొన్నారు.

నీట మునిగిన పంటలు

- పొంగిన ఆకులలోవ కట్ట గెడ్డ
- ఆందోళన చెందుతున్న వరి, చెరకు రైతులు

రేగిడి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఎగువ ప్రాంతాల్లో పడిన భారీ వర్షాలకు ఆకులలోవ కట్ట గెడ్డ పొంగి ప్రవహించడంతో వరి, చెరకు తదితర పంటలు నీటమునిగాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి నుంచి ప్రవహిస్తున్న ఆకులలోవ కట్ట గెడ్డ రేగిడి మండలం సంకిలి సాయన్న చానెల్ కాలువలో కలుస్తూ ప్రవహిస్తుంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గెడ్డ పొంగడంతో తునివాడ, వెంకంపేట, రేగిడి, ఆర్.అమదాలవలస, చిన్నయ్యపేట తదితర గ్రామాల్లో 3,680 ఎకరాల వరి, చెరకు పంట పొలాల్లోకి నీరు చేరింది. ఈ గెడ్డ ఉధృతికి రేగిడి గ్రామంలోకి కూడా నీరు చొచ్చుకుపోవడంతో ఎస్సీ కాలనీ నీటమునిగింది. పీహెచ్‌సీకి రోగులు వచ్చేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఉన్నత పాఠశాలలోకి నీరు చేరడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు అగచాట్లు పడ్డారు. గత నెలలో వరి నాట్లు వేయగా పూర్తిగా పంట పొలాల్లోకి నీరుచేరడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అలాగే చెరకు పంట కూడా నీట మునగడంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందంటున్నారు. గతంలో నీరు-చెట్టు ద్వారా ఆకుల లోవ కట్ట గెడ్డ మరమ్మతులు చేపట్టినా వరద ఉధృతికి గట్టు పై నుంచి నీరు ప్రవహించి పంట పొలాల్లోకి చేరడంతో చేని కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.


గెడ్డ ఉధృతికి నీటమునిగిన చెరకు పంట


రేగిడి గ్రామంలోకి చేరిన వరద నీరు

మహిళలకు ముగ్గుల పోటీ

సంకిలి(రేగిడి): వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంకిలి గుండ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు, విద్యార్థినులకు బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామంలోని విద్యార్థినులు, మహిళలు 65 మంది పాల్గొన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని పాత్రుని రమ (ప్రథమ), గుండ అనిత (ద్వితీయ) బహుమతులు సాధించారు. వీరికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు.


ముగ్గు వేస్తున్న యువతులు

ఘనంగా గణేష్ నిమజ్జనం

బొగెంపేట (వంగర): మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను బుధవారం రాత్రి నిమజ్జనం చేశారు. ఐదు రోజుల పాటు యువత గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్న సంతర్పణ చేపట్టారు. అరసాడ, మరువాడ, మగ్గూరు, గీతానాపల్లి, రాజులగుమడ, బొగెంపేటల్లో యువకులు డీజే బాక్సులను ఏర్పాటు చేసి డ్యాన్సులతో ఊరేగింపులో పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఎస్సీ కార్పొరేషన్ రుణం


చెక్కును అందజేస్తున్న వినయ్‌కుమార్

రేగిడి: అంబాడ వెంకటాపురానికి చెందిన దివ్యాంగుడైన తోట సందియ్యకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.40 వేలు వ్యక్తిగత రుణం మంజూరైంది. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, ఎంపీడీవో బాసూరి శంకరరావు చెక్కును లబ్ధిదారుకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను ఆదుకునేందుకు రుణాలు మంజూరుచేస్తోందన్నారు. ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత, గ్రూపు నిరుద్యోగ యువతీ, యువకులకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొత్స సుశీల రమేష్‌నాయుడు, పల్లా వెంకటరావు, కె.మహేశ్వరరావు, తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

వంగర: మండల పరిషత్ కార్యాలయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాల లబ్ధిదారుల ఎంపిక బుధవారం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, రాజాం ఏఎంసీ చైర్మన్ పైల వెంకటరమణ, ఎంపీపీ వై.అమ్మడమ్మ తదితరులు జాబితాలను రూపొందించి ఇన్‌చార్జి ఎంపీడీవో ఎన్వీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో అప్‌లోడ్ చేయించారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

వంగర: గ్రామాల్లో బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. బుధవారం మద్దువలస, మగ్గూరు, సంగాంలలో పర్యటించి చిరువ్యాపారులతో మాట్లాడారు. లైసెన్సు దుకాణాల నుంచి రహస్యంగా రాత్రి వేళల్లో మద్యాన్ని తెచ్చి అమ్ముకాలు సాగిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అది రుజువైతే ఎంతటి వారినైనా క్షమించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

ఒకటి నుంచి యోగా శిక్షణ

రాజాంఅర్బన్: స్థానిక వికాసతరంగిణి కార్యాలయంలో సెప్టెంబర్ ఒకటి నుంచి యోగాలో శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ కన్వీనర్ టీటీవీ రమణమూర్తి తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని ఆయన కోరారు.

జీవిత బీమాపై అవగాహన అవసరం

రాజాం అర్బన్: జీవిత బీమాపై యువతకు అవగాహన అవసరమని రాజాం ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ ఎన్.సూర్యమోహన్ అన్నారు. బుధవారం జీసీఎస్ఆర్ కళాశాల బీకాం విద్యార్థులకు బీమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. బీమా ప్రాముఖ్యత, ఉద్యోగ అవకాశాలు, నూతన విధానాలు, బీమా లాభాలను వివరించారు. వాణిజ్య విద్యార్థులుగా జీవిత భద్రత సంస్థల్లో ఉద్యోగ అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో డిపార్టుమెంటల్ అధికారి నిరంజన్, ప్రిన్సిపాల్ కేవీపీ నాయుడు, వాణిజ్య విభాగాధిపతి సీమంతుల వెంకటరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సూర్యమోహన్

సోదర భావంతో మెలగండి

రాజాంఅర్బన్: విద్యార్థులు సోదరభావంతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రంగుముద్రి సంస్థల ప్రతినిధులు ఆర్.గణపతిరావు, డాక్టర్ రమాదేవి అన్నారు. బుధవారం వేద గాయత్రి కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను ప్రయోజకులను చేయాలన్న దృక్పథంతో పట్టణ ప్రాంతాల్లోని కళాశాలల్లో చదివిస్తారని వారి ఆశయ సాధన ధ్యేయంగా చదువుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు సోదర భావంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు గీతాలకు డ్యాన్సులు చేశారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల సంఘం జిల్లా ప్రతినిధి గట్టి పాపారావు, కళాశాల చైర్మన్ టి.తిరుమలరావు, కరస్పాండెంట్ ఆర్.గణపతి, అనిల్, ప్రిన్సిపాల్ సతీష్, శెట్టి వెంకటనాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డేలో పాల్గొన్న అతిథులు

> **గ్యాస్ సమాచారం**
>
> లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 30 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి గురువారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

> **సినిమాలు**
> **రాజాం**
>
> అప్సర (ఎ.సి)- పైసా వసూల్
> సీతారామా (ఎ.సి)- వివిపి-2
> సీతారామా (మినీ)- వివేకం

బదిలీ ఉపాధ్యాయులకు అభినందన


రాజాం రూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం


వంగర: సన్మానం అందుకున్న బదిలీ ఉపాధ్యాయులు


రేగిడి: సత్కారం పొందిన ఉపాధ్యాయులతో అధికారులు, నాయకులు

అరసాడ(వంగర): ఇటీవల బదిలీ అయిన హెచ్‌ఎం సూర్యారావు, ఉపాధ్యాయులు గణపతి, రామ్మూర్తి, సుజాత, శ్రీవిద్య, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి జాఫర్‌లకు బుధవారం ఘనంగా సత్కరించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎల్.ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు రాజగోపాలనాయుడు, వ్యాపారవేత్త కృష్ణమూర్తి ఉపాధ్యాయులకు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాంరూరల్: పట్టణంలోని పోలీసు స్టేషన్ స్కూల్‌లో పనిచేస్తూ బదిలీ అయిన ఎ.నీలంనాయుడు, ఆర్.రామ్మోహనరావులకు హెచ్‌ఎం ఎ.గౌరునాయుడు తదితరులు బుధవారం సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నశిర్లాం(రేగిడి): ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయమని జడ్పీటీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి, టీడీపీ నాయకులు టంకాల గోవిందరావు అన్నారు. బుధవారం చినశిర్లాం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన పి.నారాయణరావు, డి.రేణుక, ఎం.సాయిరాం, బీసీహెచ్ పరసన్నదొర, పీఎస్ నాయుడు, కె.రవికుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, ఎస్ఎంసీ చైర్మన్ టంకాల సాంబమూర్తి, వైస్ చైర్మన్ పెంకి గౌరీశ్వరరావు, హెచ్‌ఎం వి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు శివానీ డిగ్రీ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు

శ్రీకాకుళం సిటీ:శ్రీ శివానీ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు బీఎస్సీ (కెమిస్ట్రీ), ఎంఎస్సీ (కెమిస్ట్రీ) పూర్తిచేసిన విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ జి.అప్పలనాయుడు, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీరాములు బుధవారం తెలిపారు. హెటిరో ల్యాబ్స్,హెచ్ఆర్‌స్క్వేర్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలోఎంపికలు జరుగుతాయన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ. 11వేలు వేతనంతో పాటు ఉచిత భోజనవసతి సౌకర్యం కల్పిస్తారన్నారు. 20 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పురుషులు మాత్రమే అర్హులని, ఎంపికైనవారు పూణెలో పనిచేయాల్సి ఉంటుందన్నారు.ఆసక్తి ఉన్నవారు బయోడేటా, ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

సీపీఎస్ ఉద్యోగికి...

పింఛన్, గ్రాడ్యూటీ ఉత్తర్వులు అందజేత

శ్రీకాకుళం సిటీ: సీపీఎస్ ఉద్యోగిగా పనిచేసి మరణించిన మెళియాపుట్టి మండలం పెద్దమడి పీఈటీ దివంగత కాళీప్రసాద్ కుటుంబానికి పింఛన్, గ్రాడ్యుటీ ఉత్తర్వులను బుధవారం ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు ఆందజేశారు. పీఆర్‌టీయూ నాయకులతో కలిసి కాళీప్రసాద్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతిని అందించా రు. కుటుంబాన్ని కలిసినవారిలో ఎమ్మెల్సీతో పాటు పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వి.హరిశ్చంద్రుడు, జిల్లా ప్రధానకార్యదర్శి బి.రవి కుమార్, జిల్లా అద్యక్షుడు పప్పల రాజశేఖర్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బైరి అప్పారావు ఉన్నారు. పీఆర్‌టీయూ సంఘం, ఎమ్మెల్సీ కృషి వల్ల ఇది సాధ్యమైందని బాధిత కుటుంబసభ్యులు అనందం వ్యక్తం చేశారు.

● మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

సెప్టెంబర్ 1న విజయవాడలో జరగనున్న సీపీఎస్ అంతం కోసం మిలియన్ మార్చ్ నిర్వహిస్తున్నామని... పెద్దఎత్తున సీపీఎస్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ శ్రీనివాసులనాయుడు, పీఆర్‌టీయూ సంఘం పిలుపునిచ్చింది. సీపీఎస్ అంతం - పీఆర్‌టీయూ పంతం అనే నినాదంతో ముందుకు తీసుకెళ్తామని పీఆర్‌టీయూ నేతలు చెప్పారు.

ప్రైవేటీకరణ యోచన విరమించండి

మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల డిమాండ్

శ్రీకాకుళం సిటీ: రాష్ట్రప్రభుత్వం మధ్యాహ్నభోజన పథకం ప్రైవేటీకరిస్తూ విడుదల చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించాలని మధ్యాహ్నభోజన పథకం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.నాగమణి, కె.మహాలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు విడుదలచేసిన జీవో కారణంగా జిల్లావ్యాప్తంగా 9,800 వంటకార్మికుల ఉపాధికి చంద్రబాబు ప్రభుత్వం ఎసరుపెడుతోందని విమర్శించారు. దాదాపు 5లక్షల మంది విద్యార్థులకు వండి పెడుతున్నకార్మికులను ఇంటికి పంపేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. బాబు వస్తే జాబువస్తుందని ఎన్నికల్లో హామీ ఇచ్చిన తెలుగుదేశం లక్షలాదిమంది ఉపాధిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రతిపాదన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డిజిటల్ మార్కెటింగ్‌తో ఉపాధి

శ్రీకాకుళం సిటీ: మునసబుపేట గురజాడ విద్యాసంస్థలో డిజిటల్ మార్కెటింగ్‌కు సంబంధించి మూడురోజులపాటు వర్క్‌షాప్‌ను కామర్స్, మేనేజిమెంట్ విభాగంలో నిర్వహించారు. బుధవారంతో ఈ వర్క్‌షాప్ ముగిసింది. ముగింపుసభకు ఆంబేద్కర్ యూనివర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాంకేతిక, ముఖ్యవక్తగా గూగుల్ యాడ్‌వర్డ్స్ అధికారిక శిక్షకుడు సునీల్ విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్‌లో పూర్తిస్థాయి శిక్షణతోపాటు మెలుకువలు నేర్పించారు. ఈ వర్క్‌షాప్‌లో ఎంబీఏ, బీబీఎం, బీకాం కోర్సులకు చెందిన 80 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు మాట్లాడుతూ భారతదేశంలో సుమారు 30 కోట్ల జనాభా ఇంటర్నెట్‌తో మమేకమయ్యారన్నారు. డిజిటల్ మార్కెటింగ్ వృద్ధిరేటు 74శాతం ఉందన్నారు. దీనిద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఉత్తరాంధ్రా జిల్లాలలోనే మొదటిసారిగా ఈ వర్క్‌షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమం ముఖ్యనిర్వాహకుడు, కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగ అధిపతి వంగ మహేష్ మాట్లాడుతూ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ, నైపుణ్యకోసం అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిక్షణను వినియోగించుకున్న విద్యార్థులు జిల్లాలోని వ్యాపార, పరిశ్రమలకు డిజిటల్ మార్కెటింగ్ సేవలు సంస్థల అభివృద్ధికోసం దోహదపడేవిధంగా తయారుకావాలన్నారు. గురుజాడ విద్యాసంస్థల అధినేత జీవీ స్వామినాయుడు, కరస్పాండెంట్ అంబటి రంగారావు, ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, నిర్వాహకులు వంగ మహేష్, జానకి ప్రభాకరరావుకు విద్యార్థులు అభినందనలు తెలిపారు. కంప్యూటర్స్ విభాగాధిపతి పొన్నాడ సీతారామనాయుడు, టి.బాలాజీ, ఎంవీ రమేష్, ఎన్.మధు, పి.గీత, కె.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

3న కబడ్డీ జట్ల ఎంపిక

శ్రీకాకుళం సిటీ: కర్నూలు జిల్లాలో సెప్టెంబర్ 24వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లాజట్ల ఎంపికలుజరగనున్నాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గౌతు శ్యామసుందర్ శివాజీ, సెక్రటరీ ఎ.చిరంజీవిరావు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటలకు బాలురు, బాలికల జట్లకు ఎంపికలు కేఆర్ స్టేడియంలో జరుగుతాయన్నారు. 28-12-1997 తరువాత పుట్టినవారు అర్హులన్నారు.బాలురు 70 కిలోల లోపు, బాలికలు 65 కిలోలలోపు బరువు ఉండాలన్నారు. ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

క్షణ..క్షణం భయం..!

- వర్షాలతో ఆర్ట్స్ కళాశాల కకావికలం
- గోడల నుంచి చిమ్ముతున్న నీరు
- తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విద్యార్థులు

(శ్రీకాకుళం సిటీ)

ఎంతో చరిత్ర ఉన్న శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది.కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో కళాశాలలోని పలు విభాగాలు దారుణంగా తయారయ్యాయి. బ్రిటీష్‌కాలంనాటి భవనాలుకావడంతో గోడ లు నాని పోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. వివిధచోట్ల పైకప్పు నుంచి వర్షపునీరు చుక్కలుగా కారుతోంది.తరగతి గదుల్లోనికి వర్షపునీరు ప్రవేశిస్తుండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నిరంతర వర్షాలతో గోడల్లో చెమ్మచేరింది. విద్యార్థులు భయంభయంగా చదువులు కొనసాగిస్తుండగా, అధ్యాపకులు బోధనపై ఏకాగ్రత చూపలేక ఇబ్బందులు పడుతున్నారు.



వరండాలో నిలిచిపోతున్న వర్షపు నీరు



అసౌకర్యం నడుమే విద్యార్థుల తరగతులు



నీరు నిలిచి నాచుపట్టిన దృశ్యం



బెంచీల కింద వర్షపు నీరు



రెండు రోజులు వర్షంపడితే ఇలా చెమ్మే..!



చెమ్మ నీటికి నానిపోతున్న నేతల చిత్రపటాలు

కమ్యూనిటీ పోలీసింగ్‌పై యువతకు శిక్షణ

గార : జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు గార మండలంలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా స్వచ్ఛసేవకు ఆసక్తి చూపిన 90 మంది యువకులకు బుధవారం ఎస్ఐ బి.గణేష్ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసులు స్వచ్ఛందంగా సేవ చేయాల్సి ఉంటోందని... వీరికి యూనిఫారం, గుర్తింపు కార్డు ఇస్తామని... పోలీసులతో వీరు కలసి పనిచేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సుమారు 90 మంది యువకులు పాల్గొన్నారు.



హోమ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

విజయ గణపతి ఆలయంలో హోమాలు

పాత శ్రీకాకుళం: నగరంలోని విజయగణపతి ఆలయంలో గణేష్ నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం హోమ పూజలు, పంచామృతాభిషేకాలు, తమలపాకుల ఆర్చనలు చేపట్టారు. అర్చకులు తెన్నెటి విక్రమశర్మ, పెంటా శ్రీధర్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. నగరం నలుమూలల నుంచి భక్తులు హాజరయ్యారు. పీఎన్‌కాలనీలో ఉన్న వరసిద్ధి వినాయకుని ఆలయంలో పంచామృతాభిషేకాలు , హోమ పూజలు, విశేషపూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బలివాడ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే లక్ష్మీదేవిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

గణనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీలో ఉన్న రాధాకృష్ణనగర్‌లోని రాధాకృష్ణయూత్ సభ్యులు ఏర్పాటుచేసిన వినాయకునికి బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాలనీలో యువత గణనాథుని విగ్రహం ఏర్పాటుచేసి పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, వార్డ్ ఇన్‌చార్జ్ పట్నాయకుని బాబా, రాధాకృష్ణనగర్‌కాలనీ యువత రాజమహంతి భానుచందర్, కూన శేఖర్, జి.రాజశేఖర్, భాను, బాడాన దేవభూషణరావు, పి.చంద్రపతి రావు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

పాతశ్రీకాకుళం : వైజయంతి విలాసంలో ఆధ్యాత్మిక భావనలు ఎంతో చక్కగా వివరించపడ్డాయని ఆధ్యాత్మికవేత్త డాక్టర్ బారువ కోమలరావు వివరించారు. ఉపనిషన్మందిరంలో గణపతి ప్రవచనాల్లో భాగంగా కోమలరావు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. వైజయంతి విలాసం సాహిత్య గ్రంథంలో విషయాలను విశీదకరించారు. విప్రనారాయణ ఆల్వార్ అనే వైష్ణవభక్తుల చరిత్ర, శ్రీరంగనాథుని అనుగ్రహం తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మా నగేష్, పతంజలి శాస్త్రి, పి.ఢిల్లేశ్వరరావు, బాబూరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వండి'

ఎల్.ఎన్.పేట: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్ల నుంచి సబ్సిడీ రుణాలు పొందే లబ్ధిదారులు వెంటనే వారికి కేటాయించిన బ్యాంకుల నుంచి రెండు రకాల(అప్‌డేట్, వినియోగంలో లేని) ఖాతాల వివరాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో సిహెచ్.మోహన్‌ప్రసాద్ కోరారు. రుణాలు పొందేవారు ఎల్.ఎన్.పేటలోని ఏపీజీవీబీ, ఆంధ్రా బ్యాంకు, హిరమండలంలోని పెద్దకోరాడ ఏపీజీవీబీ, సరుబుజ్జిలిలోని ఏపీజీవీబీ, ఎస్‌బీఐ, ఆమదాలవలసలోని కో-ఆపరేటివ్ బ్యాంకులకు దరఖాస్తులను పంపించినట్లు తెలిపారు. వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సుర్జిని రహదారి పునరుద్ధరణ


తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు

మెళియాపుట్టి: మండలంలో మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన సుర్జిని రహదారిని అధికారులు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారు. రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆఘమేఘాల మీద బుధవారం తాత్కాలికంగా రాకపోకలకు మార్గం కల్పించారు. కల్వర్టుల వద్ద మట్టివేసి రాకపోకలకు అవకాశం కల్పించారు. నీరు తగ్గితే పూర్తిస్థాయిలో పనులు చేపట్టనున్నట్లు ఆర్అండ్‌బీ జేఈ జగదీశ్వరరావు తెలిపారు. కాగా గోకర్ణపురం, శేఖరాపురం రహదారిలో నీటి ప్రవాహం తగ్గడంతో కొంతవరకు ప్రజలకు ఇబ్బందులు తగ్గాయి.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తిరుపతిరావు

పాతపట్నం: స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వి.తిరుపతిరావు ఎంపికైనట్లు సంఘ ప్రధాన కార్యదర్శి బి.ఇ.సత్యనారాయణ తెలిపారు. అలాగే ఉపాధ్యక్షుడిగా ఎస్.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా బి.ఇ.సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా ఆర్.ఉమామహేశ్వరరావు, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి పి.ఇ.సత్యనారాయణ, కోశాధికారిగా ఐ.మోహనరావు, గ్రంథాలయ కార్యదర్శిగా వై.చంద్రభూషణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న వీఆర్ఏల రిలే నిరాహారదీక్ష


నిరాహార దీక్ష శిబిరంలో వీఆర్ఏలు

కొత్తూరు: సమస్యల పరిష్కారం కోరుతూ వీఆర్ఏలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం 6వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా వారి సంఘ నాయకుడు అప్పారావు మాట్లాడుతూ వీఆర్ఏలకు ఉద్యోగ భద్రతతోపాటు రేషన్‌కార్డు, ఇతర డిమాండ్లు పరిష్కరించాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు తిరుపతిరావు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

'చంద్రన్న బీమాలో అందరూ చేరేలా చూద్దాం'

మెళియాపుట్టి: చంద్రన్న బీమాలో ప్రతి ఒక్కరు చేరేలా చూద్దామని పాతపట్నం ఏఎంసీ ఉపాధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం ఆయన టీడీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. 50 ఏళ్లలోపు వారు మరణిస్తే ఇంతకాలం రూ.30 వేలు ఇచ్చేవారని, ఇప్పుడు రూ.2 లక్షలకు పెంచడంతో నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆసరా లభిస్తుందని చెప్పారు. ఈ పథకంపై ప్రజల్లో మంచి అభిప్రాయముందని, దీన్ని ప్రచార అస్త్రంగా మలుచుకుందామన్నారు. సమావేశంలో టీడీపీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి కృష్ణారావు, తవుడు, సర్పంచ్ తలసముద్రం భారతి, గోపి, పరమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

ఏబీ రోడ్డులో ఆదమరిస్తే అంతే..


రోడ్డు మధ్యలో ఏర్పడిన రంధ్రం


ఎల్.ఎన్.పేట జంక్షన్ సమీపంలో రోడ్డు దుస్థితి

ఎల్.ఎన్.పేట: నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఎంతో చక్కగా ఉన్న ప్రధాన రహదారులపై ఎంతో జాగ్రత్తగా ప్రయాణిస్తుంటేనే తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అటువంటిది గోతులమయమైన రహదారులపై ప్రయాణిస్తే ఎలా ఉంటుందో చెప్పక్కర్లేదు. ఈ పరిస్థితికి చక్కటి ఉదాహరణ అలికాం-బత్తిలి రహదారి. ఈ రహదారిలో పలు ప్రాంతాల్లో గోతులమయమై ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి. ముఖ్యంగా రాత్రి వేళ ఏమాత్రం ఆదమరిచినా ఇంక అంతే సంగతులు. ఈ రోడ్డు పరమ అధ్వాన్నంగా తయారై వాహనచోదకులకు ప్రాణసంకటంగా మారింది. ఎల్.ఎన్.పేట జంక్షన్ సమీపంలో రోడ్డు కింద వేసిన ఖానాకు రంధ్రం ఏర్పడింది. దీంతో వాహనదారులు ఈ ప్రాంతానికి వచ్చేసరికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. అలాగే రోడ్డు పూర్తిగా గోతులమయవడంతో రాకపోకలకు అవస్థలు తప్పడంలేదు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో పరిస్థితి ఇలా ఉండడంపై ఈ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు.

బైబై.. మళ్లీ చవితికి వస్తా..


మెళియాపుట్టి: చాపరలో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకువెళుతున్న దృశ్యం


పాతపట్నం: వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకువెళుతున్న భక్తులు

చాపర(మెళియాపుట్టి): మెళియాపుట్టి మండలం చాపరలో వినాయక విగ్రహాలను బుధవారం నిమజ్జనం చేశారు. గ్రామంలో అన్ని వీధుల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలన్నీ ఒకేసారి నిమజ్జనం చేయడంతో గ్రామస్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పురవీధుల్లో తిరుగుతూ అందర్నీ ఆకట్టుకున్నారు. అంతకుముందు అన్నసంతర్పణ చేశారు.

పాతపట్నంలో...

పాతపట్నం: మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనంతో సందడి నెలకొంది. పలుచోట్ల వినాయక ప్రసాదంగా ఉంచిన లడ్డూలను వేలం వేశారు. అనంతగిరి గ్రామంలో వినాయక లడ్డూ రూ.32 వేలకు బొమ్మాళి సంజీవరావు సొంతం చేసుకొన్నారు. పాతపట్నంలోని కిరణ్మయి విద్యా సంస్థలలోనూ, కోర్టుల కూడలిలో, మహేంద్ర విద్యా సంస్థలు ఏర్పాటు చేసిన విగ్రహాలను భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. దీంతో పాతపట్నంలో సందడి నెలకొంది.

హిరమండలంలో...

హిరమండలం: వినాయకుల విగ్రహాల నిమజ్జనం మండలంలో కొనసాగుతోంది. విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి వంశధార నదిలో నిమజ్జనం చేశారు. బ్యారేజీ సెంటర్, పాతహిరమండలం, సుభలయ, బ్రాహ్మణవీధి తదితర కూడళ్లల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను యువకులు ఊరేగింపుగా తీసుకువెళ్లి నదిలో కలిపారు. అంతకుముందు వినాయకుడి విగ్రహాల వద్ద ప్రసాదంగా ఉంచిన లడ్డూలను వేలం వేశారు.

కొత్తూరులో...

కొత్తూరు: మండల కేంద్రం కొత్తూరుతోపాటు పలు గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో విగ్రహాలను ఊరేగించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తూరు, పారాపురం, నివగాం, కుంటిభద్ర, బలద, మెట్టూరు తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. దీంతో ఎక్కడ చూసిన సందడి నెలకొంది.


హిరమండలం: నిమజ్జనానికి తీసుకువెళ్తున్న విగ్రహం

ఎంపీడీవో కార్యాలయం జలమయం

మెళియాపుట్టి: నిత్యం ప్రజలతో కళకళలాడే మండల పరిషత్ కార్యాలయం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఎంపీడీవో కార్యాలయం కంప్యూటర్ గదులు పూర్తిగా కారుతుండడంతో పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. అత్యవసర సమయంలో రెయిన్ కోట్లు వేసుకొని సిబ్బంది పనులు చేస్తున్నారు. ముఖ్యమైన ఫైళ్లు సైతం వర్షానికి తడిసి ముద్దవడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. మరమ్మతులు చేద్దామన్నా మండల పరిషత్ నిధులు లేకపోవడంతో చేపట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది. అధికారులు స్పందించి ఎంపీడీవో కార్యాలయానికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

'మొక్కలు నాటి సంరక్షించాలి'

కొత్తూరు: గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని వెలుగు ఏపీడీ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు గోతులు తవ్వాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు కూలీలను ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో అంతా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం రామమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్టిమండలం కాలనీలో అన్నసంతర్పణ

చిట్టిమండలంకాలనీ(ఎల్.ఎన్.పేట): మండలంలోని చిట్టిమండలంకాలనీలో వినాయక నవరాత్రుల సందర్భంగా బుధవారం రెండు వేల మందికి అన్నసంతర్పణ చేసినట్లు కె.విశ్వనాథం, వెంకటరమణ, ఎస్.కోటేశ్వరరావు తదితరులు తెలిపారు. వినాయక చవితి రోజు నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

నేడు కొమ్మువలసలో చైల్డ్‌లైన్ సమావేశం

ఎల్.ఎన్.పేట: మండలంలోని కొమ్మువలసలో గురువారం చైల్డ్‌లైన్ బృంద సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎం.వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా చైల్డ్‌లైన్ సభ్యులు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నేడు మెళియాపుట్టిలో మెగా వైద్య శిబిరం

మెళియాపుట్టి: స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో గురువారం మెళియాపుట్టి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. అన్ని వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు రానుండడంతో ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పింఛన్లకు రూ.38.35 లక్షల విడుదల

ఎల్.ఎన్.పేట: మండలంలో 3,433 మందికి వివిధ రకాల పింఛన్ల పంపిణీకి రూ.38,35,000 విడుదలైనట్లు ఎంపీడీవో సిహెచ్.మోహన్‌ప్రసాద్ తెలిపారు. ఈ మొత్తాన్ని సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: వివేకం

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: అర్జున్‌రెడ్డి

ఉత్తమ నాయకుడిగా కేడీపురం సర్పంచ్

పొందూరు: మండలంలోని కేశవదాసుపురం సర్పంచ్ గాడు నారాయణరావు ఉత్తమ నాయకుడిగా ప్రశంశాపత్రం అందు కున్నారు. విజయనగరంలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న నాయకత్వ లక్షణాల శిక్షణా శిబిరంలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈమేరకు శిక్షణా శిబిరం ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న నారాయణరావు

రోజూ జాతర...

పర్యావరణ రక్షణకు పాతర

● ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ రవాణా
● పట్టించుకోని అధికారులు


ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్న దృశ్యం

ఆమదాలవలస రూరల్: నాగావళి నదీతీర ప్రాంతంపై నిఘా పెంచాం.. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాం అంటున్న ఉన్నతాధికారులు.. ఇసుక రవాణాకు ట్రాక్టర్లను వినియోగించడం లేదంటున్న యజమానులు.. తమ వరకు విషయం తెలియడం లేదంటున్న క్షేత్రస్థాయి అధికారులు.. వెరసి అక్రమార్కులకు ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ రవాణాకు ఆజ్యం పోస్తున్నారు.

ప్రభుత్వం నూతనంగా జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఇసుక లోడుకు ధర నిర్ణయించే ప్రక్రియ చేపట్టింది. దీంతో కమిటీ పర్యవేక్షణలో ర్యాంపు పరిసరాల గుర్తించి ధర నిర్ణయించేందుకు చర్యలు చేపడుతున్నారు. కాని ఆమదాలవలస నియోజకవర్గంలోని నదీతీర ప్రాంతాల్లో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ప్రతిరోజు జాతరలా ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నారు.

నామమాత్రపు దాడులు..

రెవెన్యూ శాఖాధికారులు దాడులు నిర్వహించే సమయంలో కొద్దిరోజులు ఇసుక తరలింపునకు విరామం ఇస్తారు. మరలా వెంటనే ఇసుక అక్రమ తరలింపు జరుగుతూనే ఉంటుంది. దాడులు నిర్వహించినా నామమాత్రపు అపరాద రుసుంతోనే సరిపెట్టడంతో ఇసుకాసురులు దాడులను పట్టించుకున్న దాఖలాలు లేవు. కొరపాం, నిమ్మతొర్లాడ, కొత్తవలస, ముద్దాడపేట, దూసిపేట, తోటాడ, చెవ్వాకులపేట ర్యాంపుల వద్ద నిత్యం ఇసుక అక్రమ తరలింపు జాతరను తలపిస్తోంది.

అనుమతులు లేని ర్యాంపులు

నదుల్లో ఇసుక నిల్వలను గుర్తించి వాటి నిల్వల సామర్థ్యం కొలతలువేసి మైన్స్, రెవెన్యూ శాఖలు ఇసుక ర్యాంపులను కేటాయించాల్సి ఉంది. గతంలో చెవ్వాలకుల పేట వద్ద ఇసుక ర్యాంపు కేటాయించారు. అయితే ఇసుకాసురులు తమ విశ్వరూపం చూపించి అను మతులు లేకున్నా అక్రమ ర్యాంపులను ఏర్పాటు చేసుకుని నదుల నుంచి ఇసుకను ఇష్టారాజ్యంగా తోడేస్తున్నారు.

భయాందోళనలో ప్రజలు..

మితి మీరిన వేగంతో ట్రాక్టర్లు ప్రయాణించడంతో అనుక్షణం ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

దేవుడి పేరుతో వసూళ్లు..

తమ ర్యాంపు వద్ద నుంచి ఇసుక తీసుకోవాలంటే గ్రామంలో గుడి నిర్మాణానికి రూ.100 చెల్లించాలని స్థానిక పెద్దలు కూడా ప్రోత్సహించడంతో ఇసుకాసురులకు అడ్డులేకుండా పోయింది.


తోటల్లో నిల్వ చేసిన ఇసుక గుట్టలు

ఇసుక లారీ బోల్తా..

ఇసుకను రాత్రి వేళల్లో తోటల్లో నిల్వ చేసి పగలు దర్జాగా జేసీబీలతో లారీకి లోడు చేస్తూ అక్రమార్కులు తమకు ఏమి తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అన్ని వేళలు ఒకేలా ఉండవు. మంగళవారం వేకువజామున ఇసుక లోడుతో ప్ర యాణించిన లారీ.. నిమ్మతొర్లాడ సమీపంలో పంటపొలాల్లో బోల్తా పడింది. ఇటువంటి సమయం లోనే అక్రమార్కులు గుట్టు బయట పడుతుంది.

నిఘా పెంచుతాం



ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెంచుతాం. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై విధిగా కేసులు నమోదు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాను. నిమ్మతొర్లాడ ప్రాంతంలో ఇసుక లారీ బోల్తా పడింది. ఆ లారీని గుర్తించి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం.
- ఎస్.బాబ్జీరావు, తహసీల్దార్, ఆమదాలవలస

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

ఆమదాలవలస: మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏపీ సీపీఎస్ సీప జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జి.భాస్కరరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మిలీనియం మార్చ్ కార్యక్రమ ప్రచారాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రం నుంచి ఉద్యోగులంతా కలిసి బిషర్ అజరయ్య స్టేడియం వరకు సెప్టెంబర్ 1న భారీ ర్యాలీ తీయనున్నామని చెప్పారు. సీపీఎస్ ఉద్యోగ నాయకులు శ్రీధర్, చినబాబు, సత్యనారాయణ, కృష్ణారావు, రామకృష్ణ, కాంతారావు, వాసు, లక్ష్మీ పార్వతి, ఇందిర, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఆమదాలవలస రూరల్: సెప్టెంబర్ 1న అమరావతిలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు సీపీఎస్ వ్యతిరేకించే ఉద్యోగులందరూ సిద్ధం కావాలని సీఆర్టీయూ గౌరవ అధ్యక్షులు బైరి అప్పారావు పిలుపునిచ్చారు. స్థానిక పీఆర్టీయూ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేంతవరకు సంఘాలన్నీ పోరాడాలని కోరారు. అనంతరం పీఆర్టీయూ ఆమదాలవలస శాఖ అధ్యక్షుడిగా సీహెచ్.సంతోష్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయులు పేడాడ రామకృష్ణ, బొడ్డేపల్లి గోపీచంద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలపై నమ్మకం కలిగించండి

ఆమదాలవలస: అంగన్‌వాడీ కేంద్రాలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము సూచించారు. పురపాలక సంఘం పరిధిలో 13, 14 వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రీ స్కూళ్లను బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీస్కూల్ విధానంతో పేద పిల్లలకు నాణ్యమైన ఆంగ్ల విద్యను అందిస్తారన్నారు. ప్రజలు అంగన్‌వాడీ సేవలను స్వచ్ఛంద హక్కుగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రీస్కూల్ విధానంపై తల్లిదండ్రుల్లో అపోహలు పోగొట్టేందుకు చైర్‌పర్సన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న కమిషనర్ రాము

గ్రామాల్లో అన్నసంతర్పణ

ఆమదాలవలస (కొత్తవలస): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కొత్తవలసలో మల్లికార్జున యువజన సంఘం సభ్యులు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజులుపాటు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

పొందూరు: రాపాక కూడలి కుమ్మరి కాలనీలో బుధవారం నిర్వహించిన అన్న సమారాధనలో సుమారు మూడు వేలమంది భక్తులు పాల్గొన్నారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిర్వహించారు. బచ్చల వీధిలోను అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

వ్యక్తిగత నైపుణ్యమే పోటీ పరీక్షల్లో కీలకం


విద్యార్థులతో మాట్లాడుతున్న వ్యక్తిగత నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యురాలు దివ్యశ్రీ

ఆమదాలవలస: పోటీ పరీక్షల్లో వ్యక్తిగత నైపుణ్యతే కీలకమని వ్యక్తిగత నైపుణ్యాభివృద్ధి కమిటీ సభ్యురాలు దివ్యశ్రీ అన్నారు. పట్టణంలోని సాగర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యక్తిగత నైపుణ్యం-వికాసంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తరువాత తనకు ఇష్టమైన రంగాన్ని ఎంపిక చేసుకుని నైపుణ్యాభివృద్ధి పెంచుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.షణ్ముఖరావు, అధ్యాపకులు అప్పారావు, తేజ, అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేలుడ పదార్థాల గొడౌన్ స్థల పరిశీలన

లైదాం(పొందూరు): మండలంలోని లైదాం గ్రామసమీపంలో పేలుడు పదార్థాల గొడౌన్ నిర్మాణానికి సూచించిన స్థలాన్ని శ్రీకాకుళం ఆర్డీవో బలివాడ దయానిధి బుధవారం పరిశీలించారు. పేలుడు పదార్థాల గొడౌన్‌కు చేసుకున్న దరఖాస్తు మేరకు స్థలం అనుకూలంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఏర్పాటుకు మేజరు పంచాయతీ పరిధిలో రాపాక కూడలి సమీపంలో అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమించి భవన నిర్మాణాలు చేపట్టినవారిపై రెవెన్యూ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయనతో పాటు సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఆర్ఐ ఈశ్వరరావు, వీఆర్వో ఇంధుధరుడు ఉన్నారు.


స్థల పరిశీలన చేస్తున్న ఆర్డీవో దయానిధి

ఏకగ్రీవంగా తాడివలస ఎస్ఎంసీ ఎన్నికలు

తాడివలస(పొందూరు): మండలంలోని తాడివలస జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్ఎంసీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎస్ఎంసీ చైర్మన్‌గా గురుగుబెల్లి రమణమ్మ, వైస్ చైర్మన్‌గా పైడి కృష్ణారావు ఎన్నికయ్యారు. గతంలో చైర్మన్‌గా పనిచేసిన ఎ.పెంటయ్య పిల్లలు 9వ తరగతికి ప్రమోట్ కావడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎన్నిక అనివార్యం అయ్యింది. దీంతో పాఠశాల హెచ్ఎం ఎల్.హేమాచార్యులు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో గ్రామ నాయకులు టి.వెంకట రామినాయుడు, సీపాన భాస్కరరావు, టి.లక్ష్మణరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

అమృతహస్తం సరుకులు ఇంటికిస్తే చర్యలు

పొందూరు: అన్న అమృతహస్తంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అంగన్‌వాడీ కేంద్రాల్లో వండి పెట్టాలని, ఇంటికి సరుకులు ఇచ్చినట్లయితే చర్యలు తప్పవని సీడీపీవో ఆర్.రాధామాధవి హెచ్చరించారు. స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో బుధవారం పొందూరు క్లస్టర్ అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. గర్భిణుల ఇంటికి సరుకులు అందిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. సూపర్‌వైజర్లు దీనిపై దృష్టి సారించాలన్నారు. మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని దీనిపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, తమ్మినేని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్వారీలను నిలుపుదల చేయండి

బూర్జ: అక్రమంగా తవ్వకాలు చేపట్టి ప్రమాదానికి కారణమవుతున్న క్వారీలను నిలుపుదల చేయాలని కొరగాం సర్పంచ్ బెవర ఝాన్సీ ఒక ప్రకటనలో కోరారు. తమ పంచాయతీ పరిధిలో సుమంతాపురం, కటకమయ్యపేట, సుభద్రాపురం గ్రామాల్లో అక్రమంగా క్వారీలను నిర్వహిస్తున్నారన్నారు. కటకమయ్య పేటలో గ్రామ సమీపంలోనే క్వారీ పేలుళ్లు చేయడంతో పలుమార్లు పాఠశాల భవనంపైన, ఇళ్లపైన రాళ్లముక్కలు పడ్డాయన్నారు. దీనిపై క్వారీ యజమానులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు విన్నవించగా దీనిపై స్పందించిన తహసీల్దార్ బుధవారం క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ నుంచి మైనింగ్ అధికారులతో మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్వారీపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

పొందూరు: అంకితభావంతో పని చేసిన ఉపాధ్యాయుల సేవలు చిరకాలం గుర్తుంటాయిని. ఎంఈవో ఆర్.రామ్మోహనరావు అన్నారు. మజ్జిలపేట యూపీ పాఠశాలనుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ధనుంజయరావు, ప్రమీల, చిన్ని కృష్ణలను గ్రామస్థులు, ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, పి.లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

అరిణాం అక్కివలస(ఎచ్చెర్ల): అరిణాం అక్కివలస ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నాగార్జున అగ్రికెమ్ పరిశ్రమ సౌజన్యంతో బుధవారం బ్యాగులను పంపిణీ చేశారు. 90 మంది పిల్లలకు సర్పంచ్ అంబటి సుజాత చేతుల మీదుగా బ్యాగ్‌లను అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం →

బయోమెట్రిక్ తప్పనిసరి



మాట్లాడుతున్న ఎంఈవో త్రినాథరావు

రణస్థలం: పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఎంఈవో ఎ.త్రినాథరావు అన్నారు. బుధవారం స్థానిక ఎంఆర్‌సీలో ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. యూపీ పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆయన ఆదేశించారు. క్రమశిక్షణతో కూడిన విద్య అందించాలని సూచించారు. సీఆర్పీలు దత్తత తీసుకున్న పాఠశాలల్లో మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. కార్యక్రమంంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్‌కు ఎన్నికలపై అవగాహన లేదు



మాట్లాడుతున్న కలిశెట్టి

రణస్థలం : వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఎన్నికలపై అవగాహన లేదని టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షక్ష శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. ఓటర్లు డబ్బు తీసుకొని ఓట్లు వేసినట్టు నిందవేయడం మంచి సంస్కృతి కాదన్నారు. ప్రజాస్వామ్యాన్ని విమర్శించే హక్కు జగన్‌కు ఎవరిచ్చారని కలిశెట్టి ప్రశ్నించారు. కాకినాడలో కూడా ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, గురాన రామారావు, అప్పలనాయుడు, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు అండగా..

● యాప్‌ను రూపొందించిన కాల్ అంబులెన్స్ ప్రతినిధి



తులసీరావుతో చర్చిస్తున్న హరిప్రియ

ఎచ్చెర్ల: రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు క్షతగాత్రులకుండగా ఉండేందుకు యాప్‌ను రూపొందించినట్టు కాల్ అంబులెన్స్ ప్రతినిధి హరిప్రియ తెలిపారు. ఈమేరకు బుధవారం బీఆర్‌ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.తులసీ రావును తన చాంబర్‌లో కలిసి యాప్ విషయమై చర్చించారు. జిల్లాలో 27 లక్షల మంది జనాభా, 69 ఆసుపత్రులు ఉన్నాయన్నారు. ఇం దులో 4 ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలందుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో తక్షణ సాయం అందకపోవ డంతో చాలామంది మృతి చెందుతున్నారని, దీన్ని అధిగమించేందుకు కాల్ అంబులెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు హరిప్రియ తెలిపారు. కాల్ అంబులెన్స్ సంస్థ రూపొందించిన యాప్ ద్వారా ఎక్కడ ప్రమాదం జరిగినా తెలుసుకొనే వీలుంటుందన్నారు. వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడవచ్చన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

బుడగట్లపాలెం(ఎచ్చెర్ల): బుడగట్లపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు ఆధ్వర్యంలో గోవిందరాజులు, నరేష్, సాయిరాం, మోహన్‌ను సత్కరించారు. హెచ్‌ఎం కూర్మారావు, ఎస్‌ఎంసీ చైర్మన్ కారి ఎర్రయ్య పాల్గొన్నారు.

శరవేగంగా హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం

● దాదాపుగా పూర్తయిన పనులు
● టౌన్‌షిప్‌ను తలపిస్తున్న కాలనీలు



బుడగట్లపాలెంలో నిర్మాణంలో ఉన్న హుద్‌హుద్ ఇళ్లు

ఎచ్చెర్ల: సముద్ర తీర గ్రామాల్లో చేపడుతున్న హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. లే అవుట్‌లు వేసి నిర్మిస్తున్న హుద్‌హుద్ కాలనీలు టౌన్‌షిప్‌ను తలపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లోని తీర గ్రామాల్లో హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఎచ్చెర్ల మండలంలో బుడగట్లపాలెంలో 48, డి.మత్స్యలేశంలో 32, బడివానిపేటలో 48 ఇళ్లను నిర్మిస్తున్నారు. రణస్థలం మండలం జీరుపాలెంలో 80 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఒక్కో ఇంటిని రూ.3.98 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం కూడా చేపడుతున్నారు. ఇందులో బుడగట్లపాలెం, డి.మత్స్యలేశం గ్రామాల్లో హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. బడివానిపేటలో వచ్చే నెలాఖరునాటికి నిర్మాణాలు పూర్తయ్యే అవకాశముంది. జీరుపాలెంలో హుద్ హుద్ ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయి. మత్స్యకారులకు ఒకే చోట కాలనీ నిర్మాణం జరుగుతుండడంతో హర్షం వ్యక్తంచేస్తున్నారు.

నిర్దేశించిన గడువులోగా పూర్తి



తీర గ్రామాల్లో హుద్ హుద్ ఇళ్ల నిర్మాణం గడువులోగా పూర్తిచేస్తాం. డి.మత్స్యలేశం, బుడగట్లపాలెంలో పనులు దాదాపుగా పూర్తయ్యాయి. బడివానిపేటలో వచ్చే నెలాఖరునాటికి పూర్తిచేయనున్నాం. జీరుపాలెంలో మరికొంత సమయం పట్టనుంది.

- గాలి రామ్మూర్తి, డీఈఈ, హౌసింగ్

ఆనందంగా ఉంది



తీర గ్రామాల్లో ఒకేచోట హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణం జరుగుతుండడం ఆనందంగా ఉంది. ఇప్పటికే చాలా వరకు పనులు పూర్తయ్యాయి. మరిన్ని ఇళ్లు మంజూరుచేస్తే అత్యధికులకు ప్రయోజనం చేకూరుతుంది.

- అల్లుపల్లి రాంబాబు, సర్పంచ్, బుడగట్లపాలెం

వాటర్ షెడ్ పథకాలతో భూగర్భ జలాల పెంపు

● డ్వామా పీడీ కూర్మారావు

లావేరు: వాటర్ షెడ్ పథకాలతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని డ్వామా పీడీ హెచ్.కూర్మారావు అన్నారు. లావేరులో బుధవారం వాటర్ షెడ్ పనులపై ప్రజావేదిక నిర్వహించారు. మండలానికి 2009-10 ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్లతో ప్రభుత్వం వాటర్ పథకాన్ని మంజూరు చేసింది. ఈ పథకం ద్వారా లావేరు, కేఎస్‌ఆర్‌పురం, తాళ్లవలస, ఎస్‌కేపల్లి, బుడతవలస, నాగమ్మపాలెం, తదితర గ్రామాల్లో మైక్రో వాటర్ షెడ్ పథకాలను ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించి సామాజిక తనిఖీ ఈ నెల 18 నుంచి 29వ వరకు చేపట్టారు. పనుల తీరుపై డ్వామా పీడీ ప్రజావేదికలో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు ముప్పిడి సురేష్, ఏఎంసీ చైర్మన్ ఐ.తోటయ్యదొర, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వాటర్ షెడ్ పీవో షర్మిలా స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి రికార్డులు పక్కాగా ఉండాలి

ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని డ్వామా పీడీ హెచ్.కూర్మారావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి రికార్డులను ఆయన పరిశీలించారు. సెప్టెంబరులో కేంద్ర, రాష్ట్ర బృందాలు ఉపాధి పనులను పరిశీలిస్తాయని సిబ్బంది అప్రమత్తం కావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ పి.రాధ, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఏపీవో శ్రీనివాసనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదికలో మాట్లాడుతున్న పీడీ కూర్మారావు

రేపటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ ఉత్సవం

● పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం ● విద్యార్థులకు పోటీల నిర్వహణ



స్వచ్ఛభారత్ ర్యాలీ చేస్తున్న విద్యార్థులు(ఫైల్)

రణస్థలం : ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనాన్ని పెంచేందుకు, పరిశుభ్రత పాటించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. పాఠశాలలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. స్వచ్ఛ భారతి కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టడానికి స్వచ్ఛఉత్సవాలు నిర్వహించనున్నారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛ పఖ్వాడా అమలులో భాగంగా విద్యాశాఖ అధికారులు స్వచ్ఛ ఉత్సవాలను సెప్టెంబరు 1 నుంచి 15 వరకూ నిర్వహించనున్నారు. ఈమేరకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. క్షేత్రస్థాయిలో ఈ ఉత్సవాలు పక్కాగా జరిగేందుకు ఆదేశాలు జారీ చేశారు.

ఇదీ షెడ్యూల్

1వ తేదీ: స్వచ్ఛ విద్యాలయంపై మండల స్థాయిలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీవో, ఎంఈవో, తహసీల్దార్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, పాఠశాల హెచ్‌ఎంలతో అవగాహన సదస్సు నిర్వహించాలి

4వ తేదీ : పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్‌ఎంసీ చైర్మన్, ఎస్‌ఎంసీ సభ్యులు, అంగన్‌వాడీ, ఏఎన్‌ఎం, మహిళా సభ్యులతో ర్యాలీ కార్యక్రమం

5వ తేదీ : వన మహోత్సవం నిర్వహించి, మొక్కలు నాటడం

6వ తేదీ : పాఠశాలల్లో ఉపయోగ పడని ఫైల్స్ ఫర్నీచర్ వంటివి తొలగించడం.

7వ తేదీ : పాఠశాలలను, తరగతి గదులను అలంకరించి, విద్యార్థుల పుస్తకాలు సక్రమంగా ఉండేలా చూసుకోవడం.

8వ తేదీ : పిల్లలకు స్వచ్ఛ విద్యాలయంపై వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వం, తదితర పోటీలు నిర్వహించడం.

11వ తేదీ : పాఠశాల స్థాయిలో విజేతలకు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో పోటీలు నిర్వహించే బహుమతులు అందజేయడం.

12 వ తేదీ : పాఠశాల ప్రాంగణంలో మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం, రన్నింగ్ వాటర్ కల్పించుకోవడం.

13వ తేదీ : స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేయడం.

14వ తేదీ : విద్యాలయాల్లో స్వచ్ఛతపై జరిగిన కార్యక్రమాల ఫోటోలు ఎగ్జిబిషన్ చేయడం. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం

15వ తేదీ : మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం.

● ప్రతి పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం

ప్రతి విద్యాలయంలో స్వచ్ఛ భారతికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రేరణాత్మకమైన వీడియోలు, పాటలు, పాఠశాలలో నిర్వహించాల్సిన రోజువారీ కార్యక్రమాలు తూచాతప్పక పాటిస్తాం. ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, స్కూల్ కమిటీ భాగస్వామ్యంతో స్వచ్ఛవిద్యాలయం, విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తాం.

- ఎ.త్రినాథరావు, ఎంఈవో

నిరుపేదలకు వస్త్రాల పంపిణీ

బెజ్జి (పాలకొండ రూరల్): బెజ్జి గ్రామంలో జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వస్త్రాలను బుధవారం పంపిణీ చేశారు. నియోజకవర్గ నాయకుడు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో 30 మంది నిరు పేదలకు వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివ్వాల శ్రీనివాస రావు, మిడితాన ప్రసాద్, ఒమ్మి రాము, తాడాడ రాము, మోహన్, కుప్పిలి చరణ్, జి.మన్మథ పాల్గొన్నారు.



వస్త్రాలు అందజేస్తున్న సత్తిబాబు →

సొంతగూడు లేక..!

నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు ● జూనియర్ కళాశాలలో తరగతుల నిర్వహణ ● పూర్తిస్థాయిలో సాగని చదువులు ● ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ● ఇదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీరు..!

వీరఘట్టంలో 2008లో డిగ్రీ కళాశాల ప్రారంభించారు.. తొమ్మిదేళ్లయింది.. అయితే నేటికీ సొంత గూడు లేక పరాయి పంచన తరగతులు నిర్వహించాల్సిన దుస్థితి.. స్థలముండి, నిధులు మంజూరైనా పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.. దీంతో విద్యార్థులు పూర్తిస్థాయిలో తరగతులు సాగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అధికారుల నిర్లక్ష్యం వల్ల నేటికీ సొంత భవనానికి నోచుకోలేదు.. ఇదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీరు.. దీనిపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

వీరఘట్టం: జూనియర్ కళాశాల భవనాల్లోనే డిగ్రీ తరగతులు నిర్వహిస్తుం డడంతో అటు జూనియర్, ఇటు డిగ్రీ విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. 2008లో డిగ్రీ కళాశాల ప్రారంభించినా నేటికీ కొత్త భవనం నిర్మించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. 2010లో రేగులపాడు మెట్టపై భవన నిర్మాణానికి గాను ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు.. మూడేళ్ల కిందట రూ.6 కోట్లు రూసా నిధులు మంజూరయ్యాయి. దీంతో అందరూ ఆనందించారు.. అయితే ఇప్పటికీ ఆ తరువాత ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో వారి ఆశలపై నీరుకారినట్లయింది.. ఇదిలా ఉండగా 2016లో రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది ప్రభుత్వ డిగ్రీ కళాశాలల భవన నిర్మాణాలకు రూ.3.75 కోట్లు వంతున నాబార్డు నిధులు మంజూరు చేశారు. ఇందులో ఈ కళాశాలకు చోటు కల్పించారు. అయితే ఇంతవరకు నిధులు విడుదల కాకపోవడంతో భవన నిర్మాణం బాలారిష్టాలను దాటలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. కళాశాలలో బీఏ (హెచ్ఈపీ)తోపాటు బీఎస్సీలో ఎంపీసీ, సీబీజెడ్ కోర్సులను నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయి బోధనా సిబ్బంది ఉన్నా సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రుల నుంచి విమర్శలొస్తున్నాయి. ఇదిలా ఉండగా 20 ఏళ్ల కిందట జూనియర్ కళాశాల నిమిత్తం నిర్మించిన గదుల్లోనే డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నారు. నాలుగు షెడ్లు కూడా పైకప్పులు పాడై శిథిలం కావడంతో వర్షం పడితే చాలు తరగతుల్లో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు, అధ్యాపకులు వాపోతున్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలు రెండింటినీ ఒక పూట చొప్పున నిర్వహిస్తుండడంతో తమ పిల్లలకు పూర్తి స్థాయిలో విద్య అందడం లేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


షెడ్‌లో డిగ్రీ తరగతులు


రేగులపాడు వద్ద కేటాయించిన స్థలం ఇదే..

షెడ్లలో తరగతులతో ఇబ్బంది


శిథిలమైన రేకుల షెడ్లలో తరగతులకు ఇబ్బందిగా ఉంది. వర్షం వస్తే పాఠ్యాంశాల బోధన కష్టతరమవుతోంది. పక్కా భవనాలు నిర్మిస్తే వసతి సమస్య తీరుతుంది.

-ఎం.బాలరాజు, బీఎస్సీ విద్యార్థి

సొంత భవనం లేక..


సొంత భవనం లేక, వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అనేక పర్యాయాలు సమస్య విన్నవించినా స్పందించడం లేదు. ఇప్పటికైనా సొంతగూడు నిర్మించి సదుపాయాలు కల్పించాలి.

-ఎల్.దివ్య, బీఎస్సీ విద్యార్థిని

ప్రతిపాదనలు పంపాం


డిగ్రీ కళాశాలకు వసతి సమస్య వాస్తవం. సిబ్బంది ఉన్నారు. భవనాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాం. నిధుల విడుదలలో జాప్యం వల్లే నిర్మాణాలు ప్రారంభం కాలేదు.

వి.జనార్దన నాయుడు, ప్రిన్సిపాల్

మానసికోల్లాసానికి 'ఆనందలహరి'

అన్నవరం (పాలకొండ రూరల్): ఆనందలహరి కార్యక్రమంతో విద్యార్థుల్లో మానసికోల్లాసం కలుగుతుందని చిత్తూరు జిల్లా మదన పల్లి రుషివ్యాలీ సంస్థ సమన్వయకర్త గోపాలకృష్ణ అన్నారు. బుధ వారం అన్నవరం ప్రాథమికోన్నత పాఠశాలలో ఆనందలహరి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన చేపడితే వాటిని చిన్నారులు సులువుగా అర్థంచేసుకునే అవకాశం ఉందన్నారు. ఈసందర్భంగా వివిధ కార్డులు చూపించి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం, హెచ్ఎం బీవీ రమణ, జోగారావు, రామకృష్ణ, సర్పంచ్ గవర ప్రసాదరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు బోధిస్తున్న గోపాలకృష్ణ

మాతృభాషలో బోధనతోనే పురోగతి

పెద్దూరు (సీతంపేట): విద్యార్థులకు మాతృభాషలో బోధించడం ద్వారా అసలైన పురోగతి సాధించే అవకాశం ఉందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నెల్లి సత్యం నాయుడు అన్నారు. తెలుగు భాషా దినోత్సవంలో భాగంగా బుధవారం పెద్దూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మన బోధన తీరు విద్యార్థులకు అర్థమవుతోందో లేదో గమనిస్తూ ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు నోటుపుస్త కాలు, టేబుల్స్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గట్టు శ్రీరాములు, వార్డు సభ్యురాలు గౌరమ్మ, గ్రామ పెద్దలు కొండగొర్రి శ్రీరాములు, మీనక సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్మీలో చేరేందుకు శిక్షణ

పాలకొండ టౌన్: ఆర్మీలో ఉద్యోగాల నిమిత్తం సెట్‌శ్రీ ద్వారా ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సెట్‌శ్రీ సీఈవో ప్రసాద రావు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్మీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎంపికైన అభ్యర్థులకు నెల రోజుల పాటు భోజన, వసతి సౌక ర్యంతోపాటు శిక్షణ అందిస్తామన్నారు. 300 మంది అభ్యర్థులకు స్థానిక పోలీసుల సహకారంతో శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించారు.


అభ్యర్థి ఎత్తును కొలుస్తున్న పోలీసులు

సినిమాలు

పాలకొండ
శ్రీరామ-నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకటగౌరి- జయ జానకి నాయక

వీరఘట్టం
బీఎంఆర్- జయ జానకి నాయక

ఘనంగా గణేశుని నిమజ్జనోత్సవం


లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న చౌదరినాయుడు


ఓంకారం రూపంలో మహిళలు వెలిగించిన దీపాలు

పాలకొండ టౌన్: వినాయక ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని టీచర్స్ కాలనీ, మెయిన్‌రోడ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా కోయ, బిందెల డ్యాన్స్‌లు, పులివేషాలతో పాటు యువత తిరువీధి ఉత్సవాన్ని చేపట్టారు. టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూ ప్రసాదాన్ని కణపాక చౌదరి నాయుడు రూ.10 వేలకు కైవసం చేసుకున్నారు.

ఆకట్టుకున్న ఓంకారం దీపాలు

పెదకాపు వీధిలో వినాయక మందిరం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహిళలు ఓంకారం రూపంలో జ్యోతులను వెలిగించారు. అందరినీ ఆకట్టుకుంటుంది. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలు వినాయక ఉత్సవ మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకర్ రెసిడెన్సీ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో నెల్లి సత్యం నాయుడు, లలితకుమారి దంపతులు వేదపండితుల ఆధ్వర్యంలో పత్రి పూజ చేపట్టారు. మండలంలో పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

2న జిల్లాస్థాయి భజన పోటీలు

ఏలాం కూడలిలో ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 2న జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకుడు పల్లా కొండలరావు తెలిపారు. విజేతలకు నగదు పురస్కారం, జ్ఞాపిక అందిస్తామన్నారు. ఇతర వివరాలకు కొల్లి చిన్నంనాయుడు (98854 98311)ను సంప్రదించాలని ఆయన కోరారు.

వీరఘట్టం: పట్టణంలోని శ్రీకృష్ణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. గణేశుని విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి స్వామి థియేటర్ వరకు పెద్ద ఎత్తున ఊరేగించి అనంతరం ఒట్టిగెడ్డలో నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా డప్పులు, డ్యాన్స్‌లు, కోలాటం ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కూరాకులవీధి కళాకారులు వివిధ బళ్ల వేషధారణలతో ఆకట్టు కున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎస్ఐ రామారావు ఆధ్వర్యం లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్పంచ్ జామి అనూరాధ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, భక్తులు పాల్గొన్నారు.


వీరఘట్టంలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


వీరఘట్టంలో నిమజ్జన ఊరేగింపులో వేషధారణలు


రేషన్ సరుకులు సక్రమంగా సరఫరా చేయండి


మాట్లాడుతున్న సీఎస్ డీటీ రమేష్

సారవకోట: సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు యంత్రాలు ఏక్టివేట్ చేసి ఉంచాలని నిత్యవసర సరకుల డిపో డీలర్లకు సీఎస్ డీడీ రమేష్ ఆదేశించారు. వినియోగదారులకు సక్రమంగా సరకులు సరఫరా చేసి మండలాన్ని మంచి పేరు తేవాలని సూచించారు. అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈయనతో డీడీ రవి, డీలర్లు పాల్గొన్నారు.

ఇసుక దందా మళ్లీ మొదలు..

● పగలు ట్రాక్టర్లతో.. రాత్రుళ్లు లారీలతో విశాఖకు తరలింపు

నరసన్నపేట: ఇసుక దందా మళ్లీ ప్రారంభమయ్యింది. గత పదిహేను రోజులుగా రాత్రి సమయాల్లో ఇసుకను అక్రమంగా విశాఖపట్నం తరలిస్తున్నారు. మడపాం, పోతయ్యవలస, మాకివలస, గోపాలపెంట కేంద్రాలుగా ఈ దందా సాగుతోంది. ఎటువంటి అనుమతులు లేకపోయినా బుచ్చిపేట, చేనులవలస, పోతయ్యవలస, గోపాలపెంట ఇసుక ర్యాంపుల నుంచి ట్రాక్టర్లతో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. రాత్రి 11గంటల సమయంలో రోడ్డు సమీపాల్లో వేసిన పోగులను యంత్రాలు సహాయంతో లారీల్లో లోడింగ్ చేసి విశాఖపట్నం ఎగుమతి చేస్తున్నారు. ఒక్కొక్క లారీకి రూ.15వేల వరకూ వసూలు చేస్తున్నారు. రోజుకు ఆయా గ్రామాల నుంచి రోజుకు 20నుంచి 40 లారీలు వరకు ఎగుమతి చేస్తున్నారు. ట్రాక్టర్ల యజమానులే ఈ దందాకు పాల్పడుతున్నారు. మరో కవైపు స్థానిక అవసరాలకు కృత్రిమ కొరత సృష్టించి ట్రాక్టర్‌కు రూ.900నుంచి రూ.1200వరకు వసూళ్ల చేస్తున్నారు.


బుచ్చిపేట ఇసుక ర్యాంపు వద్ద తవ్వకాలు చేస్తున్న దృశ్యం

చర్యలు తప్పవు..

ఇసుకను అక్రమంగా లారీల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తే తగిన చర్యలు తీసుకుంటాం. అక్రమంగా నిల్వలు చేసేవారిపై కేసులు నమోదు చేస్తాం.

– జల్లేపల్లి రామారావు, తహసీల్దార్

అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు




నరసన్నపేట.. కంబకాయ, పోలాకి.. చీడివలస, జల్లేడుమాకివలసల్లో బదిలీ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కంబకాయి(నరసన్నపేట): అంకిత భావంతో పనిచేసేవారిని సమాజం గుర్తిస్తుందని సర్పంచ్ ప్రతినిధి పోగోటి అప్పలనాయుడు అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయులకు బుధవారం సన్మానించారు. మెండ నారాయణమ్మ, రోణంకి అప్పారావు, జి.మోహనరావులు పాఠశాల అభివృద్ధికి అందజేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పోగోటి మోహనరావు, హెచ్ఎం జామి రామచంద్రరావు, చీర ఉమాపతి పాల్గొన్నారు. అలాగే తామారాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన రమాదేవికి హెచ్ఎం సదాశివుని రాంబాబు నేతృత్వంలో గ్రామస్థులు సన్మానించారు.

మా మాష్టారి బదిలీ నిలుపుదల చేయండి

జిల్లేడుమాకివలస (పోలాకి): తమ మాష్టారు అప్పారావు బదిలీని నిలుపుదల చేయాలని మాకివలస పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ముక్త కంఠంతో కోరారు. చీడివలస పంచాయతీ జిల్లేడు మాకివలస ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఇంతవరకూ సేవలందించిన ఆర్.అప్పారావు ఇటీవల కోటబొమ్మాళి మండలం గట్లపాడు గ్రామానికి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా గ్రామస్థులంతా మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆయన విధి నిర్వహణలో చేసిన ఉన్నత సేవలను మరువలేమన్నారు. ఓ దశలో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కంటతడిపెట్టుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ సరోజిని, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ముద్దాడ రాము, గ్రామపెద్దలు, విద్యాకమిటీ సభ్యులు సాధు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చీడివలసలో:

చీడివలస యూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె.ఆదినారాయణ అధ్యక్షతన బదిలీ ప్రధానోపాధ్యాయుడు ఆర్.అప్పారావును బుధవారం సన్మానించారు. సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ రాము ఎస్ఎంసీ ఛైర్మన్ సమక్షంలో బదిలీపై వెళ్లిన మాకివలస ప్రధానోపాధ్యాయుడు ఆర్.అప్పారావుతోపాటు జే.రామినాయుడు, ఎస్.రామదాస్‌లను ఉపాధ్యాయులంతా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు భాస్కరరావు, అప్పారావు, ఈశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇదేనా అంగన్‌వాడీ కేంద్రం...?

కార్యకర్తపై ఎంపీడీవో ఆగ్రహం


అంగన్‌వాడీ కార్యకర్తతో మాట్లాడుతున్న ఎంపీడీవో

జలుమూరు: శిథిలావస్థలోనున్న రేకులషెడ్‌లో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించడంపై ఎంపీడీవో పి.వాసుదేవరావు ఆగ్రహం చెందారు. మాకివలస అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిథిలావస్థలో ఉన్న కేంద్రాన్ని చూసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అంగన్‌వాడీ కార్యకర్తపై మండిపడ్డారు. గ్రామంలో ఎక్కడైనా ఖాళీ ఇంటిలోగాని, పాఠశాల వరండాలోగాని కేంద్రాన్ని నిర్వహించాలని సూచించారు. సూపరువైజరు ఎప్పుడైనా కేంద్రాన్ని పరిశీలించారా.. అని ప్రశ్నించారు. అలాగే పిల్లల హాజరు పట్టిక, సరుకుల రికార్డుల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి చెందారు. ఈ పరిశీలనలో ఈవోపీఆర్డీ అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి రమేష్, సర్పంచ్ ప్రతినిధి అల్లు దాలెప్పన్న తదితరులు పాల్గొన్నారు.

కిరోసిన్ సరఫరా చేయండి

సారవకోట: కిరోసిన్‌తో పనిచేసే నీటి ఇంజన్లకు కిరోసిన్ సరఫరా చేయాలని మండల కిరోసిన్ ఇంజన్ల వినియోగదారులు ప్రభుత్వానికి కోరారు. కిరోసిన్ విరివిగా లభించే సమయంలో కిరోసిన్‌తో పని చేసే ఇంజన్లు కొనుగోలు చేశామని అన్నారు. గత కొన్ని నెలలుగా కిరోసిన్ సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. కిరోసిన్ సరఫరా చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

జింకు లోపాన్ని నివారించుకోండి

సారవకోట: వరి పొలాల్లో జింకు సల్ఫేట్ వేసి జింకు లోపాన్ని నివారించుకోవాలని మండల ఏవో ఎల్.మురళీధర్ రైతులకు సూచించారు. గోపాలపురం, బైదలాపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనాలు

జమ్ము(నరసన్నపేట)/జలుమూరు: వినాయక నిమజ్జన ఉత్సవాలను మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా చేపట్టారు. జలుమూరు మండలంలోని పంగవానిపేటలో వేసిన వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి.



ఊరేగింపులో చిన్నారుల సందడి, ఆకట్టుకున్న వేషధారణలు

నేడు మంత్రి అచ్చెన్న పర్యటన

ఈదులవలస(పోలాకి): మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండలంలోని ఈదులవలస ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన బాలికల వసతి గృహ సముదాయాన్ని ప్రారంభించేందుకు గురువారం విచ్చేస్తారని ప్రిన్స్‌పాల్ డబ్బీరు గణేష్ పట్నాయక్ చెప్పారు.

4న మండల పరిషత్ సమావేశం

పోలాకి: వచ్చే నెల 4న పోలాకి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్టు మండల అభివృద్ధి అధికారిణి అలివేలు మంగమ్మ చెప్పారు. ఎంపీపీ తమ్మినాన లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరవుతారన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు విధిగా ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 28న బుక్‌చేసిన వారికి, ఈనెల 27న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు బుధవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - ఆనందో బ్రహ్మ
రాజేశ్వరి - వివేకం
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసుకోండి

జలుమూరు: రద్దయిన పాఠశాల కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఈనెలాఖరులోగా ఏర్పాటు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి బి.మాధవరావు ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకంలో కొత్తగా ప్రవేశపెట్టిన మెనూను పాటించాలని ఆదేశించారు. సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు జి.పార్వతీశం, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలతరియాలో తాటాకు తెగులు

జలుమూరు: తలతరియా ప్రాంతంలో వరిపై తాటాకు తెగులు ఆశించినట్లు వ్యవసాయ విస్తరణాధికారి కూన శారద తెలిపారు. మండలంలోని తలతరియా, దరివాడ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా వరిపొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. తాటాకు తెగులుతో పాటు కాండం తొలుచు పురుగు ఆశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తలతరియా సర్పంచ్ చల్ల విజయలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యుడు చల్ల దశరదరావు, ఆత్మ బీటీఎం రాజశేఖర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కండి

నరసన్నపేట: సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని కళింగ కోమట్ల సంఘ యువజన అధ్యక్షుడు బోయన బాలకృష్ణ అన్నారు. స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 750 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కళింగ కోమట్ల సంఘ ప్రతినిధులు వడ్డి అనీల్, రాంబాబు, సాయి, శ్రీను పాల్గొన్నారు.

నిరంతర లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

నరసన్నపేట: నిరంతర లక్ష్యసాధనతో విద్యార్థులు ముందుకు సాగాలని ఎంఎల్ఆర్‌నాయుడు డిగ్రీ కళాశాల ఛైర్మన్ డా.ముద్దాడ లక్ష్మీ రఘుపతినాయుడు అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలను బుధవారం నిర్వహించారు. డిగ్రీ స్థాయినుంచే ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డా.ముద్దాడ బాలభూపాలనాయుడు, ప్రిన్సిపాల్ మెండ మోహన్‌దాసునాయుడు, పోగోటి మోహనరావు, వెలమల రమేష్, సురేష్‌సాహూ తదితరులు పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీలో మౌలిక సదుపాయాలు


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

నరసన్నపేట: మేజర్ పంచాయతీల్లో 14వ ఆర్థిక సంఘం, ఎస్‌డీఎఫ్ నిధులతో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సర్పంచ్ గొద్దు చిట్టిబాబు అన్నారు. స్థానిక బొడ్డవలసలో సీసీ రోడ్డు పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. పట్టణంలో ప్రతి వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో తంగుడు గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే ఆరోగ్యం


పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

మాకివలస (జలుమూరు): గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణతోనే ప్రజల ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని ఎంపీడీవో పి.వాసుదేవరావు తెలిపారు. మాకివలస గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాల్సిన బాధ్యత పంచాయతీలపైనే ఉందన్నారు. సర్పంచ్ అల్లు పద్మావతి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ పరిశీలనలో ఈవోపీఆర్డీ అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి రమేష్, సర్పంచ్ ప్రతినిధి అల్లు దాలెప్పన్న తదితరులు పాల్గొన్నారు.

పారశెల్లి వీధిలో అన్నదాన కార్యక్రమం

సారవకోట: సారవకోట పారశెల్లి వీధిలో వినాయక నవరాత్రులు పురస్కరించుకుని బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

సిమ్మపేటలో వైద్య శిబిరం

సిమ్మపేట(గార) : రామచంద్రాపురం పంచాయతీ సిమ్మపేటలో బుధవారం అంపోలు పశువైద్యాధికారి రఘునాథ్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లో పశువులకు సంచ వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నామని...రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం


ముంపు పొలాలలను పరిశీలిస్తున్న అధికారులు

సాగునీటి కాలువ గండి పరిశీలన

గొంటి(గార) : లంకపేట సమీపంలో శ్రీకూర్మం సాగునీటి కాలువకు గండిపడిన సంగతి తెలిసిందే. బుధవారం మండల వ్యవసాయాధికారి పి.నవీన్, ఏఈఓ ఎరుకునాయుడు, ఇతర వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. కాలువలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో గండిపడి ఖరీఫ్ వరినాట్లు వేసిన వందలాది ఎకరాలు నీట మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయాధికారి నవీన్ మాట్లాడుతూ కాలువలో నీటి ఉధృతి తగ్గిన తరువాత... చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు.అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టేందుకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. వ్యవసాయాధికారులతో పాటు గొంటి మాజీ సర్పంచ్ చల్లా శ్రీనివాసరావు, సలాది రమణమూర్తి తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు ఎస్సీ కార్పొరేషన్ రుణం

రేగిడి: అంబాడ వెంకటాపురానికి చెందిన దివ్యాంగుడైన తోట నందియ్యకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.40 వేలు వ్యక్తిగత రుణం మంజూరైంది. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, ఎంపీడీవో బాసూరి శంకరరావు చెక్కును లబ్ధిదారుకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను ఆదుకునేందుకు రుణాలు మంజూరు చేస్తోందన్నారు. ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత, గ్రూపు నిరుద్యోగ యువతీ, యువకులకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొత్స సుశీల రమేష్ నాయుడు, పల్లా వెంకటరావు, కె.మహేశ్వరరావు, తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమాపై అవగాహన అవసరం

రాజాం అర్బన్: జీవిత బీమాపై యువతకు అవ గాహన అవసరమని రాజాం ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ ఎన్.సూర్యమోహన్ అన్నారు. బుధవారం జీసీఎస్ఆర్ కళాశాల బీకాం విద్యార్థులకు బీమాపై అవగాహన సదస్సు నిర్వహించారు. బీమా ప్రాముఖ్యత, ఉద్యోగ అవకాశాలు, నూతన విధానాలు, బీమా లాభాలను వివరించారు. వాణిజ్య విద్యార్థులుగా జీవిత భద్రత సంస్థల్లో ఉద్యోగ అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో డిపార్టుమెంటల్ అధి కారి నిరంజన్, ప్రిన్సిపాల్ కేవీఏ నాయుడు, వాణిజ్య విభాగాధిపతి సీమంతుల వెంకటరావు పాల్గొన్నారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553



ఆంధ్రజ్యోతి ఫోకస్

సమస్యలవలయంలో గార జడ్పీ హైస్కూల్

వేధిస్తున్న వసతి సమస్య

శిథిల భవనాల్లోనే తరగతులు

తీరని వెతలు..!

(గార)

సుమారు ఆరు దశాబ్దాల కిందట నిర్మించిన గార జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సమస్యల నడుమ నడుస్తోంది. ఏటా పదో తరగతిలో మంచిఫలితాలు సాధిస్తూ జిల్లాస్థాయిలో గుర్తింపు పొందిందీ పాఠశాల. వసతి సమస్య త్రీవంగా వెంటాడుతోంది. రేకుల గదులు పైకప్పులు పాడైపోయాయి. హుద్..హుద్ తుఫాన్‌కు గోడలు దెబ్బతిన్నాయి. కొద్దిపాటి వర్షాలకే శ్లాబు చిమ్ముతుండడంతో తరగతి గదుల్లోకి వర్షపు నీరు చేరుతోంది. తరగతులు నిర్వహణకు నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బెంచీలు, పుస్తకాలు తడిసిపోతుండడంతో విద్యార్థులు పాఠాలను పూర్తిగా వినలేకపోతున్నారు. పాఠశాల తరగతి గదులు ఎదురుగా పల్లంగా ఉండడంతో ఇటీవల వర్షాలకు నీరు చేరిపోయి విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. రోజుల తరబడి వర్షం నీరు నిల్వ ఉండిపోతుండడంతో ఈగలు,దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. వ్యాధుల ప్రబలే అవకాశముందని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకూ సుమారు 650 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. తరగతి గదులు బాగోలేకపోవడంతో ఉన్న మిగిలిన చిన్నచిన్న గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. చివరకు మండల పైకా భవనంలో కూడా తరగతులను నిర్వహించాల్సి వస్తోంది. పాఠశాలకు అదనంగా 4 గదులు నిర్మించాల్సి ఉంది. మంజూరుకు ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.


పూర్తిగా ధ్వంసమైన తరగతి గదుల భవనాలు

● ఉన్నతాధికారుల దృష్టికి...



పాఠశాలలో విద్యార్థులకు తగ్గట్టు తరగతి గదులు లేవు. ఏళ్ల కిందట నిర్మించిన రేకుల గదులు పూర్తిగా శి థిలావస్థకు చేరుకున్నాయి. చిన్నపా టి వర్షాలకే కారిపోతుండడంతో వి ద్యాబోధనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీవల కురిసన వర్షాల కు ప్రాంగణంలో నీరు నిలిచిపోతోం ది. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాం. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

ఎస్.దాలయ్య, పాఠశాల హెచ్‌ఎం

ముంపులోనే పొలాలు

● పొంగి ప్రవహిస్తున్న కాలువలు, గెడ్డలు
● తగ్గని వరద నీరు
● ఆందోళనలో అన్నదాతలు

వరదనీరు ఇంకా తగ్గుముఖం పట్టలేదు. రైతుల్లో ఆందోళన వీడలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువలు, గెడ్డలు పొంగి ప్రవహించాయి. కొన్నిచోట్ల గండ్లు పడిన సంగతి తెలిసిందే. శ్రీకాకుళం నియోజకవర్గంలోని రూరల్, గార మండలాల్లో వరద తగ్గుముఖం పట్టలేదు. శ్యామ్‌పాలెం, ఖాజీపేట, వప్పంగి, శ్రీపురం(సానివాడ), పెద్దపాడులో పంటపొలాలు నీటి మునిగిన సంగతి తెలిసిందే. రెండరోజులైనా వరద నీరు ఇంకా తగ్గుముఖం పట్టకపోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మరో రెండురోజులు ఇదే పరిస్థితి కొనసాగితే వరి నారు కుళ్లిపోయే ప్రమాదముందని భయపడుతున్నారు. బుధవారం నాటి స్థితిగతులపై 'ఆంధ్రజ్యోతి' చిత్రమాలిక.


పంట పొలాలు, కాలువలు కలిసిపోయిన దృశ్యం




చెరువును తలపిస్తున్న పంట పొలాలు